సం॥ చందా రు 4.

20 పేజీలు అణా

R. No. M. 3152.

# జమీన్ రైతు

సంపుటం 9 | శుక్రవారము - నెల్లూరు - 30-9-38. | సంచిక 38

ఈ వారంలో
రైతులోకం.
యుద్ధరంగం.
కొరడాదెబ్బలు.
నెల్లూరుముచ్చట్లు.
ఇంకా- ఇంకా.

# యుద్ధ ఢంకా



## రాయబారాలు విఫలమైనవి.

బ్రిటీషు ప్రధాని శాంతిభిక్షకు చెయిజాచేకొద్దీ హిట్లరు కొరెక్కి కూర్చున్నాడు.

హిట్లరు షరత్తుల పట్టీని జెకో ప్రభుత్వం తిరస్కరించింది.

బ్రిటీషు ప్రభుత్వం యీలాంటి చిన్న సమస్యలకుగా చెయిగాల్చుకోదు- అని చావుకబురు చల్లగా చెప్పింది-

## ఇక యుద్ధం తప్పదా?

బ్రిటిషు ఫ్రాంసులు తాము సూచించిన షరత్తులను జెకోస్లోవేకియా ఏలాటి ఆలస్యం లేకుండా అంగీకరించాలన్నాయి- జెక్కు ప్రభుత్వం గద్గద కంఠంతో మానవజాతి క్షేమానికి బ్రిటిషు ఆహూతి అయినట్లు శాంతిని రక్షించడానికి బ్రిటిషు ఫ్రాంసు సూచనలకు ఆహూతి అయిపోవడానికి సమ్మతించామనిజవాబిచ్చింది-

22 వ తరల బ్రిటిషు ప్రధాని ఛేంబర్లేనుగారు మరల హిట్లరుదగ్గరకు రెక్కలుకట్టుకొని వచ్చాగత్తారు- ఛేంబర్లేను వచ్చేకొద్దీ,బతిమాలేకొద్దీ హిట్లరు మరింత బిగుసుకోవడం మొదలెట్టాడు.-మారేవ షరత్తులను బయటపెట్టి వాటికి జెక్కు ప్రభుత్వం వారు 1-10-38 లోగా అంగీకరిస్తే సరి లేకపోతే పరిస్థితులు విషమిస్తాయన్నాడు- ఒక దేశపటాన్నిగీచి అప్రకారం జరగాలన్నాడు- హిట్లరు కోరికలేవంటే-

(1) సుడెటెను ప్రదేశాలలోనుంచి జెక్కు సైనికులు, పోలీసులు, ఇతర ఉద్యోగులు వెళ్లిపోవలెను.

(2) ఈ ప్రదేశాలలోని మిలిటరీ, ఆర్థిక పరిస్థితులలో ఏలాంటి మార్పులు చేయకుండా ఉన్నది ఉన్నట్లు వాటిని అక్టోబరు మొదటితేదీ నాటికి జర్మనీకి ఇచ్చివేయాలి. ఈ ప్రదేశాలలో నుంచి జెక్కు సేనలు వెళ్లిపోవడానికి తగిన యేర్పాటులను జెక్కు ప్రభుత్వ ప్రతినిధులు, జర్మనీ మిలిటరీ ప్రతినిధులు కలిసి చేయడానికి జర్మనీ ఒప్పుకుంటుంది.

(3) జెక్కు సేనలలోను, పోలీసు దళాల్లోను పనిచేస్తున్న సుడెటెనులను జెక్కు ప్రభుత్వంవారు తక్షణమే విడిచిపెట్టవలెను. వారు తమ తమ యిండ్లకు పోవడానికి అనుమతి యివ్వవలెను.

(4) జర్మను రాజకీయ ఖైదీలను జెక్కు ప్రభుత్వంవారు విడిచిపెట్టవలెను.

సుడేటెను ప్రదేశాల్లో అనుదినం అల్లరులు జరుగుతూ పరిస్థితులు క్షీణిస్తున్నందున ఆలస్యం లేకుండా సుడేటెను ప్రదేశాలను చేరపడం ఐరోపా శాంతికి అవసరమన్నాడు. హిట్లరు జర్మనీకి ఇచ్చివేయవలసిన ప్రదేశంలోని సైనిక, ఆర్థిక విషయాలకు, రాకపోకలకు సంబంధించిన వస్తువులను పాడుచేయకుండా జర్మనీకి ఇచ్చివేయవలెను. ముఖ్యంగా రైలుబండ్లను పాడుచేయకూడదు. స్లాషుపర్కు, వైర్లెస్ స్టేషనులకు కూడా యేలాటిఅపాయం కలుగగూడదు. ఆప్రదేశాలలోని ఆహారపదార్థాలను, పశువులను, ముడి సరకులు మొదలైనవాటిని జెక్కులు తీసుకుపోకూడదు. వాటినన్నిటిని జర్మనీకి ఇచ్చివేయవలెను.

ఈషరత్తులు వినేటప్పటికి జెక్కుప్రభుత్వం గుండెపగిలింది. పూర్తిగా లొంగిపోవడానికి సిద్ధంగా వున్నాముగాని, యీఅవమానకరమైన షరత్తులు అంగీకరించమని జెక్కు జవాబిచ్చింది.

ఆ జవాబులో ఈవిధంగావుంది.

“బ్రిటను, ఫ్రాంసు సూచనలలో ఎన్నో లోటుపాటులున్నాయి- కాని నిర్బంధంతో వాటి సాధకబాధల గురించి ఆలోచించకనే వాటికి తలవంచవలసి వచ్చింది- అవే ఆఖరు సూచనలని బ్రిటిషు, ఫ్రెంచి ప్రభుత్వాలు పూచీగాయుంటామని హామీయివ్వడంవలననే ఈసూచనలకు మేము ఆహూతి అయితిమి- ఇప్పుడు జర్మనివారు పంపిన క్రొత్తసూచనల దేశపటంతోసహా మేము పరిశీలించాము- యుద్ధంలోఓడిపోయినవారికి జయించినవారు పంపే కడపటిసూచనలలాగు యివివున్నాయి- అంతే గాని ఐరోపా శాంతికోసం పాటుపడే త్యాగాలు చేయడానికి సిద్ధపడిన ఒక స్వతంత్ర జాతికి పంపిన సూచనల్లాగ లేవు-

ఈ సూచనలను మేము యెంతమాత్రం ఒప్పుకోము. మా సార్వభౌమ శక్తులకొరకు ప్రతిఘటిస్తాము. భగవంతుడు మాకు సహాయము చేస్తాడు. ఈ కష్టసమయములో ఫ్రాంసు, బ్రిటనులు మాకు సహాయం చేస్తాయని మేము నమ్ముతున్నాము. మీకు ఇష్టమున్నా లేకపోయినా వారి కోరికలను మేము ఒప్పుకోము.”

జెక్కు ప్రభుత్వంవారిపై జవాబు బ్రిటను, ఫ్రాంసు ప్రభుత్వములకు కూడా అందజేయబడెను. దీనినిగురించి సంప్రతించడానికి ఫ్రాంసు మంత్రులు లండనుకు వచ్చిరి. బ్రిటను మంత్రులు చేరగనే, బ్రిటను, ఫ్రాంసు మంత్రులు కలసిరి. తీవ్రముగ సంప్రతింపులు జరిపిరి ఫ్రాంసు సేనాధిపతి కూడా ఆహ్వానముపై వచ్చి సంభాషణలలో పాల్గొనిరి.

### హిట్లరుకు సందేశం.

ఇంకా శాంతిని నెలకొల్పుటకు ఆశ పూర్తిగా తొలగలేదని తలచి బ్రిటను ఫ్రాంసుదేశాలు ఈ సంప్రతింపుల ఫలితంగా హిట్లరుకు ఒక సందేశం పంప తీర్మానించాయి-

ఆ సందేశ మేమంటే జెకోస్లోవేకియా రాజ్య భాగములు ఖాళీ చేయుటకు సరిసమాన సంఖ్యాబలము మారకపోవుట గూర్చి ఇంగ్లాండు ఫ్రాంసులు గావించిన సూచనలను త్వరగా అమలు జరుపుటకు అంగీకరించుము, హిట్లరు ఆఖరు ప్రణాళికలో తెలిపిన అక్టోబరు 1 వ నిర్ణయమునకు మాత్రము అంగీకరించలేము. ఈ సందేశాన్ని సర్ హోరేసు విల్సనుగారు హిట్లరుకు 26 వ తేది సాయంత్రం మీదపోయి అందజేశారు-

ఈసూచనలను అమెరికా అధ్యక్షుడు కూడా బలపరిచారు.

కాని విల్సను రాయబారానికి హిట్లరు సుముఖమయిన జవాబు యివ్వలేదు. విల్సను నిరాశాక్రాంతులై లండనుకు తిరిగివచ్చారు ఇక కర్తవ్యమేమిటి! దీనిని గురించి బ్రిటిషు మంత్రులు తల పట్టుకొని కూర్చొని డోలాయమానంలో పడ్డారు.

యుద్ధం వస్తే ఇటలీ, జర్మని పక్షం వహిస్తుందని ముసోలిని ప్రకటించారు 26 తేదిన స్పోర్ట్సు పాలెస్‌లో హిట్లరు ఉపన్యసిస్తూ అక్టోబరు 1 వ తేదీలోగా జెకోస్లోవేకియాలోని జర్మను రాజ్యభాగాన్ని జర్మనీకి ఇచ్చివేయాలి లేకపోతే ఏమయినా సరే యీకోర్కెను సఫలీకృతం చేసుకోవడానికి జర్మని సర్వసిద్ధంగా వుందని గర్జించారు.

### వివిధ దేశాల సమర సన్నాహం.

జెకోస్లోవేకియా తనరాజ్యాన్ని తాను కాపాడుకోడానికి శక్తి కొద్దీ యుద్ధ, ఫ్రాంసు సహాయం చేస్తే రష్యా తానుకూడా సహాయం చేస్తానని ప్రకటించింది.

దీని తరువాత 10 వ పేజీలో చూడుడు.

# స్పెయిన్ యుద్ధము యొక్క పూర్వోత్తరాలు.

—II—

వి. యస్. వెంకటనారాయణ, బి. ఏ., ఆనర్సు

(గతసంచిక తరువాయి)

## లెర్రో ప్రభుత్వంలో

ఎక్కడిదక్కడే వ్యవసాయిక కూలీల సమ్మెలే. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొనార్కిస్టు పార్టీ సైన్యసహాయంతో మొనార్కీని పునరుద్ధరించడానికి ప్రయత్నించారు. దీనికి పూనుకొని 1934 మార్చిలో ఇటలీ ప్రభుత్వంతో సంప్రదించారు కూడాను.

సివిల్‌వార్ వస్తేటట్లయితే సహాయం చేస్తానని అప్పుడే అబిసీనియా యుద్ధంలో లాభానికి బదులు నష్టాన్ని పొందిన మసోలినీ వాగ్దత్తం ఇచ్చాడు, తన ప్రజలపై తనకు గురుత్వం ఉండడానికి ఏదైనా హంగామా చేయడం అవసరమైంది గాక.

అంతే కాకుండా ఆవశ్యమైతే ఫేసిస్టు కక్షి ప్రత్యక్షంగా ఆయుధాలతో కృషి చేయగలదని కూడా తేలింది.

స్పెయిను కేంద్రప్రభుత్వానికి కటలోనియా కూ భూసంబంధ సంస్కరణలపై విరోధాభిప్రాయాలు కలిగాయి.

అలాగే బాస్కూలు (Basques) స్వతంత్రత కోసం ఆలజడి ప్రారంభించారు.

వలిలంగా వాక్స్వాతంత్ర్యం మొదలైనవన్నీ కదింపబడినవి.

పత్రికలవారల సంఘాలన్నీ మూసుకున్నాయి మాడ్రిడులో.

జర్మనీ అంగాలన్నీ కూడా ఫేలాంజిస్టులను ప్రోత్సహించి నిరోధాలను పెంచల్లారు ఈప్రచారం విపరీతంగా విస్తరిల్లింది.

## జర్మనీ ప్రచారం

ఫేలాంజిస్టు కక్షివార్తలేకాకుండా సి. ఇ. డి. ఏ. కక్షివార్తలుకూడా జర్మనీవారి పలుకుబడిక్రింద తయారయ్యాయి. స్పెయినుప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన ఏ ఉద్యోగులనూ తొలగించలేదు. అది అలాగే ఫేసిస్టులతో దోస్తీకలిసి ప్రవర్తించారు. దీనికి నిదర్శనంగా 1934 సెప్టెంబరులో న్యూరెంబర్గు సమావేశంలో రోబుల్సు ప్రతినిధి ఒకడు హాజరయ్యాడు. బెలియారిక్ ద్వీపాలలో ఇబీజాయందు ఫేసిస్టుసైన్యము గూఢంగా ఏర్పడింది. ఇలాగా మొనార్కిజమ్, ఫేసిజమ్ ప్రబలింది. ప్రభుత్వానికి ప్రజలకూ తీవ్రసంఘర్షణలు జరగడం ప్రారంభించింది.

## స్పెయిను మొత్తంలో విప్లవం.

1934 అక్టోబరులో పరిస్థితి తీవ్రమయింది.

రోబుల్సుపార్టీకి చెందిన ముగ్గురికి సీజర్ జమోరా (అధ్యక్షుడు) లెర్రో ప్రోత్సాహమున ప్రభుత్వంలో ప్రవేశమిచ్చాడు. చట్టవిరుద్ధంగా ప్రజ తిరుగుబాటుచేసింది దేశంమొత్తంలో.

కటలోనియా ఉద్యమం 'కంపెనీస్' స్పెయిన్ కేంద్ర ప్రభుత్వంలోని కక్షిసంస్థలతో ఈ భాగానికి సంబంధం లేకుండా చేశాడు.

అస్టూరియాలో కార్మికప్రభుత్వం ఏర్పడింది. [illegible] [illegible] ప్రభుత్వం అత్యాచారంగా [illegible] [illegible] మొక్కి సైన్యాలలను ఫేసిజంను నిర్మూలించగా [illegible] సైన్యము (కర్మాగార) మెషీనుగన్లను తీసికొని మొక్కలిపానుతో సైనిగా

గారములను పట్టుకొని 'విరిదో' అనే ప్రదేశం దగ్గర పోట్లాడిని ప్రభుత్వ సైన్యాన్ని ముగ్గు దుమారం చేశారు.

చివరికి చాలతో గొడ్డళ్లతో వీరు యుద్ధంచేశారు. తమ సైన్యంకల్ల లేక గావంటూదే స్పెయిన్ కేంద్ర ప్రభుత్వం మూడు తెగలవారిని విదేశీయ లిజియన్లను దిగుమతి చేయించుకొని వారిమూలాన క్రూరంతో ప్రజలను హత్యచేయించి విప్లవాన్ని అణగించారు.

పూర్వంలో స్పెయిన్ప్రభుత్వం తమవారిని భయపెట్టడానికి బానిసవాళ్లనగా మూర్లను పిలిపించేవారు. మూర్లక్రూరత్వం అవమానం అయినందువల్ల.

ఈక్రూరత్వానికి సహింపలేక అస్టూరియనులు మూర్లను తమగ్రామాల్ని ప్రవేశింపకున్నట్లయితే ఓడిపోతామనే నియమంతో లొంగారు. కాని వాగ్దానాన్ని అతిక్రమించి మూర్లు, సివిలుగార్డులు, లిజియనీర్లు ప్రవర్తించారు.

న్యాయవిచారణ విశాలేకుండా ఎంతోమందిని ఉరితీయడం యమబాధలని పెట్టడం జరిగింది.

## విప్లవ ఫలితం.

కటలోనియా తనస్వాతంత్ర్యాన్ని గోలుపోయింది. ఉరితీతలు ప్రబలాయి. జైళ్లంతా ఖైదీలతో నిండిపోయాయి. సైనికశాసనం (Martial Law) అమలు పఱుపబడింది.

సీజార్ అజానా రిపబ్లికన్ నాయకుని సామ్యవాదనాయకుడైన లార్గోకబెల్లోని బందీలో వేశారు. కాని కొన్ని నెలలైన తరువాత వారినివదిలారు. ప్రజలంతా తమపానభూతిని ఈ నాయకులకు తెలిపారు.

వెంటనే అజానా ఈఅవకాశాన్ని పురస్కరించుకొని పాపులర్ ఫ్రంట్ కక్షిని యేర్పాటు చేశాడు. ఈకక్షిలో రిపబ్లికన్ పార్టీ లెఫ్ట్ అనా, కమ్యూనిస్టు పార్టీవారలును పనివారల సంఘాలనూ చేరాయి. అనార్కిస్టు పార్టీవారలు సంఘాధ్యక్షులకు పుస్తరూపమున కార్యసాధనమునకు వ్యతిరేకులు కాన చేరు గానుండిరి.

## ఫిబ్రవరి 1936 ఎన్నికల ముందు

నిరంకుశాధికారం చలాయించబడింది. 1933 నవంబరులో బ్యాన్క రాష్ట్రియవాళ్లే హైరిహైట్ మూలంగా రాష్ట్రి స్వాతంత్ర్యాన్ని ఇచ్చగిస్తామని తెలిపిన అభిప్రాయముపై ఏచర్య పుచ్చుకోబడలేదు. దేశంలో అత్యుత్తి పబలింది. కూలీల అవస్థ భరింప శక్యంకాకుండా ఉండింది. భూస్వాముల మూలాన రైతులంతో యజమానులవల్ల బాధపడుతూ ఉండిరి.

ఇంతలోగా ప్రభుత్వం మారిపోయింది (1935) లెర్రో ఏదో లంచంసంఘటనలో ఇరుక్కున్నందువలన రాజీనామా ఇవ్వాలసివచ్చింది.

వెంటనే పోర్టెలోవల్లాడెస్ ప్రభుత్వాన్ని నియమించారు. కానిఇది వెంటనే చలించింది ప్రభుత్వం వీగిపోయింది.

ఫిబ్రవరి 1936 ఎన్నికలు:

## రెండవ రిపబ్లికన్ ప్రభుత్వస్థాపన.

(ప్రస్తుతపు లేక పాప్యులర్ ఫ్రంట్.)

ఈఎన్నికలలో నానాచందాలమూ జరిగింది. పాప్యులర్ ఫ్రంట్ కక్షి కృషి చేసింది. వారు తమ ఎన్నికల ప్రకటనలలో ప్రజాసామాన్యమునకు మేలుకలిగించడానికి తలసిన పనులన్నీ చేస్తామనిన్నీ, పబ్లిక్‌వర్క్సు, విద్యాంగము, పరిశ్రమలు మొదలైనవానిని వృద్ధికి తెస్తామని తెలిపారు.

వీరికి ఎదురుగా దలకక్షులన్నీ కూడా సంయుక్తత చెందినిలిచినవి. వీరందరూ విరక్తిణ ఏమాత్రం చూపించకుండా తమ్ములని వ్యతిరేకించిలిచిన పాప్యులర్ ఫ్రంట్ వాళ్లని నాశనకారులుగా అనార్కిస్టులని మార్క్సిస్టు సిద్ధాంతాలవారని చిత్రిస్తూ కల్పించిన వృత్తాంతాలకి చలామణీచేస్తూ చరించారు. కొన్నిచోట్లలో ఎన్నికకర్తలైలని పగులగొట్టడం వోట్లని అన్యాయంచేయడం మొదలైనఘోరాలు మోసాలు జరిగాయి.

అయినాకూడా ఎదురుకక్షికి (పాప్యులర్ ఫ్రంట్) వారికే అధికవోట్లు వచ్చాయి.

వీరికి వోట్లు అధికంగాలభిస్తాయని ఎప్పుడు తెలిసిందో యుద్ధమంత్రిగా ఉండినప్పుడు వీర్యప్రతిచేసిన జనరల్ ఫ్రాంకో కమర్గోవ్నాడో అప్పుడు వల్లాడెస్‌ని రాజీనామాను ఉపసంహరించుకోమని చట్టాన్ని అతిక్రమించినందువల్ల ఏనష్టమూ రాదని చెప్పిచూచారు కాని వల్లాడెస్ ఒప్పుకోలేదు.

ప్రజలందరూకూడా మెజారిటీపార్టీ ప్రభుత్వానికోసరం ఆందోళనచేశారు. వెంటనే అజానా అధీనంలో రిపబ్లికన్‌పార్టీ సభ్యులతో ప్రభుత్వం స్థాపింపబడింది.

## పాప్యులర్ ఫ్రంట్ పాలన

పాప్యులర్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటినుంచీ కూడా ప్రజాసామాన్యానికి మేలుచేయపూనుకొంది. మొదట కటలోనియా స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించింది. లెర్రో అధీనంలో చేయబడిన అన్యాయాలకు పరిహారంగా ఎన్నోశాసన కార్యాలు జరపబడ్డాయి. అయితే వ్యవసాయిక కూలీలను రైతులను తదితరులనూ సంస్కరణల మెల్లని నడకలను తృప్తిని కొలిపలేకపోయినవి. వెంటనే తమ ఆశయాలు పరిపూర్తి కావలెనని వారనుకొన్నారు, అందువల్ల ప్రభుత్వం తమ మేలుకోసరం ప్రవర్తించినా తిన్నగా ఈసంస్కరణలు రావడంవల్ల తెలియక సమ్మెలని మొదలైనవాటిని చేయడం మొదలెట్టినారు. ఈ సమ్మెల చేత అపోహాలు కలిగింది. అసంతృప్తిని రగుల్కొల్పి నాశారిష్టుల పట్టించినవి. ఫేసిస్టువారలని తరువాత నిర్బంధింపబడిన ఫేసిస్టుల యొద్దనుండి లాగుకోబడిన కాగితాలవల్ల తెలిసింది. చర్చిలమైనను చర్చిభూములమైనను మాడ్రిడ్‌లో దహనం జరుపబడింది దీనితో ఏమాత్రం సంబంధంలేదని ప్రభుత్వం ప్రకటించినా ఫేసిస్టు, వాళ్ల ప్రోత్సాహాల దుష్ప్రచారమువల్లనూ కుట్రవల్లనూ నిజం కప్పిపుచ్చబడింది. వ్యవసాయిక క్లిష్ట సమస్యని పరిష్కరించడానికి అవస్థపడుతూ ఉండే ప్రభుత్వ పాలనపై అసమ్మతి విశ్వాసాన్ని పురికొల్పేందుకు ఎంతోప్రయత్నం చేయబడ్డది.

మార్చి 1936 లో ఇంతకుముందు అనగా 1932 లోని చట్టమువల్ల రైతులకు లాభదాయకంగా ఏర్పడిన నియమాలని అచరణలోనికి తేవడానికి ప్రభుత్వం మొదలిడింది.

కాని ఈఆలస్యాన్ని సహింపలేక వ్యవసాయిక కూలీలు మొదలైనవారు ఇంతలోగా కొన్ని భూములని ఆక్రమించుకొని స్వంతంగా విచ్చలవిడిగా సంచరించారు.

రోబుల్సుకక్షి వారు ఇటలీనుంచి ఆయుధాలని అలాగే సైన్యాలని సహాయానికి వచ్చుటకు వాగ్దానము పొందారు. సైన్య అధికారులును భూస్వాములునూ అందరుకూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా చరించారు. ప్రీమాసంలో పోర్చుగల్‌నందుండిన ఇంతకు ముందటి సంజూర్జో మరిన్ని మార్చిలో జెర్మనీకి వెళ్లాడు. ఫేసిస్టులు ఎన్నికల తీర్పుని బాహాటంగా నిరసిస్తూ చరించాడు.

వీరందరూ దురంతాలకి మొదలు పెట్టారు.

నకలు మందుల చూచి మోసపోకుడు
40 సం||లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధనివ్వాదులను.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.




తలనొప్పులు మాన్పును, వాయునొప్పులను బాపును, పార్శ్వపు నొప్పుల బారకోలును, పొట్ట పోటొట్టును, తేలుకుట్టుల శాంతించును, వాపుల తూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

# ఆర్థిక స్వరాజ్యమంటే-

## అందరికి కడుపునిండా తిండి -
## కట్టుకోను బట్ట -
## ఉండడానికి యిల్లు దొరకడమే!

—వి. వి. గిరి.



గౌ॥ వి. వి. గిరిగారు.

ఈ నెల 18 తేది నెల్లూరుకు విచ్చేసిన సందర్భమున టౌనుహాలులో బహిరంగసభలో యిచ్చిన ఉపన్యాసం—

నేను కార్మికుడనైనందున బహుశః తెలుగు మాటలాడెదను. జాగ్రత్తగ వినుడు.

కరాచి ఫండమెంటల్ రైట్సు (ప్రజలహక్కులు) తీర్మానమునే ఆర్థిక స్వరాజ్యమంటారు. స్వరాజ్యం, ఆర్థిక స్వరాజ్యం రెంటికొరకు కాంగ్రెసు పాటుబడుచున్నదని చాలామంది చెప్పుచున్నారు. అవి ఎట్టివో నాకు తోచినట్టుగా చెప్పెదను. ఈపట్టణమునకువచ్చి 16 సం॥ లైనది.

### ఆర్థిక స్వరాజ్యమంటేఏమి?

మనదేశంలో 35 కోట్ల జనాభాగలదు. రాబోవు జనాభాను 40 కోట్లకు రాగలదు. ఏ పరిశ్రమలో కొరవైనా జనాభా పరిశ్రమలో కొరవలా. అయితే యిప్పుడు పుట్టినవారిని చంపివేయుచుంటామా? రక్షించవలెను.

మనదేశంలో 7 లక్షల గ్రామాలు, 7 కోట్ల కుటుంబాలు, ప్రతికుటుంబానికి సరాసరి 5 గురు జనాభాగలదు.

### ఆర్థికరాజ్యం.

అందరికి కడుపునిండితే స్వరాజ్యం, ఏ 10 మంది మంత్రులకు కడుపునిండితే గాదు. ఎప్పుడైతే 7 లక్షల గ్రామాల్లో 7 కోట్ల కుటుంబాలకు కట్టుకొనటకు గుడ్డ, 3 పూటలా తిండి సౌఖ్యం కలిగివుండునో దానికే ఆర్థికస్వరాజ్యమంటారు. వివరించిన 7 కోట్ల యిండ్లు కావాలి బొబ్బిలి, వెంకటగిరిరాజా మహళ్లవంటివి పనిలేదు. చిన్న పెంకుటిల్లుమాత్రం చాలును. అందులో ఒకగది వదువకు, పిల్లలకు, వంటకు, స్నానానికి, పడకకు, శౌచాలయం ఒక్కొక్కగదివుంటే చాలు. మన పిల్లలకు ఉచితవిద్య యివ్వాలి. 18 సం॥లు మించిన ప్రతివానికి ప్రభుత్వం పనికల్పించాలి కుటుంబాన్ని ఎంతో ఖర్చుపెట్టి బి. ఏ. లు చదివిస్తే నౌకరీలేకవుంటారు. దీనినే ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిమెంటంటారు. అట్టివారికి నౌకరైనా చూపాలి లేనిచో వారికుటుంబాలనైనా నిలబెట్టాలి. ముసలివారికి పెన్షన్ యివ్వటమే గాక మాగాణికిసంతతిలేని ప్రతివానికి నెలకు అయిదు లేక ఆరు రూపాయలు యివ్వవలెను. వివిధ స్త్రీలకు పెన్షను యివ్వాలి. రోగం వస్తే యిష్టం వచ్చిన మంచి డాక్టరువద్దకువెళ్ళి మందుపొందే టట్టువుండాలి. మందిచ్చిన డాక్టరుకు ప్రభుత్వం వారే బిల్లు చెల్లించేటట్టు వుండాలి.

మనం యిచ్చేపన్నులలోనుండి ప్రభుత్వం ఎప్పుడైతే యీకార్యాలన్ని చేయునో దానికే ఆర్థిక స్వరాజ్యమంటాను.

ఇదిక్రొత్తగాదు. అనేకదేశాల్లో యిట్లున్నది. ఇట్లుంటేనే ఆర్థికస్వరాజ్యమౌను.

### రాజకీయ స్వరాజ్యం.

ఇంగ్లాండు, రష్యా, జర్మనీ, జపాన్, అమెరికా దేశాల్లో వారెట్లు స్వరాజ్యం అనుభవిస్తున్నారో ఆలోచించవలెను.

రు 50 లు నెలజీతములో స్వతంత్రజీవనము చేయు ఉద్యోగికి నెలకు రు 100 లు కొన్ని షరతులతో యిచ్చెదనని చెప్పిన షరతులకు లోబడి వందరూపాయలు పుచ్చుకొనునా? నాయిష్టమైన ప్రకారముండునని యాభైరూపాయలతోనే స్వేచ్ఛగా జీవించుటకు యిష్టపడును. ఇంగ్లీషువాడు శాసించునట్లుండుటకు నా కోరటం లేదు. ఆవిధముగనే 7 కోట్ల గృహములలో 35 కోట్లమందికి ఎప్పుడైతే కలుగునో దానికే రాజకీయ స్వరాజ్యమంటారు.

ప్రస్తుతం మనకు అటు ఆర్థిక స్వరాజ్యంగానీ, యిటు రాజకీయ స్వరాజ్యంగానీ రెండూలేవు. ఈ వ్యాకరణక్రింద నాటికి మూడోవంతు స్వరాజ్యం రాలేదు. కొంత ఆలోచించవలెనని వచ్చింది. రైల్వేలు రాలేదు. రావలదని కోరాను. స్వేచ్ఛ యిచ్చినవారని వాగకూడదు.

### విస్తృతవిద్య.

పాఠశాలలలో క్లయివ్, వారన్ హేస్టింగ్సు గొప్పవారని బోధించుచున్నారు. మాస్టర్లకు యిష్టము లేకపోయినా చెప్పాలి. మునుపు బండావుండిన నౌకరులు పోవుచుండినా ఇప్పుడు జండాలను ఎగురవేసే స్వరాజ్యం వచ్చింది.

బుఱుపరిష్కారపట్టం చేయబడింది. సోషలిస్టులు సోషలిజం కావాలంటారు. అంటే ప్రతివానికి యిల్లు, గుడ్డ, తిండి కావాలి. ఇది కలిగించిన యీ ఆస్తులెవరికి? ద్రవ్యమెవరికి? పిల్లలు, భార్య లేమౌతారని భయపడవద్దు. ప్రభుత్వం వీటికి గ్యారంటీ యిచ్చిన సొమ్ము దాచవద్దు. నూటికి 90 మందికి కంపెన్సేషన్ లేకుండానే ప్రభుత్వం ఆర్థిక స్వరాజ్యం యిచ్చిన అభ్యుదయం చేయవచ్చు. జవహర్‌లాలు కంపెన్సేషన్ యివ్వాలన్నారు. కాని పైగా రంటీయున్న మొదట నా ఆస్తిని నేనుయిచ్చివేస్తాను దొంగ రాదు. వచ్చిన ఏముంటుంది?

సోషలిజానికే మార్చవలెను. గొప్పవారికి కేవలము తక్కువ- వాడ్లకు 10 పూటల భోజనం కలదు- పేదవారికి మూడు పూటలకు ఎందుకు వుండకూడదు? కాంగ్రెసు కోరేదేమంటే మిద్దె మీద వున్న గొప్పవారిని 4 మెట్లు క్రిందకి దిగమన్నారు- పేదవారిని 4 మెట్లు ఎక్కమన్నారు సోషలిస్టులకు అధికారమిచ్చిన అసెంబ్లి అందు లైబలటీన్ (ఆస్తిపంపకంబిల్లు) బిల్లుచేసియుందురు-

20 సం॥ల క్రిందట ట్రేడ్ యూనియన్ స్థాపించారు- కాంగ్రెసువారు ధనవంతులకు తెలియకుండా తగ్గిస్తున్నాము- కూలివారికి తెలిసేటట్టు సదుపాయములు చేస్తున్నాము. సోషలిస్టులనచూచి కాంగ్రెసువారు అసహ్యించుకొని భయపడవద్దు. కాంగ్రెసువారు సోషలిస్టులు తగవులాడకూడదు. మనం తగవులాడుకొనిన రెండుపిల్లుల ఒకకోతి కథ క్రిందికి దిగుతాము కోతికిలాభముగును. ఈమూడవవారే కంఫెనీ వారు. తన వ్యాపారం పడిపోతుందని మనదేశ వ్యాపారం పడిపోతుందని మనదేశ వ్యాపారానికి అడ్డుతగులుతుంటారు. కాబట్టి మనకు రాజకీయ స్వరాజ్యం వస్తేనేగాని ఆర్థిక స్వరాజ్యంరాదు.

మనకు రూపాయలు కాచే చెట్టులేదు. రాజగోపాలాచారిగారి 16 కోట్ల రూపాయల మీద పెత్తనమున్నను పూర్తి స్వాతంత్ర్యములేదు. పంచుకొని ఖర్చుపెట్టవలసియుంటుంది.

ఇనపపెట్టె తాళం ఢిల్లీలోవున్నది. అల్లుడివద్ద సొమ్మున్నదిగానీ కొడుకులు వద్దలేరు, మార్గమేమి? మనం ఏకకుటుంబంగావుండాలి. 7 కోట్ల కుటుంబాలు 7 కోట్లపావలాలు యిచ్చి కాంగ్రెసులో చేరాలి. కాంగ్రెస్ అంటే ఏమో తెలుసుకొనిన మీరందరు రాజకీయ శక్తిగలరు. అప్పుడు ఢిల్లీకి వెళ్ళిన స్వరాజ్యాన్నికలదు అందరికి పూడు దగ్గరగా లభించగలదు.

అయితే కొందరు హైస్కూలు పాఠశాలలో గ్రామంలో చేరక నేర్చుకొనపడనిచ్చుకొన్నా, జిల్లాబోర్డు అధ్యక్షులై పదవికొరకున్నా కాంగ్రెసులో చేరుచున్నారు. 80 లక్షల కాంగ్రెసుమెంబర్లలో 5 లక్షలు మాత్రమే కట్టుబడిన వారుగవున్నారు.

### సైన్యం.

ప్రభుత్వంవారు 55 కోట్లు సైన్యానికి ఖర్చు పెట్టుచున్నారు. మనకు వ్యక్తిత్వం వచ్చిన హిట్లరు ముసోలినీలు వచ్చినారు మనకు ఒక కోటిసైన్యం వుంచేవారము. కాని మనకు ఆశక్తి లేదు

చైనా ఇండియా ఒకటైన 100 కోట్లగుదురు. మనం రియాలైన నిజమైన స్వరాజ్యం తెచ్చుకుంటే ప్రపంచ శాంతి బాగుంటుంది.

మనశక్తిని మనం తెలుసుకోలేదు. ఐకమత్యం లేదు

### యుద్ధం.

యుద్ధంరాదు. వచ్చినను యింకా పది సం॥లు పట్టును. జర్మనీ దడిపించి లాగేస్తున్నాడు. వాళ్ళనూరిన మనకెందుకు?

ఫ్రాంసుకు ఆల్జీరియా పోరుందనీ, ఇంగ్లాండుకు ఇండియా, ఇటలీకి అబిసీనియా, జపానుకు మంచూరియా మొదలగు దేశాలు పోరవలెన్ని, పుష్పాది పుచుకోవాలని యుద్ధాలు

ప్రపంచ శాంతికొరకు లీగ్ ఆఫ్ నేషన్సు అనే సంస్థగలదు. సి. పి. ఖరేగారు సెంట్రల్ అసెంబ్లీ చర్చలలో ఒకతూరి దీనిని లీగ్ ఆఫ్ ఓమన్సు, అని అన్నాడు. దీని సిద్ధాంతాలకు సభ్యుల పరివర్తనకు భేదం లదు. ఇండియాను చైనాకు ఆర్థిక స్వరాజ్యం వచ్చినప్పుడే అది నానాజాతి సమితి యగును.

### ఫెడరేషను.

ఇంగ్లీషువారు ఫెడరేషను పెట్టనున్నారు- మనం వద్దంటున్నాము- దానివల్ల లాభంలేదు- ఇంతకు ముందు Dignified debating Society గ వుండునట్లుండి. గవర్నమెంటును ఓడించడం, లక్ష్యపెట్టకపోవడం యీలాంటివి వుండేవి- ఫెడరేషను వచ్చిన యీ అధికారంకూడ పోతుంది-

ఉదా:- రైల్వేల ఆదాయం 100 కోట్లు రూపాయలు- ఇప్పుడు సెంట్రల్ అసెంబ్లీలో వారంతోనూ లాభనష్టాల గురించి చర్చించవచ్చును- ఫెడరేషను వచ్చిన 10 కోట్ల రూపాయలమీద అధికారం పోతుంది రైల్వేబోర్డు అధికారంనాకి రాగలదు- ఇది మనకు నష్టం- (2) 57 కోట్ల సైన్య ఖర్చును అడ్మినిస్ట్రేషన్ కమిటీకి వొప్పజెప్పుచున్నారు- ఇప్పుడు ఒకదినం చర్చ చేసే అధికారం లేదు ఫెడరేషనువచ్చిన పోతుంది- (3) Reserve Bank వస్తుంది- అందు మనకు లాభంలేదు- ఇంతవరకు కేలించేటవాని యిష్టమువచ్చేటట్టు స్వేచ్ఛ ఫెడరేషనులో వుండదు- పోవువారు బత్తాలు పుచ్చుకొని తృప్తిపడవలసి వుంటుంది-

### ప్రొహిబిషన్

మద్యపాన బహిష్కారం అనుకూలించాలని... సర్కారులో అన్నిజిల్లాలకు రావలెను... జిల్లాసెంటర్ బిల్లుకావలెను విలువచేయుటకు రూపాయలు ఖర్చుచున్నవి భోజనఖర్చుపోగా మిగిలినది బొక్కసాని యుంచుకొనుచున్నారు

దీనికొరకు 17 వ పేజీలో చూడుడు.



# కలంపోట్లూ - కత్తిపోట్లూను.

## కదనరంగంలోని కవికుమారులు.

గొట్టిపాటి సుబ్బరాయులు.

ప్రజాసమూహాన్ని రచనా ప్రాశస్త్యమువల్ల మిగుల గాఢించి సాహితీ రంగమున అసమానకీర్తి ప్రతిష్టల గడించి, అవసరాన్ని బట్టి కలాలకు తిలోదకాలిచ్చి, కత్తులూ, పిస్తొల్లూ చేపట్టి, ధనికతత్వాన్నీ నిరంకుశ రాక్షసత్వాన్నీ, బద్దలుగొట్టి ప్రజా స్వాతంత్ర్యాన్ని ప్రతిష్టించడానికీ, ప్రజల జీవితాల్ని సుకరము చెయ్యడానికీ ప్రాణాల్నరచేతిలో పెట్టుకొని ప్రజాశాంతికోసం బలియివ్వడానికి సిద్ధంగావున్న, ప్రతిభాభావుకులైన కవికిశోరాలను కొందరిని నిప్పుడు మీకు పరిచయంచేస్తా.

### ఆంద్రేమాలరో.

మాలరోకిది ముప్పయియారోయేడు. స్పెయిను ప్రజలతరఫున విప్లవకారుల నడిపిస్తున్నాడీయన. ఫ్రాంసు సాహిత్య రంగములో అసమానకీర్తి నార్జించిన రచయిత. యీ ప్రతిభాశాలియే నీతి నియమాలే వమనరించి సాహిత్య క్షేత్రములో అన్నిటికీ కంటకుడో, ఆరీతి నియమాలూ, సాంఘిక ప్రశ్నలూ, తర్క న్యాయాలూ, ప్రజ్ఞా విజ్ఞానాలూ, యీయన్ని యీసత్యసత్య, సమరాంగ రంగములో కూడా గొప్పవాడిగా తీర్చి దిద్దినవి.

మనంగడే మరొక్కలవా కవతుల్కవాలని ప్రపంచ పర్యటనచేశారు. చీనాలోనూ, ఇండోచైనాలోనూ వుంటూ, రాష్ట్రీయాందోళనల, అధ్యయనం (స్టడీ) చేశారు. అక్కడున్నంచి 'విజేత' 'మనిషి, భాగ్యము' అనే రెండు సుప్రసిద్ధ గ్రంథాలను ప్రకటించారు.

'మనిషి, భాగ్యము'లో సేను మనిష్యుని మహాత్యాన్ని వెల్లడిచేసే దృష్టాంతాల సెన్నికొన్నో యిక్వడానికి ప్రయత్నించారు. ఇవన్నీ చీనా సాంఘికవాదుల నిత్యజీవిత విశేషాల్లోనుంచే తీసుకున్నారు. వాళ్లు ఎన్నో దుస్సహమూ, దుర్భద్యమూ అయిన అత్యాచారాల నెదుర్కొనిరి కఠిన నరకాలకు గురియై బాగుతూవున్న నూనాగంగ కాల్లో తోసియబడిరి. అనిర్వాణాదాయిన.

మనష్యుని మహాత్యాన్ని, మాలరోగారి సాహిత్య మహాత్వము ప్రేరేపించి వృద్ధిపత్వమును ప్రసాదించి వుద్యోగమును కలుగజేస్తుంది. ఆయన భావంలో అంతలేక వున్నదన్నమాట. భావాల్లో అంత నైశిత్యమున్నదన్న విషయం.

ఆయన రచించిన గ్రంథాలు యేవ్యాకాలము ఇంగ్లండునుండి శ్రీమతి అమెరికా నుండీసి వెలువడాయి. ఈరచనల్లో ఆయన కరడుగట్టిన విప్లవతత్వపు చిత్ర చిహ్నాలు వ్యాఖ్యాలా అంకితమైపోయాయి.

సాంఘికవాద విప్లవకారులు వ్యక్తిగత పోరాటమే మాలరోకు ప్రధానాంశముగాదు. విప్లవ గాథని ఉత్సాహోద్యోగములకు, అపరాజిత శక్తి యుక్తుల ప్రతిబింబమును ఆయన చరిత్రలో మేళవింపచేసి నిశాంతత్వములో నిక్షిప్తపెంపర్చినాడు.

మాలరోయొక్క ప్రధానాశయము ప్రజలతో అవిఛాగ్రీవ సంబంధాన్నేర్పరచుకోవాలనే. అందరూ ఆయిల విప్లవతత్వమూ, అంతరార్థమూ యిమిడి వుంది.

### రామన్ సెందర్

కొన్ని సంవత్సరాలక్రితము "ఓక్ మ్యాగజీ" అనే స్పెయిను పత్రిక పాఠక ప్రపంచాన్నుద్దేశించి స్పెయిను రచయితలందర్లో ప్రఖ్యాతిమాన్ని మారగొన్న ప్రఖ్యాతలేఖకుడెవరని దీనికి జవాబుగా సెందరు ప్రథమస్థానములభించినది.

సెందరు ప్రజాసామాన్యముయొక్క, ప్రజాహితైషుల యొక్క, విప్లవకారుల యొక్క, జీవిత పంథాలను క్షుణ్ణంగా యెరిగినవాడై వానిననుసరించి చరించెవాడు. స్పెయినులోని ప్రతి విప్లవ వాల్యంశూ, సెందరురచన అజ్యముపోసేది. కొన్ని జ్వాలలకి అగ్నిగుండమే జన్మస్థానము. విద్యార్థిదశనుండీ, విప్లవశిబిరపు యెత్తుగడల్లో ఆరితేరినాడీయన. అనేకసార్లు బందీఅయ్యాడుకూడాను.

"మెగ్నామియా" అనవహోటల 1927 లో ఆకడీ మరణశిక్ష విధింపబడింది. మహాసాతిరేకముతోడ్డీ దాన్నుండి తప్పించుకొని ప్రాణాన్నరక్షించుకున్నాడు.

1936 లోని యెన్నికలలో యీయన విజయం అయిదలడిగా చేకూరినది. కొన్నాళ్లలో ఒక కంపెనీ అధినేతగా నియమింప బడ్డాడు. అప్పుడే "మెలిసియా పాపులర్" అనే పత్రిక్కు వ్యాసాలు వ్రాస్తూ యుద్ధ క్షేత్రాల్లోని కష్టమయ జీవితాలను యెంతో యిదిగావర్ణించారు ప్రవాసుల దైన్య జీవితాలను యీయనవర్ణిస్తూ వుంటే కఠిన హృదయులగ్గూడా కన్నీళ్లు పర్యంతమౌతుంది.

స్పెయినులో యుద్ధము అనేరచనలో సెందరు యొక్క జీవితానుభూతుల మార్గాలు గోచరిస్తూ వుంటవి. కాని అందులో వ్యక్తిగత జీవిత విశేషాలు కీర్తించిపొయ్యినా మాజీక్ జీవితదశ వికసిస్తున్న విధానము వికసించును విధానము విస్పష్టముగావుండి. దీనిని సామాజిక జీవిత మహార్ దశగా చెప్పుకోవచ్చు మనము సర్వ మానవ సౌభ్రాతృత్వము సెందరురచనాల్లోని ప్రతిపొరటయందూ వెల్లివిరుస్తూ వుంటుంది.

'ప్రజా సత్తాక పరిపాలన' అనుణ ఆది వార సప్తకము, అనే గ్రంథాల్లో యితని అద్భుత రచనా సామర్థ్యము వెల్లడౌతుంది. రెండోదాన్లో కూలీల్ని గురించి వ్రాస్తూ వాళ్ల ప్రబల విప్లవోద్యోగపు వుత్సాహ పరంపరలను నిశ్చితమూ సుదృఢ మూడిన విజయ కాంక్షనూ ప్రపంచ కానికి బాగా అవగాహమానయ్యేలాగా వివరించాడు సెందరు ఇతర రచనలు అన్నికూడా యెంతో గొప్పవి వినయ పరిజ్ఞానీ వైరుహజ్వలిత శైలికీ సెందరుకు పెట్టిందిపేరు స్పెయినులో ఆయన రచనలో అంత జీవకళ, రచనా వైదగ్ధ్యమూ వుందన్నమాట.

సెందరిప్పుడు స్పెయిను అందర్యుద్ధములో ప్రభుత్వపక్షము వహించి పోరాడుతున్నాడు

### గుస్తాఫ్ రేగ్లర్

మాడ్రిడులో (1937) జరిగిన విశ్వసాహిత్య సమ్మేళనలో ఒకయువకకిశోరమెలుసంగిన గంభీరోపన్యాసము ప్రతినిధుల చెవుల్లో ఇంకా గింగురుమంటూనేవుంది. ఆవైదుర్యభావుకత్వమూ, వినయ వైశాల్యమూ, సంభాషణాసారూ, ఎవరూమరచి పోలేరప్పటికీని వక్త నిర్భాతిగోపుమెలిక యీనాటి చెల్లో ఇబ్బుత్తున్నాడు. నిలవ బడ్డాంగ్గూడా కదా కుశేదు క్రోతలాకేశా కేగఖ్యాతికుడై తుతగాంత్రుడైన యోధుని నోట్నించివెల్వడే అన్ని పిడుగుల్లాంటి ఆవేదనా వాక్యాల్ని విని వుప్పొంగిపోతున్నారు

ఆనాటి యోధాగ్రేసరుడే మన గుస్తాఫ్ రేగ్లర్. గాయపులింకా బాగుపడకనే యుద్ధ క్షేత్రములోనూ, సాహిత్యక్షేత్రముతోనూ, వారు నిర్వహించవలసిన కర్తవ్యతాకాంక్షతోడ్డీ వారాసభకు హాజరైరి.

జర్మనీలోని ఒకవున్నత కుటుంబానికి చెందిన రేగ్లర్ ఫాసిస్టు తత్వానికెదురుగా జరిగిన ప్రతి పోరాటానికీ తన శక్తిసామర్థ్యాల సంకితము చేశాడు. జర్మనీ యువకుల్లోనూ, యువ విశేఖకుల్లోనూ, వీరికి కలసినంత పలుకుబడి, ప్రతిష్ట వుంది.

సంస్కారణ సుదూరమైన ప్రబల భావ్యతలు మానవసమాజక్రమ విముక్తికి ఆయుధాలుగా భావించేవాడీయన యీఆదర్శాలను అనుసరించ కలసిన విధిచే శాసించి వున్నత వంశజుడయినా జర్మను, ధనిక, వుద్యోగ, బృందాల సంబంధాలకు విడాకులూ, తిలోదకాలూ, యిచ్చి జర్మను సాంఘికవాద సంఘములో అంకితమైపోయ్యాడు జర్మనీలో ఫాసిస్టు వ్యతిరేక సంయుక్త సంఘటనకు కార్యనిర్వాహకుడీయన.

ప్రపథమ సోవియట్టు రచయితల సభా సమావేశములో పాల్గొన్నాడు. తర్వాత ప్రాంసులో జరిగిన విశ్వలేఖక మహాసభలో అగ్ని స్ఫులింగాల్లాంటి ఆదర్శ సందేశాన్నిచ్చాడు.

జర్మనులోని ప్రస్తుత పరిపాలనా విధానాన్ని గురించి యీయన నీలా చెప్పాడు. మీరుమీ సామంతమున వాటినిని రోధించలేవ్వుతుగాని మా పుస్తకాలు అప్పుడే జర్మనీకి వెళ్లిపోయ్యాయి. మీరు సుప్రసిద్ధ విప్లవకారక కవి ఫుంగవుడైన ముహాందు హాస్యలేఖరు కాంట్రేటు క్యాంపులో పడలోసిన ఆయన మైని నాటిలు ఘోరమైన అత్యాచారాలు చేసి చంపివేశారు. పోస్ స్ట్రీట్ శైలీగా చేశారు. ఆయన శాంతి కాముకుడైన జర్మను లేఖకుడు శాంతి ప్రియుడైన ఆసుపనోబుల్ ప్రైజు కూడా ప్రసాదింప బడ్డది కొన్నాళ్ళ క్రితమాయన్నికూడా అతే క్యాంపులో పూడ్చేశారు. కాని మీరు మానోళ్లను మూయలేరు. మాకీ నైతు హక్కుల్ని ఆవేదనోద్వేగములతో కూడిన మాఆదర్శాలని మీరు అణచివెయ్యలేరు. మా ఆక్రందనాలను దగ్ధంచెయ్యలేరు.

రేగ్లరు అప్రతిమాన యోధుడు. కలమతని చేతిలో కత్తి వంటిది. నీళ్లు రొట్టె గుండ్లూ అనే తన పుస్తకములోనూ, 'వృథాకర్మ సాయనా' అనే పుస్తకంలోనూ, ప్రజాస్వత్వాలకు విరుద్ధమైన పురోహిత సాంప్రదాయ తత్వాల్ని తూర్పార బట్టాడు స్విడ్జర్లాండులోవున్నప్పుడు వ్రాసిన నాటుదనము అనే పుస్తకములో ప్రజా విప్లవ తత్వముయొక్క అమరత్వపు సత్యాన్నీ జర్మను శైలియు విప్లవోత్సాహ తరంగాల్ని బాగా వర్ణించి దానికి సజీవచైతన్యాన్ని ప్రసాదించాడు. ఆధునిక విప్లవ పరిశోధక గ్రంథాలలో నాటుదన మెంత ప్రాముఖ్యత గడించుకొంది. ఇందులోని విప్లవ భావనాలు విస్పష్టంగానూ,విపులింపు గాను వుంటవి

### లుడవిగ్ రేన్

ఒక సుప్రసిద్ధ బెంగాలీ కాబంటాడుగదా! యుద్ధాన్ని యేవగించుకోవడం తప్పు గాదు. నిజానికి దాన్ని సహ్యించుకోవలసిందే. కాని యోధన ధర్మాల్ని, యుద్ధవిషయాల్నీ, ఉద్రేకపూరితంగానూ, ఉత్సాహజనకంగానూ, వ్రాయటం పురుషోచితధర్మం, సరిగ్గా యీభావాలకే ప్రాముఖ్యతనిస్తూ, రేను "యుద్ధము" అనే సుప్రసిద్ధ గ్రంథాన్నిగాసాడు. "సోమరిపోతులు శాంతివాదులతో తమకేవిధమైన మైత్రీ, పొత్తూ లేకపొయ్యినా యుద్ధాన్ని నిరసిస్తూ వుంటారు. ఇందులో కౌశిల్య మెంతమాత్రమూలేదు. అంటాడీయన.

యీయన మొదట్లో సేనాధిపతి. యుద్ధాల్లో అనుభవముగలయోధుడు. యుద్ధమువల్లా తను నేర్చుకొన్న దేమిటంటే "శత్రువనే వస్తువొకటున్నది నిజమైతే, అది సంపూర్ణపోటుమని స్వీకరించిన సాంఘిక వాదులపక్షాన్నే వుంది" కనుకనే సామంతవంశానికిచెందిన యీసేనాని తనవర్గాన్నుండీ, తంతాన్నుండీ,సంబంధాన్ని తెగతెంపు జేసుకొన్నాడు

జర్మను యుద్ధ సంరంభము పూర్తి యైనతర్వాత అధికారులందరూ విప్లవాన్ని అణచివెయ్యటంలో నిమగ్నులయ్యారు. నేను వాళ్లకు సహాకారం చేయడానికి నిరాకరించాడు. అంతేగాదు. సనాతన పరంపరల నందించిన తనసేనాధిపత్యాన్ని కాలదన్ని వెలరాలాడు.

1927 లో రేను జర్మను కమ్యూనిస్టుపార్టీలో ఐక్యమయ్యాడు. సరీగా యీసమయములోనే వారి యుద్ధము ప్రచురమైంది. యీఅపూర్వ సంఘటనలవల్ల ప్రపంచమంతటా వీరి పరువు ప్రతిష్టలు వ్యాపించాయి యీపుస్తకానికి దాదాపు వానికి భాషల్లో అనువాదాలొచ్చాయి. 1930 లో

కొరవ 17 పేజీలో చూడుడు.

పెరాలిసిస్ క్యూర్

ప డిపోయినకాళ్లు చేతులను బాగుపర్చును.
క్ష యించిన అవయవములను చక్క జేయును.
వా తమునెల్ల ధ్వంసమొనర్చును.
త క్షణమే గుణమునిచ్చును
ము ఖ్యమైన మందని వేనోళ్ల చాటినవి.
న యమగుటకు పట్టి సందియము లేదు.
కు దరని జబ్బులను సహితము కుదుర్చును.

వారమందు వెల రు 5-0-0 లు.

డాక్టరు. బొమ్మా కేశవులు,
పట్నాల స్పెషలిస్టు సంతపేట, నెల్లూరు.

# తిరువాన్కూరులో పైశాచిక తాండవము.

## సర్. సి. పి. సచివోత్తమా!

మీరు ఈనాడు తిరువాన్కూరులో ప్రదర్శిస్తున్న పైశాచికత్వం చూస్తుంటే పశుబలత్వం మీకు గుండెలులేవని ధైర్యంలేని పిరికిపందలని తోస్తుంది. మరికొందరు పశువుల క్రిందగ మెప్పును పిరికితనాన్నే చాటుతుంది.

మీ అధికారంతో నిర్బంధ విధానం స్వైర విహారం చేయించి కాంగ్రెసును మీ సంస్థానంలో పడునిపోనివ్వాలని అథమతరం చేయాలని పాశ్యాకాండ సల్పుతున్నారు.

కాని మీరెంత అంతరింప జేయాలనుకుంటే అంత విజృంభించి మీ సంస్థానమంతా ఆవరించి అగ్నిజ్వాలలై సంస్థానంలోనున్న దుర్మార్గతా కాశ్యని మీ పుడోక్య అధికార గర్వానికి పుట్టగతులు లేకుండా చేస్తుంది కాంగ్రెసు. కాంగ్రెసు అంటేనే బ్రిటిషు ప్రభుత్వం రవి అస్తమించని అఖండ బ్రిటిషు సామ్రాజ్యం గడగడలాడుతూంటే మీరెపాటి! మీ సంస్థానంలో ప్రజలు బాధ్యతాయుత పరిపాలనతో పౌరసత్వ హక్కులను కాపాడుకోవాలని ప్రయత్నించినందుకు మిలిటరీని ప్రయోగించి అగ్నివర్షం కురిపించి ఎందరి ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారు.

మీపరిపాలన దౌర్జన్యమున పరిణమిస్తూంది. 1938 లో సర్. పామ్యూయల్ హయాంలో జల్లింగ దబ్బ గిరిలో జరిగిన మారణహోమం జ్ఞాపకం వస్తోంది. అంతదూరం ఎందుకు మొన్న నిరాయుధులపై మైసూరు కాల్పులు అమానుషకృత్యాలు రక్తపు మరకలు యింకాలోనె ఆరిపోలేదే! స్మృతిన్ని పిదలేదే! అప్పుడే మీ తిరువాన్కూరు ప్రభుత్వం కూడా అగ్రస్థానము సంపాదించుకుంది (కాని గుణపాఠం జరుగుతుందిలే) మీస్టేటు ఆదర్శ స్టేటని- పొంగిపోంగా వుండడంచేసి హరిజనులకు దేవాలయ ప్రవేశమిచ్చి అంటరాని తనానికి అంతం చూపించిన మీరు రాజకీయంగా చూస్తే మీరు అంత నీచత్వంమూర్ఖ కార్యానికి ఒడిగట్టుకొనుట చాలా శోచనీయం, మీరు మీసంస్థానంలో కాంగ్రెసును మాటమాత్రమైనా లేకుండా చేయాలని ఎన్ని ఘోరకార్యాలు చేసినా అది ఆరని అగ్నిలా వుంటుంది.

గాంధిగారన్నట్టు "ఘోరమయిన యీదౌర్జన్య విధానం అవలంబించినా జాతీయోద్యమాన్ని తాత్కాలికంగా అణచివేయవచ్చును కాని ఎవరూ నశింపజేయలేరు. తిరిగి ఎప్పటికైనాను జ్వాజ్వల్యమానంగా విజృంభించి తీరుతుందని"స్పష్ట పరచారు.

గనుక యిప్పటికైనా మీ ఫాసిస్టు విధానానికి స్వస్తిచెప్పి 'నేనూ మీలాంటివాడినే' అనే హృదయపరివర్తనతో మీసంస్థానంలోనున్న రాజా ఎంతో ప్రజలూ అంతే సిద్ధాంతంతో మీరు చేసిన ఘోరకృత్యాలకి విచారణపెట్టి పెద్దలు ఏదినిర్ణయిస్తే అలాచేయడానికి ఉప్పుడో లేకపోతే ప్రజా ఆందోళన మీతిరువాన్కూరును పురూగోలుపింది మిమ్మల్ని పదభ్రష్టుల్ని చేయడమే కాకుండా ప్రవాసిగానో లేక మరియే మారణయంత్రానికి బలి కాబడేటట్టు చేస్తుంది.

లేకపోతే మీ ప్రాణమంటే అంతప్రీతి ఎదుటివారి ప్రాణమంత చవుకా?

* * *

ఇంకోమాట.

సర్ దివాన్ గారు, యిది "శ్రద్ధాంజలి" సంపాదకీయ వ్యాసం:

హరిజనులకు దేవాలయ ప్రవేశాన్ని కలిగించి సంస్థానాలన్నిటికీ ఆదర్శంగా నిలబడిందని తిరువాన్కూరు సంస్థానాన్ని మనముందరమూ శ్లాఘించాము కాని అనుకున్నన్నినాళ్లు పట్టలేదు.

ఇప్పుడు తిరువాన్కూరుప్రభుత్వం రాక్షసరూపం దాల్చింది. దీనికికారణం దురాహ్యాంగావుంది. హరిజనులకు దేవాలయప్రవేశము కలిగించినందుకు కుటిలరాజనీతిజ్ఞుల మందలింపులు ఏమయినా తగిలాయేమో అన్న అనుమానంకూడా స్ఫురిస్తూ వుంది యీచర్యచూస్తే.

ఇదే నిజమయితే తిరువాన్కూరు ప్రభుత్వం ఆత్మవంచనచేసుకొని తానుకూడా అన్నిసంస్థానాలలాగే దయారహితమైన పరిపాలనా విధానాన్ని అమలు పెట్టడానికి వీలుకోసం ఆలోచిస్తూ వుండాలి. లేకపోతే యింతటి భీకరహత్యాకాండను జరిపించడానికి తగినంత విషమ పరిస్థితులు ఏవీ కాంగ్రెసు వారులు అక్కడ తెచ్చిపెట్టలేదు. తిరువాన్కూరుప్రభుత్వం యింత నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించి, తాను కూడా ఇతర సంస్థానాలతో భాయిభాయి అంటూ చేతులుకలప వచ్చుగాని, ప్రజాదృష్టిలో మాత్రం యీప్రవర్తన మూలంగా వచ్చిన కళంకాన్ని మెప్పటికీ మాపుకోలేదు. కమలాదేవి చటోపాధ్యాయ సంస్థానంలోకి వస్తూ వుంది అని తెలిసి ప్రభుత్వంరాగూడదు అని అడ్డు పెట్టింది. ఆమె ఆగలేదు. ఆజ్ఞను ఉల్లంఘించి, తాను వచ్చినపని తానుచూచుకొని వెళ్లిపోయింది. కాకపోతే ప్రభుత్వం ఆమెను అరస్టుచేసి వదిలివేసింది.

ఇందుమూలంగా ప్రభుత్వం ప్రజల దృష్టిలో చేలవం అవడంతప్ప అంతకంటేలాభంయేమీ కనిపించలేదు.

తరువాత సంస్థానంలోప్రజలు ప్రభుత్వ శాంతికి భంగం కలుగజేస్తున్నారనే నెపంమీద, వారిని అతి క్రూరంగా, అతిదౌర్జన్యంగా శిక్షిస్తూ వుంది. ఇందుకు సంస్థానపు ప్రజానీకమేకాక యావద్భారత దేశం తిరువాన్కూరులో శిక్షితులైనవారికి తమ సంతాపాన్ని తెలియజేస్తూ తిరువాన్కూరు ప్రభుత్వ చర్యను తీక్షణంగా విమర్శిస్తూవుంది.

తిరువాన్కూరు ప్రభుత్వానికి బాధ్యతగల మనిషి, దివాను, సర్. సి. పి. రామస్వామి అయ్యరువంటి రాజకీయవేత్త కూడావుండి యిటువంటి చర్య జరిపించడము శోచనీయమని ఇక నైనా, సంస్థానానికి చెందనిపెద్ద మనిషిని నియమించి యిప్పుడు తిరువాన్కూరులో ప్రభుత్వానికి ప్రజలకూ మధ్యజరుగుతూవున్న యీసంఘర్షణను శాంతముగా పరిష్కారం చేసుకుంటే బాగుంటుందని గాంధీజీ అభిప్రాయము యిచ్చారు. ఈజవాబు రామస్వామయ్యరుకు నచ్చలేదు.

విచారణకు పెద్దమనిషిని నియమించమనీ, దయచేసి మీరు సంస్థానపు విషయాలలో జోక్యంకలుగజేసుకోవద్దని సర్. సి.పి. మళ్లీ గాంధిగారికి జవాబుయిచ్చాడు.

ఇంతటి అసభ్యమైన జవాబును యివ్వడానికిసాహసించిన సర్. సి.పి. కి తిరువాన్కూరు ప్రభుత్వానికి కూడా సంస్థాన కాంగ్రెసు అంటేనెను దూరడంలేదు.

నిజం ఆలోచిస్తే, తిరువాన్కూరు స్టేటు కాంగ్రెసు కోర్కెలు సబబుగావున్నంతవరకు, వారి ప్రవర్తన అహింసా పద్ధతిని విడనాడనంతవరకు, వారు ఉద్రిక్తులై వారిబాధ్యతను మరచిపోనంతవరకు, అఖిల భారత కాంగ్రెసు సంఘము వారికి అండగా నిలుస్తుంది. వారికోర్కెలను వారు పొందేటట్టుచేస్తుంది.

ఈసంగతి తిరువాన్కూరు ప్రభుత్వానికి దృష్టిలోవుండి కూడా, యీప్రవర్తనను వెంటనే ఆపక, నిర్లక్ష్యభావాన్ని ప్రకటిస్తేచాలా నష్టంపొందుతుంది కాంగ్రెసు అంటే, రాజకీయ కల్లోలముతో ఘూర్ణిల్లుతూ సుడులు తిరుగుతూవున్న మహాసముద్రంలాంటిది. దానిని ప్రతిఘటిద్దామనియే సంస్థానమైనా అభిప్రాయ పడితే నామ మాత్రం కూడా లేకుండా అందులో కలిసిపోతుంది'.

కాబట్టి ఎప్పటికైనా కాంగ్రెసు దుర్నివార్యమైన ప్రజా చైతన్యాల బలంతో విజయోత్సాహము కాగలదు. మీసంస్థాన ప్రజల కోరికే కాంగ్రెసు తీర్పగలదు.

సంస్థానాలుకూడా కాంగ్రెసు ప్రభుత్వంలో ఒక భాగమే. మీకు దైవమిచ్చిన అధికారము మీసంస్థానమని మరచిపోకుడు.

## నేషనల్ యూత్ ఒలెంపిక్

అక్టోబరు 25 ప్రారంభము.

కృష్ణాజిల్లా యువజనసంఘంవారి యాజమాన్యమున కృష్ణాజిల్లా రైతాంగవిద్యాలయావరణలో (గన్నవరంతాలూకా పొట్టిపాడు) అక్టోబరు 25 నుండి చెడుగుడు (బట్టీకబడుగుడు) పరుగు పందెములు, రెండువర్గాంకులు అరమైలు) హార్డిల్సు పందెములు, రిలేరేసు (బట్టికిలుపుగుడు, నాలుగు నాలుగువర్గాంగులు) ఈత (నాలు, రెండువర్గాంగులు) సైకిలుత్రొక్కుట (స్లోసైకిలు) లాంగ్ జంపు, సమ్మెటవిసరుట, క్రికెట్ బాలువిసరుటలో పందెములుజరుగును. ఈక్రింద సూచింపబడ్డ విషయాల్లో ఒక విషయం పైన వక్తృత్వ పోటీపరీక్షయు జరుగును.

(1) భారతస్వాతంత్ర్య పోరాటంలో యువజనుల కర్తవ్యమేమి?

(2) ఆంధ్రరాష్ట్ర ప్రాప్తికి అవసరమయిన మార్గాలేమిటి?

(3) యుద్ధంవస్తే మనదేశం ఏం చేయాలి?

(4) గ్రామజన విద్యావ్యాపించడానికి మార్గాలేమిటి?

(5) గ్రామజనులయెడ కాంగ్రెసు కర్తవ్యమేమి.

పై పోటీపందెములలో విజయము గాంచువారికి ప్రథమ బహుమానములుగా వెండిపతకములున్నూ ప్రసిద్ధ గ్రంథరాజములున్నూ, ద్వితీయ బహుమానములుగా వస్తువులు వగైరాలున్నూ యీయబడును. పందెముల నిమిత్తం కరప్రత్రము, కర్తిసాము ప్రదర్శించబడును. దరఖాస్తు ననుసరించి చెడుగుడుకు రూపాయి. మిగిలినవాటికి నాలుగణాలు మాత్రమే. ఆటలలో పాల్గొను వారికి ఆయాఆటలున్న రోజుల్లో భోజనవసతి, లాడ్జింగు ఎప్పుడూ వుచితమే. యీ ఆటలలో కృష్ణా జిల్లాలోని 14-30 సంవత్సరముల మధ్యగల యువకులే పాల్గొన వచ్చును. దరఖాస్తులు అక్టోబరు 15 వ తేదీ లోగా కన్వీనరు, స్పోర్ట్సు కమిటీ జమా గొల్వేపల్లి (వయా పామర్రు) కృష్ణా అను అడ్రసుకు పంపవలెను. వివరములను తెలిసికొనగోరువారు పై అడ్రసుకు వ్రాసిన పడయగలరు. యీ ఒలెంపిక్ ప్రారంభోత్సవమును చేయుటకును, బహుమతుల నిచ్చుటకును సుప్రసిద్ధయువజన నాయకులు ఆహ్వానింపబడుచున్నారు. యీ ఒలెంపిక్ లో జిల్లాలోని యువజనులందరూ పాల్గొని జయప్రదం కావించవలసినదిగా ప్రార్థన.

రాజగోపాలరావు,
ప్రధాన కార్యదర్శి,
కృష్ణాజిల్లా యువజనసంఘం.

---

పాపం సారధి ఫిల్ముకంపెనీ వారి మాలపిల్లలో తిరువాన్కూరు సంస్థానాన్ని తెగ మెచ్చుకొన్నారు, హరిజనులకు దేవాలయ ప్రవేశమిచ్చి మానవత్వం చూపించారని. కాని ఆ ప్రతిష్ట కూడా పాపాన్ని అర్పించి అనవసరపు పార్థక పనులు చేస్తున్నారు సి. పి. గారూ!

మీరు తర్వాత పెద్దపులి పెట్టేరు. కాని ఇప్పటికైనా రాజమాత మహారాణి విన్నవారా!

అదే చూడవలసివుంటుంది.

— ఒక కాంగ్రెసువాదు.

# ఆయుర్వేద వైద్యం-
# కాంగ్రెసు మంత్రుల నిరాదరణ

—ఎ. యస్. ఆర్. శర్మ.

కాంగ్రెసు అధికారానికి వచ్చినప్పటికీ అన్ని రోగాలతోపాటు దేశీయ వైద్యానికికూడా యెంతో ప్రాధాన్యం వస్తుందని తలచియుంటిమి. మంత్రుల ఉపన్యాసాలలో ప్రోత్సహిస్తూవు చేశియుంగాకుండవు పలేదు. యితర దేశాలకు మన ధనం పోతున్నదని దేశీయ వస్త్రాలు, ఆహారపదార్థములు, యివి అన్నీ విదేశీ వస్తువులకు బదులుగా యిక్కడ దొరికే వస్తువులనే యుపయోగించాలని ప్రచారం చేస్తున్నారు. గ్రామ పునర్నిర్మాణ కార్యాలెన్నో చేస్తున్నారు. కాని ఆయుర్వేదం పట్లమాత్రం యేలాటి శ్రద్ధచూపడంలేదు. వుపన్యాస ధోరణిలో ఆయుర్వేద వైద్యం చాలాగొప్పదని, మన దేశకాలాలకు తగిన చికిత్సా విధానమనీ చెప్తారేగాని, దాని వృద్ధికొరకు మాత్రం ప్రోత్సాహంలేదు. అదుగకపోవడం అని చెపుతూ యెక్కువ కొలది ద్రవ్యాన్ని ఇంగ్లీషు వైద్యానికి దారపోస్తున్నారు.

ఆహార పదార్థాల మీద కొలది ద్రవ్యం పరిశీలనకు వెచ్చిస్తున్నారు. కాని ఆయుర్వేద విధానాలను పరిశీలించుటకు ఏవిధమైన ప్రయత్నించడంలేదు. కాయకల్ప చికిత్సను గురించి మదనమోహన మాలవ్యగారు యెంతో వ్రాసిన విషయం అందరికి తెలిసిన విషయమేకదా! ప్రశస్తమైన ఆయుర్వేద పండితుల సంఘం ఏర్పాటుచేసి వారిచేత అట్టి గొప్ప చికిత్సా విధానాన్ని యేల పరిశీలించరాదు? పరిశీలించదగినవి యెన్నోవున్నవి. అట్లు పరిశీలించక ఆయుర్వేదవిధానము నవీన పద్ధతులకు సరిరాదు అంటే ఏంప్రయోజనం? ఆయుర్వేద ఔషధాలు చాలావరకు సరిగ్గా తయారుచేయడంలేదు అలాంటివి పలుగుణమిస్తవి. పట్టణాల్లోవుండే లోపాలకి తత్వాన్ని నిందించడం సమంజసమేనా? జస్టిసు ప్రభుత్వం వుండగా సెంట్రలు డ్రగ్ స్టోర్సును పెట్టమని యుండియుక్త మెడికల్ స్కూల్ ప్రిన్సిపాలుగారు కోరగా ఆ గవర్నమెంటువారు అప్పటి జిల్లా బోర్డు ప్రెసిడెంట్ల అభిప్రాయాలను కోరగా నాగలదరు వాదన్నారట. వారిప్పుడు వచ్చినట్లు వారి పలుకుబడి వృద్ధిచేసుకొనుటకు యిస్తుండిన కన్సర్నట్టు వాళ్ళు వారు వదలుకొంటారా?

ఇప్పటి కాంగ్రెసు గవర్నమెంటుకూడ యీ విషయంలో అంతకన్నజాస్తి శ్రద్ధచూపడం లేదు. డాక్టరు రాజన్ గారుకూడా జిల్లాబోర్డు ప్రెసిడెంట్లు, సెంట్రలుడ్రగుస్టోర్సు పెట్టుటకు యిష్టపడడంలేదుఅని అసెంబ్లీలో సెలవిచ్చినారు. యెద్దుండీగా గంతపెట్టేది! యిప్పటికి యీసంవత్సరాన్నండీ కాంగ్రెసువారు చేసిన ఘనకార్యాలన్నీ ప్రజలకుఉడిగేనా? జిల్లాబోర్డుల్లోచేసే సంస్కరణాలంతా ప్రెసిడెంట్ల నడిగేనా చేస్తున్నది? కావునచే కస్తూరి చేయని కస్తూరి మాత్రలు తులము రు 0-4-0 కు, కొనుదప్పు చేయని శాలీకాదికూర్ణాన్ని కూడా సప్లయి చేస్తున్నారు. కంట్రాక్టరులు ఇట్టిఔషధాలను వాడే నా ఆయుర్వేదముల యెక్క ప్రాశస్త్యమును వెలిబుచ్చుట? నాటిరిచేయు డాక్టరులు గొప్ప ఔషధములు చేసుకొనుటకు పీలులేదు. కంట్రాక్టరులపైన ఆధారపడి యుండవలెనుకదా! కావున గవర్నమెంటువారు ఒకపరికో ధనశాలయును, సెంట్రలు డ్రగుస్టోర్సును స్థాపించుట మంచిది.

బొంబాయి ప్రభుత్వమువారు టపాకాయలను దీపావళి పండుగకు కాల్చినందున లక్షలకొలది ధనము మనదేశమునుండి పోవుచున్నదని శాసనములు చేయుచుండ విదేశీయ ఔషధములకు కోట్లకొలది ద్రవ్యము సెలవుచేయుట న్యాయమా?

కావున మంత్రులందరు ఆయుర్వేద వైద్యము అన్నిటికంటె శ్రేష్ఠమనీ, దానికితగిన ప్రోత్సాహం చేయాలనీ, వీలయినంతవరకు అందరు దేశీయ ఔషధాలనే వాడాలనీ, ప్రచారంచేసిన త్వరలోనే ఆయుర్వేదవైద్యము వున్నతదశకు రాగలదు.

జస్టిసుశేటు మంత్రి పానగల రాజాగారు చేసిన పునాదిమీద కాంగ్రెసుమంత్రులు మంటసౌధాన్ని కట్టెదరుగాక!

కాంగ్రెసు సంఘమైనా వైద్యానికి తగిన ప్రోత్సాహమిప్పించడం అవసరం. లేకపోతే కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలసిన వైద్యం శాపం యిడుతుందేమో!

## చవితితల్లి ప్రేమ

ప్రభుత్వంవారు గ్రామాల్లో ఆరోగ్య ప్రచారానికి డాక్టర్లకు ఒకనెల శిక్షణ యిచ్చి తర్ఫీయనుచేయదలచుకొన్నారు—

ఆయనకాళం రూరల్ డిస్పెన్సరీల్లో ఉండే అచ్చం ఇంగ్లీషు వైద్యం తెలిసిన యల్. యం. పి. డాక్టర్లకు మాత్రం ఇచ్చి- ఆయుర్వేదం, ఇంగ్లీషు రెండు వైద్యాలు తెలిసిన యల్. ఐ. యం. డాక్టర్లను బహిష్కరించారు—

మంత్రి డాక్టరు రాజన్ గారికి మన వైద్యమంటే ఎందుకీ చవితితల్లి ప్రేమ?

అదేమంత్రి మన ఆచంట లక్ష్మీపతి అయివుంటే? ఇప్పటికెప్పుడో హిమాచల శిఖరోన్నతాల కెక్కించేదిగ మనవైద్యం?

—అభిమాని.

# గాంధిజీ జయంతి.

—x—

భారతదేశ రాజకీయ అంతరిక్షానను హెూజ్జ్వలంగా ఒక వెలుగు వెలుగుతూంది. అది వెలుగుకాదు, జ్యోతి. ఆరని మారని అమరజ్యోతి.



భారతవ్యాదయాంత రాళంనుంచిపుటుకొచ్చిన స్వతంత్ర జ్యోతి దేశదాశ్యవిముక్తికి దారిచూపుతూన్న దివ్యజ్యోతి.

ఆజ్యోతిసమక్షాన యువతీయువకులు పీరపూజలు సల్పుచున్నారు. అంజలులర్పించుచున్నారు.

ఆజ్యోతిని ఆరాధించి ఎందరో తమ జీవనసుమాల్ని అర్పించిరి. ఇంకెందరో ఆరాధన భాగ్యానికి అర్హులు జాచుచున్నారు.

మరెందరో ఆజ్యోతికోసం తమజీవన సర్వస్వం త్యజించిన త్యాగపురుషులున్నారు.

అట్టి త్యాగ పురుషులవల్లనే అజ్యోతి దేదీప్యమానంగా వెల్గాంచుతూంది. ఆజ్యోతే కాంగ్రెసు. ఆత్యాగపురుషుల్లో మహాపురుషుడే మహాత్ముడు-

స్వతంత్ర పథానికి దారిచూపుతూ భారతదేశం అభ్యున్నత పథాల్లోకి మెట్టింపజేస్తూన్న పూజ్యుడు బాపుజీ ధర్మవీరుడు, అహింసాస్వరూపుడు.

దరిద్రనారాయణుడు. కాని మకుటంలేని భారత సార్వభౌముడు. సత్యపాలనమందు చెక్కుచెదరని ఉక్కుతునక.

అట్టి దివ్యపురుషుడు- సాటిలేనివ్యక్తి జయంతి మనపంచాంగంప్రకారం సెప్టెంబరు 21 తారీఖున ఇంగ్లీషు కాలెండరు ప్రకారం అక్టోబరు 2-వ తేదీన.

కనుక ఆ రెండు తేదీలమధ్యభాగాలు జాతీయ పర్వదినాలు.

ఆ మహత్తర తేదుల్లో గాంధిజీ జయంతిచేసి మహాత్మునికి వందనములు సమర్పించుకోజూతున్నాము.

ఇంతవరకు మన ప్రజలకోసం మహాత్మునికన్న ఎక్కువపాటుపడిన పడుతూన్నవారు లేరు. హిందూదేశం యింత వున్నతస్థితికి వచ్చుటకు-

ఇంత ఉచ్ఛన్నదశకు తెచ్చుటకు మహాత్ముడే కారకుడు కాబట్టి ఆనాడు గాంధిగారికి ప్రియమైన ఖద్దరును ధరించి హృదయంలోని సంతోషాన్ని వెలిబుచ్చాలి.

మనం గాంధి జయంతి అర్థాన్ని అంతర్యాన్ని అవగాహనం చేసుకొని గాంధి మహాత్ముని జయంతి జయప్రదంగా జరపాలి.

అందుకు మనకు ప్రతిఫలం?—

మహాత్ముడు సక్రమ సంస్థద్వారా మనకు గరపిన క్రమశిక్షణ-

నేర్పిన నీతిపాఠం-

సత్యపద్ధతి-

అహింసానిరతి-

అవగాహనంచేసి అలవర్చుకొని దారి తప్పకుండా మన దాస్య శృంఖలాలు విడిల్చి మన స్వతంత్ర గమ్యస్థానాన్ని చేరడం మన కర్తవ్యం.

—భగవాన్లు.

## సవరణ

తే 28—9—38 ది జమీన్ రైతు 16 వ పేజీలో "రైతువూరు సబ్ రిజిస్ట్రారును, బంట్రోతును డిస్మిసు చేయబడుట" అను హెడ్డింగుక్రింద ప్రకటింపబడిన వ్యాసంలో "తెలుకులమిల్లి నరసింహారావు" అనుపేరును "కల్లభకోట్ల నరసింహారావు" అని చదువుకొనవలెను.

సుంకర సూర్యనారాయణ,
కృ॥ జి॥ రై॥ సం॥ ప్ర॥ కార్యదర్శి.

కడపజిల్లా ద్వితీయ వ్యవసాయ పశుప్రదర్శనము ఈనెల 28 తేదినుండి అక్టోబరు 3 తేదివరకు కడపలో జరుగును-


బి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) ప్రొప్రైటరు:— జి. వి. రెడ్డి
గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా, వయా, తణుకు.

## అతివిచిత్ర కుష్ఠ నివారిణి (రిజిస్టర్డు)

అష్టాదశకుష్ఠు, బొల్లి, వివిధ చర్మవ్యాధులుగల నిరాశాపరులగు రోగులపాలిటి కల్పతరువు. లోకోపకారమునకై శ్రీభాస్కరానంద యోగివర్యునిచే ప్రసాదింపబడిన మహాయోగము. అనేకులు వాడి స్వస్థతనొంది ఆనందించుచున్నారు.

## సర్వసుఖరోగ నివారణి

ఎంత పురాతనమైన జీర్ణించి, ఎట్టి అపాయస్థితియందున్న సుఖరోగములకైనను 6 పూటలలో అద్భుతగుణము. పథ్యములేదు. వెలస్వల్పము. 40 దినములకు రు 4 లు మాత్రము-
వివరములకు వ్రాయుడు- కేటలాగు ఉచితము-

# గిరిగారితో - ఒక కూలివానిగోడు

—(o)—

## కూలన్నా చూపండి భూములన్నా యివ్వండి లేదా బాంబులతోనైనా చంపండి

గిరిగారి నెల్లూరు పర్యటనంలో 19 వ తేది గండవరం వెళ్లి కొడవలూరు రైల్వే స్టేషనులో బండి లేట యినందున కూర్చోనుండగా బెల్లంకొండ చినచెంచయ్యఅనే 50 సం॥ల పైబడ్డ వడ్డె, కొడవలూరు చెర్లో తాను సాగుచేసే భూమివిషయంలో డి. పి. డబ్లు. వారు ఆక్షేపించగా కలెక్టరుకు అర్జీ పెట్టుకుంటే విషయం తేలనందున ఆవిషయ సందర్భంగా గిరిగార్ని దర్శించి అరగంటసేపు కూలీలగోడు రెక్కా-ముక్కా ఆడకుండా ప్రాక్టికల్ గా పేదలకుండే అన్ని సమస్యలగూర్చి చెప్పుకున్నాడు. పేదల హృదయ వేదనంతా భగవంతుడు యితని ద్వారా చెప్పించాడన్నట్టు హృదయ విదారంగా వుండింది ఆదృశ్యం. మంత్రి ఢంగై పోయినాడు. రాజకీయ విజ్ఞాన పారంగతులు తేల్చలేక తంటాలు బడే విషయాలు-నివారణ మార్గాలు. మంత్రి కలెక్టరు వేసే ప్రతి ప్రశ్నకు అతికిన-నచ్చిన-తిరుగు ప్రశ్నలేని జవాబులు. ఆహా! నిజంగా పేదల హృదయం ఎంత కుమిలి పోతున్నదో? ఈ సంభాషణ దృశ్యం చూచినవారికె అర్థంగావాలె—

వడ్డెప్రశ్న :-కొడవలూరు చెరువులో సాగు చేసి యున్నందుకు డి. పి. డబ్ల్యువారి ఆక్షేపణ గలదు. శాఖలపై అధికారులు తనిఖీకి వస్తున్నారు. రాలేదు!

కలెక్టరు జవాబు :-ఈలాంటి స్వల్ప విషయాలు మంత్రుల వద్దకూ రావలెనా! నీవిషయం నాకు తెలుసు. చెరువుయొక్క వాటర్ (మినిమం-మాగ్జిమం) లెవల్సుకు సంబంధించిన భూములు వ్యవసాయమునకు లాహీకియైననూ చేయగూడదని చట్టముగలదు. అయితే నీచేసాగు చేయబడిన భూములు సదరు లెవల్సుకు లోబడి యున్నవిగాన పనికిరాదనిరి.

వడ్డె:- ఆకేభూములమీద జరిగిన రికార్డు ఖామందులవారివద్ద వున్నవి, చూచుకొన్న అంతా తేలిపోతుంది.

వాకేగాదు, మాకూలి జనానికంతా అన్నం లేక చచ్చిపోతున్నాం. 20 సం॥ల క్రిందటి మాదిరి వృత్తులలో పనులు దొరకడంలేదు మాకు సేద్యంతెలుసును గనుక భూమిగావుంటే (భూములను సాగుచేసుకొనుచున్నాము. ఆకాశంపైపుచూచి) అఆయ్యధర్మాన వాస్తవమునకులం పడ్డాయి. పైరలా పెరుగుచున్నవి. ఇక దివిన్యావారి ఆక్షేపణతప్పక వుంటుంది. నాదని యిట్లాస్తే డి పి డబ్ల్యు అంటిరి. అటులోతే ఫోరస్టటిరి. ఎట్లబ్రతికేది? చెప్పండి!

కలెక్టరు :-మీరెందరు?

వడ్డె :-వడ్డెపురాశే కూలీలమంతా ఒకటి. మావాళే! పైటూలసముదాయంలో పేమందరం ఒకచోట చేరుకొని వొండొరుల కష్టసుఖాలు చెప్పుకొనే ఆదారం ఎవ్వరికిగాని సరిపోయే అన్నం లేదు.

వాకుటుంబము ఒకటె యిక్కడ. చుట్టూ 50 యిండ్లోళ్ళమున్నామండీ!

కలెక్టరు :- నీకు పాలిటిక్సు (రాజకీయాలు) తెలుసునా?

వడ్డె :-మీకుత్రిక్కనవుండే (గా॥ గిరిగారిని చూపుచూ) ఆయన మాటంటే రైతు కూలోళ్ళంతా యింటారంటకే! వారికంతా పెద్దట! ఆశ్చర్యంతో వింటూన్న జనం పక్కన నవ్వారు ఇప్పుడేదో కొత్తఆట వచ్చిందటకే, దానిక్రింద పీకె (గా॥ గిరి) ఖాళోళ్ళమీద, కాంగ్రెసు మంత్రులై యున్నారట! (తిరుగనవ్వు)

(ఇంతవరకు సంభాషణ వినుచున్న గిరిగారికి కదలిక కలిగింది)

గిరి :-నీవు కంట్రాక్టులు చేయగలవా!

వడ్డె :-చేయలేమి! పనియివ్వాలి గానీ! పుట్లుపండించి కొట్లుకట్టుకొనే వారంతా మావద్దకు రానిస్తున్నారా! కొంత అనుభవము గలదు.

నవనాగరికతను నిరసించాడు!

స్వామీ! మాతో చెప్పుకోకపోతే రుట్లా! ఆలకించి యినుకోండి!

(ప్రశ్న :-నీపేరేమి! వడ్డె :-బెల్లంకొండ చినచెంచయ్య, కొడవలూరంటారు.)

మేం వడ్డెరాజులండీ! ఇప్పు డిక్కడికివచ్చి వడ్డెలమైపోయాం!

పూర్వం మాకు ఎదోపనులు విరివిగా దొరుకు చుండేవి. ఇంతెందుకు అన్నమో రామచంద్రా! అని అల్లాడిందిలేదు.

20 ఏండ్లక్రిందట యీ బస్సులు, రైసుమిల్లులు పెరుగలేదు (కరటాకులల్లాగ) హోటళ్ళు బండ్లుతోలుకొని జీవనంచేసేవారి వృత్తి పడిపోయింది. అందరు మరబియ్యం మరిగినందున బియ్యం దంపించుకొనేవారే లేరు. అంతా మిషన్ యంత్రాలే! యిందుచే మాకూలీలు పడిపోయినవి.

ఇక అనాధీన భూములను సాగుచేయుటలోనే యీమాదిరి ఆక్షేపణ. కట్టుకోటకుండా వున్నాము. మా భార్యబిడ్డ లేలాజీవించేది? మేంనిస్తు కట్టము అని చెప్పలేదుగా!

మీరు దుమ్ముల భూములను వొదలుకోమంటారా! ఈ బస్సులు, మోటార్లు, రైసుమిల్లులను నిలిపివేయండి. (అగర భూములపైనా యుక్కండి. లేనిచో బస్సులు వగైరాలపైనా లైసెన్సు యింతండి.) అప్పుడు మాకు కూలి దొరుకుతుంది బ్రతుకుతాం! ఈ రెండు చేయనిచో ఒక్క బాంబుకురుకుతో మమ్ములందరిని నిలబెట్టి కాల్చేయండి. ఈబాధ పడలేము.

(మంత్రులకే గాదు అక్కడ చేరిన జనానికి, "నిజంగా కూలీల కష్టములే మనకిరూపంగాల్చి మాట్లాడుచున్నదా", అని అనిపించెను.)

గిరి :-(ఆశ్చర్యముతో) చిల్లర కంట్రాక్టులు వగైరా సహాయములు చేయుటకు డిప్యూటీ రిజిస్ట్రారువారు నిన్ను త్వరలో చూచెదరనిరి కలెక్టరు వగైరాలమనొడా, శ్రద్ధతీసుకొనమనిరి.

(జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఇచ్చట నే వుండెను)

అంతట చిర్నవ్వుతూ వడ్డెకులవు వుప్పొంగెను.

—ఇంద్రగంటి.

---

# * బహిరంగ లేఖలు *

## బ్రహ్మచారి హిట్లరు!

బెర్లిన్ (జర్మని)

బలే హిట్లరుదయ్యా! నిజంగా బ్రహ్మచారి బ్రహ్మతేజో అన్నట్లు నీ బ్రహ్మచర్య వ్రతంలో తేజపుంజాలు జితేంద్రియత్వంలోని లోకములన్ని యుద్ధ గడియలోన బయించ వాడవు శాదన్ వాస్తవం శక్తివంతులకు తెరదిల్లుకున్నావు ఇంద్రియాతీత నిశ్చయుడవై తిరుగులేకపోయి నీవు నిండుట కట్టి సర్వాధికారివే అనుకున్నాను.

కాని నీవు సర్వాధికారివైనా మిగతా సర్వాధికారులవలె కాదు నీ శక్తి నిన్ను వదలదన్నట్లు నీవుసదా నిష్కామకర్మ నియంతవు చంఢశాసనుడవు రాజనీతి నిపుణలో బ్రిటీషు వాళ్లే గొప్పవాళ్లనుకున్నాను. వాళ్లకిలను తిన్నవాళవుగా వున్నావు. బ్రిటీషువాళ్లే కాక ఫ్రెంచివాళ్లనుకూడా భలేజన పల్టీకొట్టించగల తంత్రజ్ఞుడవు మా యుగంధరుడవంటి వాడవు చమత్కారములో జక్ సమస్యలో నీవుచేసిన సింహనాదముపాలం రవిఅస్తమించని అఖండ బ్రిటీషు సామ్రాజ్యానికి అధినేత మీరుముక్కలి ప్రధాని అయిన ఛాంబర్లేనుని టూర్ పుట్టించి తనంతటతానే నీదగ్గరకు రానిచ్చావు ఛాంబర్లేను తంపాతుపాత్ర పడువుప్రతిష్ట చంపుకుని మోకరిల్లి రాతికి జేవులాడితే సరేనన్నావు సంతోషంతో వచ్చి దారినిపట్టాడు. ప్రధాని అంతలో ఏశక్తి మునిగిపోయిందోనని ఒకయుద్ధగర్జన చేశావు. సనేమిరా అన్నట్టు. అంతటితో మళ్లీదిటను దద్దరిల్లి బెంగతో ప్రధాని మీదగ్గరకు ఎగిరివచ్చాడు బ్రతిమాలగా రాతిపడే సూచనలు కనిపించాయి. అంతటితో మళీవచ్చినముఖాన్ని పట్టాడుఛాంబర్లేను పాపం 70 సంవత్సరాల వృద్ధుడు. ఎప్పుడూ ఆకాశప్రయాణం ఎరుగని ప్రధానిని అలాకష్టపెట్టడం బాగుండలేదు.

కాని యింతకూ నీప్రభ వెలిగిపోతోంది నీదశబాగుంది. శుక్రుడు ఉచ్ఛస్థానంలో వున్నాడులే. జయం!

అయితే నీకున్న ప్రజలమీదభక్తి అపారమని తోస్తుంది ఎందుకంటే "మాజర్మనువాడు ఎక్కడున్నాసరే బాధపడుతూంటే వూరుకోము... వాడిమీద ఒకదెబ్బపడడానికి వీలులేదు" అని గర్జించావు బాగానేవుంది.

కాని...అక్కడ జక్ ప్రభుత్వం ఎంతమందిని మాజర్మనుల్ని వురికంబం ఎక్కిస్తే అన్ని జక్కులకాయలు ఎగురుతాయన్నావు బాబూ- ఆమాటల్లో జక్ లమీద ఆరని క్రోధాగ్ని వున్నట్టు విస్పష్టమవుతూంది-

ఇంతకూ ప్రపంచమహాయుద్ధం చేయవులోవుంది- ఇంత రణోత్సాహం చల్లబడుట అసంభవము- యూరపుగర్భంలో బడ రాజులను పుట్టించి- యుద్ధమనివార్యం అనడంలో అతిశయంలేదు-

కాని,

ఒక్క మాటతో ఒక వృద్ధ ఛాంబర్లేనుమామా! ఎందుకు శాంతి దూతలాగ శాంతి అంటూ కట్టుకొని ఏడుస్తావు- అంటే ఎంతో వుంది- అన్నిటికీ- అంతంకి అని అంటూను నేను-

"అగ్నిధ రాట్కా"

## బ్రిటీషుప్రధాని ఛాంబర్లేను!

డౌనింగ్ వీధి (లండన్)

మిమ్మల్ని తలుచుకుంటే నాకు జాలివేస్తుంది- పాపం 70 ఏండ్ల వృద్ధు- ఆవృద్ధాప్యంలో రాజకార్య భారం తలపైవేసుకొని హిట్లరు దగ్గరకి శాంతికంటూ పరుగెత్తడం పాపం-

అంతకష్టపడి పనిచేసినా- హిట్లరు నిన్ను ముప్పతిప్పలుపెట్టి నూరు సమస్యలెన్నో తాగించినా మీబ్రిటీషు ప్రజలు ఆరుగురిలో 10 తలలుండి "ఛాంబర్లేను మస్టగో" అని అరవడం కృతజ్ఞత సూచకం కాదు-

ప్రపంచ శాంతికంటూ తోపల మీసామ్రాజ్య రక్షణకు అంటుకుంటూ జక్ ప్రభుత్వం హిట్లరు నాజీదౌర్జన్యానికి బలి కావడం నీకు యిష్టమని తేల్చావు

ఇలాగ ఎన్నిదేశాలు సామ్రాజ్య కాంక్షకు ప్రపంచ శాంతిపేరట ఆహుతిచేస్తావు? ప్రజా సంస్థలు నాశనంచేస్తావు-

ఫాసిస్టు ఇటలీకి ఇది మోపెయాక- విద్రోహులకు ఇటలీజర్మనీకి స్పెయినును- చీనాను జపానుకు జకోస్లోవేకియాను- జర్మనీకి పంపకం చేయడంలో నీవుద్దేశమేమిటి?

మీసామ్రాజ్యం సుస్థిరంగా వుంటుందనా?

నిజంగా మీసామ్రాజ్యాన్ని, మీ అఖండ బ్రిటీషు సామ్రాజ్యాన్ని సుస్థిరంగా స్వతంత్రాలు వెలిగించగలిగి ప్రపంచశాంతిని కాపాడితే నీపేరు అఖిలప్రపంచంలో సువర్ణాక్షరాలతో లిఖింపబడి ప్రజ్వరిల్లుచుండును.

బ్యోతిర్మయ ఆకాశపథంలో ఒక దివ్యతారగా శాంతిదూతల్లో విహరిస్తావు అటావు నిజం.

కాని నీచుట్టూ క్రమ్ముకొనివున్న యుద్ధ మేఘాలు వర్షించవేం అపనంప్రకృతికి నిలపడం తప్పమాట అని తెలుసుకొని యిప్పటికైనా మీడిప్లమేటిక్ శాంతి కొంచెకోండి-అవంతి వైభవ-సభకర్త వదులుకొని వాస్తవిక జీవితంలోని శాంతిఛాయల్ని తెలుసుకోండి మీపరిపాలన శాంతికరంగా చేసికోవద్దని కోరుతాను.

ఇంతే

— కామ్రేడ్

---

పంజాబులో మద్యపాన నిషేధము.

1939 ఏప్రిలు నెలనుండి మద్యపాన నిషేధం అమలు పరచబడును.

---

# రైతులోకం

## అఖిలభారత రైతు సంఘసభ

అఖిలభారత రైతు కమిటీ ఢిల్లీలో శ్రీ స్వామి సహజానంద సరస్వతిగారి అధ్యక్షతన జరిగి క్రింది తీర్మానములు గావింపబడెను.

(1) హైదరాబాదు, తిరువాన్కూరు, కాశ్మీరు, మైసూరు, పాటియాలా, డెంకనాలు, సంస్థానములలో ప్రభుత్వంవారు రైతులపైన, కార్మికులపైన, కాల్పులు జరుపుటను నిరసించిరి.

(2) పంజాబులో చేయబడిన 4 బిల్లులను ఆమోదించుచు, లాండ్ ఏలినేషను ఆక్టును శాసనముద్వారా వ్యవసాయదారులుగా అంగీకరింపబడిన వారందరికి వర్తింపచేయవలెననియు, చిన్న భూస్వాముల ఋణములను ఆపుచేయవలెననియు, భూమి లేని బీదల వ్యవసాయ లాభముల పై పన్ను విధింపవలెననియు, తీర్మానించిరి.

(3) ఫారెస్టు శాసనమును రాష్ట్రీయ ప్రభుత్వములు మార్చనందుకు అసంతృప్తి వెల్లడించిరి. పుల్లరిని రద్దు చేయవలెననియు, ఫారెస్టులో గ్రామములకు ఇదివరకుండిన హక్కులను పునరుద్ధరింపవలెననియు, బలవంతపు చాకిరీని రద్దుపరచవలెననియు, కోరిరి.

(4) రాష్ట్రీయ ప్రభుత్వములవారు, రైతుల కోర్కెలయెడల చూపుచున్న ఉదాసీన భావమును నిరసించిరి. కాంగ్రెసు ప్రభుత్వములవారు రైతుల సమస్యలను శ్రద్ధవహించి అవసర శాసనములను చేయవలెననియు, రైతులకు చేసిన వాగ్దానములను చెల్లించవలెననియు కోరిరి.

## మునగాల జమీను రైతుల సభ.

21-9-38 తేదిన మునగాలలో శ్రీయుత నందూరి ప్రసాదరావుగారి అధ్యక్షతక్రింద మునగాల జమీను రైతుసంఘం సాధారణసభ జరుపబడి క్రింది తీర్మానాలు గావింపబడెను.

1. మునగాల జమీను రైతుసంఘము, కృష్ణ జిల్లా రైతుసంఘమునకు అనుబంధ సంఘముగా వుండవలెను.

2. జమీను రైతులు చెల్లించవలసిన శిస్తులు పంట పలసాయము చేతికివచ్చు తరుణములో అమ్మకం చేసుకొని చెల్లించ వీలగునట్లు జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, నాల్గు సమాన వాయిదాలుగ వసూలు చేయుచున్నట్లు యీ లోగా రైతుల యొక్క అమరకం లెక్కలున్న, శిస్తు జాబితా లున్న జమీను అన్ని గ్రామముల తాలూకా జమీను రైతుసంఘ అధ్యక్షులగు శ్రీ ఎల్లపాటి వెంకటరామ నర్సయ్యగారికి వెంటనే వప్పచెప్పవలెనని జమీందారుగారిని కోరిరి.

3. రైతుల తాలూకు తాటి, ఈత చెట్లను, రైతు అనుమతి లేకుండా గీసికొను వీలుండదని కల్లు దుకాణదారులకు, అట్టి చెట్లను, మార్కింగు చేయునపుడు అబ్కారి డిపార్టుమెంటు వారిని కోరవలెనని.

## మదనపల్లి

## ఇరిగేషను సమావేశము

ఈ 19 వ మదనపల్లి తాలూకా రైతుల ఇరిగేషను సమావేశం జరిగెను. సబ్ కలెక్టరు రైతుల కష్టాలను శ్రద్ధగా విని చెరువులకు, కాలువలకు జరిగవలసిన రిపేర్లను కాంక్షమిచ్చెను. రైతు సంఘం తరపున శ్రీయుత వల్లభరావు, నరసింహారెడ్డి, వి. వి. శర్మ, రామిరెడ్డి, సాల్మన్ గారలు ... రైతుల పక్షాన ఒక అర్జీని దాఖలు చేశారు.

## దివి తాలూకా

మూడురోజులనుండి కురియుచున్న వర్షమువల్ల మెట్టపైర్లు మొక్కజొన్న, గోదమజొన్న, సజ్జ, కొర్ర, జొన్న మొదలైన యావత్తు పైర్లును పాడైపోయినవి. అధవా కొన్ని చోట్ల సజ్జ పండినను దుబ్బుకొనుటకు ప్రతిబంధకమేర్పడెను. కొందరు మాగాని వూడ్చినారు. మాగాని కొత్తపాగులు అనుకూలించని, దాలిపంటి బలము లేకపోవుటవల్లను మాగాని కూడా బాగుగా లేదు. పైగా మూడుమాసముల పంట యొక్క దిగుబడి 1 కి రు 25 లు సవరగా ఉన్నది. ఈసంవత్సరము దివి తాలూకా మెట్టరైతులకు తీరని నష్టము కలుగుచున్నది.

వీరికి మెట్టశిస్తు రెమిషను యివ్వవలెను. వర్షాలవల్ల మారీలు; చెర్వులు, కాల్వలు యేకమయినవి. గ్రామాలలో నీళ్ళు ప్రవహించుచున్నవి. కొన్ని గ్రామాలకు వెళ్లుట కూడా చాలా కష్టంగా వున్నది. ప్రజలు తినుటకును, పశువులు తినుటకును పరప్రాంతములనుండి తెచ్చుకోవలసిన పరిస్థితులు యేర్పడినవి.

## వినుకొండ

ఈతాలూకాలో అడవులలో యేరుకు కట్టెలు కొట్టి మోపులు తెచ్చుకొని జీవించు బీద కూలీలను ఫారెస్టు ... చాయితీలో నివని రెవిన్యూ జవానులును, ఫారెస్టు జవానులును పట్టుకొని కేసులు పెట్టి బాధించుచున్నారనియు సదరు కష్టములను కాంగ్రెసు ప్రభుత్వమువారికి తెలియజేసి నివారించవలెనని తాలూకా కాంగ్రెసు కమిటీవారికి తెలుపుకొనబడెను.

## నంద్యాల

ఆళ్లగడ్డ ప్రాంతములందు యీనెల 10 వ తేదీ మొదలు 19 తేది వరకు 7-45 అంగుళములు వర్షము కురిసెను. అతివృష్టివలన బాగుగా ఎక్కువచ్చుచున్న పైర్లన్నిటికి దెబ్బతగిలెను.

## గుడివాడ తా॥ రైతు సంఘం

తాలూకా రైతుసంఘ కార్యస్థానం 21-9-38 తేది నుండి కవుతవరం మార్చబడినది. కురుమద్దాలి గ్రామ రైతుసంఘం, లోగడ అప్పరు గుడివాడ ఓవర్‌సియరుగానున్న పుల్లాభట్ల సుబ్బయ్యగారి మీద పెట్టిన లంచగొండితనం కేసులో 18-9-38 తేదీన ప్రెసిడెంటు, సెక్రటరీల సాక్ష్యాలను పామర్రులో యెగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి యెదుట తీసుకొనిరి. మిగతా సాక్ష్యమునకు 9-10-38 తేదీకి వాయిదా వేసిరి. సదరు కేసులో సాక్ష్యం యివ్వదలచుకున్నవారున్నూ, ఆకేసుకు సంబంధించిన రికార్డులు వున్నవారున్నూ యీనెల ఆఖరులోగా కురుమద్దాలి గ్రామ ఆఫీసుకు తెలియపర్చవలెనని గుడివాడ తాలూకా రైతు సంఘ కార్యదర్శి ప్రకటించుచున్నారు.

## పంజాబు కిసానుల సభ

పై సభలో సెనిక ... బిల్లు నిరసించిరి ... పై భూమిశిస్తును నిర్ణయించవలెనని కోరిరి.

### చినగంజాం రైతుసంఘం.

బాపట్ల తాలూకా చినగంజాం గ్రామ రైతు సంఘసభ్యులు కె. రాధాకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకొనెను. మొత్తం 18 మంది మెంబర్లుగా చినగంజాం రైతుసంఘం శాఖకు ఎన్నుకొనబడిరి.

## ఇందూరు సంస్థానం.

సెప్టెంబరు 4, 18 తేదులలో సభలు ఏర్పాటుచేయ ప్రయత్నించిన కన్హయలాల్ వైద్యాగారు, మరిద్దరును ఇందూరునుండి వెడలగొట్టబడి పోలీసు లారీలో కాండ్వాకు తీసికొని పోబడెను. అఖిల భారత సంస్థాన ప్రజాసభా కార్యదర్శియు ఇందూరు సంస్థాన ప్రజామండలి కార్యదర్శియు నగు కృష్ణకాంతవ్యాస్ గారు ఐ. పి. సి. 353, 448 సెక్షనుల క్రింద ప్రాసిక్యూట్ చేయబడిరి. హియరింగు యీనెల 27 వ తేది వాయిదా వేయబడియున్నది.

## రాజకోట సంస్థానం

రాజకోట సంస్థానంలో రాజకోప్రీహ కరమగు ప్రచారము జరుగుచున్నదనియు, ప్రజాకాంతికిని ముఖ్యంగా రైతులకు అనర్థదాయకమగు చర్యలు సాగింపబడుచున్నవనియు, ఆచర్యలను అణచుటకు దివానుకు సంపూర్ణ అధికారము లొసంగబడెను. ఇట్టి ప్రచారమునకు శిక్షలు ఒసంగబడుచున్నవి.

## ఢెంకనేలు సంస్థానం

ప్రజామండలి అక్రమ సంఘముగా ప్రకటింపబడినది. ఈ అధ్యక్షుడు అరెస్టుచేయబడెను. క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు అమలుపరచబడినది. టాల్ చెరులో చాలామంది అరెస్టు చేయబడిరి.

### ప్రజలు సంస్థానమును విడుచుట

ప్రజామండలివారి సలహాపై ప్రజలు సంస్థానమును వదలి వెళ్లుచున్నట్లును, సంస్థానమునందలి సబ్ డివిజనులు నిర్మానుష్యముగా వున్నట్లును తెలియుచున్నది.

## సరిహద్దు రాష్ట్రంలో సత్యాగ్రహం

ఈ రాష్ట్రంలో శేరీపన్నుల చట్టమొకటి అమలులోనున్నది. దానిని రద్దుచేయవలెనని కోరుచు అసెంబ్లీసభలో ఒకబిల్లు ఆమోదింపబడెను. కాని గవర్నరు దానికి అంగీకరించలేదు. ఈచట్టాన్ని మరల అసెంబ్లీవారు పరిశీలించవలెననీ ఉత్తర్వు చేసెను.

ఈ పన్నుల చట్టము విషయమున గవర్నరు ప్రతిఘటించుచున్నందున ప్రజలు సత్యాగ్రహం చేయదలంచిరి. కాని మహాత్ముడు వచ్చువరకును సత్యాగ్రహమును ప్రారంభించ వద్దని కోరుటచే జిల్లా కాంగ్రెసు కమిటీ కోరినందున ప్రస్తుతం సత్యాగ్రహం ఆపబడినది.

## తిరువాన్కూరులో సత్యాగ్రహం

తిరువాన్కూరులో సత్యాగ్రహం జరుపుటకు మధురనుండి ఒకజట్టు బయలుదేరెను.

### రామచంద్రపురం తాలూకా వ్యవసాయకూలీ మహాసభ.

అక్టోబరు 8 వ తేదీన కపిలేశ్వరపురం గ్రామ పంచాయితీకోర్టు బిల్డింగుకడ్డ తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయకూలీసంఘ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ పెద్దింటి మహాలక్ష్మిగారి అధ్యక్షతక్రింద మహాసభ జరుగును.

## పంజాబు బిల్లులకు అసమ్మతి

కాంబెల్పూరు జిల్లా కాంగ్రెసు యాజమాన్యమున జరిగిన సభలో వ్యవసాయ బిల్లులు తీవ్రంగా విమర్శింపబడ్డాయి. ఈ భూమ్యాగ చట్టం మారనిదీ, ప్రభుత్వవ్యయం తగ్గనిది శిస్తులుంగా భూమిశిస్తు తగ్గనిదీ అంగీకరించినా ప్రయోజనం లేదనిరి.

ఈబిల్లులవలన పెద్ద జమీందార్లకుతప్ప ఇతర వ్యవసాయదారులకు ఏలాటి లాభంకలగటం లేదనిరి. డిఫెన్సు బిల్లు పరరాజ్యానికి తోడ్పడే బిల్లు అని నిరసించిరి.

లాహోరులో ముకుందలాల్ పూరి యం. యల్. ఏ., గారధ్యక్షతన జరిగిన సభకు 6000 మంది వచ్చిరి.

ఈబిల్లులు వర్గ కలహములను పెంపొందించు నవియనియు, యిటువంటి కృత్రిమ భేదములు పోజాడుటకు సభవారు పోరాడెదరనియు తెలిపిరి.

బిల్లులపట్ల వ్యతిరేక ఆందోళన చేయుటకు పంజాబు హిందూ అగ్రికల్చరిస్టుల అసోసియేషను అను సంఘమేర్పడినది. నేషనల్ ప్రోగ్రెసివ్ పార్టీ సభ్యుల యిండ్లకు పికెటింగు చేయుటకు యీ సంఘమువారు యేర్పాట్లు చేయుచున్నారు.

## బొంబాయి టెనెన్సీబిల్లు

బొంబాయి అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారు సమావేశమై టెనెన్సీబిల్లును గూర్చి చర్చించిరి. బిల్లులో కొన్ని సవరణలు గావించవలెనని మంత్రివర్గమును కోరుటకు తీర్మానించిరి. ఆ సవరణలేవనగా (1) 100 ఎకరముల వద్దకు సంబంధించిన క్లాజు (2) రైత్వారీ భూములక్రింద కవులుదార్లకు స్థిరత్వము కల్పించుట (3) 10 సంవత్సరములవరకు కవులుకిచ్చి ప్రతి 10 సంవత్సరములకు కవులు మరల వ్రాయుట.

## బళ్లారి జిల్లాలో కలవు పనులు ఎత్తివేయుట

వర్షము కురిసినందున వరికాటుట, మొంగారి పైరుకు కలుపుతీయుట జరుగుచున్నది. గొంగరి పురుగులచీడ ఆదవాని, కుడ్లిగి తాలూకాలలో ఇంకవున్నది.

పత్తికడ్డి అన్ని తాలూకాలలో లభించుచున్నది.

ఈనెలాఖరులోగా ఆదవాని ప్రాంతములలో నుండెడి కరువుపనివారల మకాముల నెత్తివేయుటకు వుత్తర్వులియ్యబడవలెనని రెవిన్యూ బోర్డువారికి జిల్లాకలెక్టరు వ్రాసిరని తెలియుచున్నది.

### దివితాలూకా రైతు సంఘం.

18 తేదీ చల్లపల్లి రహదారీబంగళాలో సమావేశమయి దిగువ తీర్మానములను ఏకగ్రీవంగా ఆమోదించిరి.

(1) మంగళాపురం అడవి ఆక్రమణ గురించి తగుచర్య తీసుకొనుటకు 1. కాకర్ల చంద్రశేఖరరావు, 2. కావూరి కోదండరామయ్య, 3. గుత్తికొండ కోదండరామయ్య, 4. గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, 5. గొర్రెపాటి రాజేశ్వరరావుగారలుగల ఒక ఉపసంఘం నిర్మింపబడెను.

(2) చల్లపల్లి జమీందారుగారు క్రొత్తపాగులపై అదనపు శిస్తువేయుట చట్టవిరుద్ధమనిన్ని, అన్యాయమనిన్ని, అందువలన ప్రతిగ్రామములోను సభలుజరిపి అదనపు శిస్తు యియ్యవలదని రైతులలో తీవ్రప్రచారం సాగించవలెననిరి.

(3) ముసునూరుపల్లి పైసబ్దమయిన గ్రామాదులలో విచారణకేసి, ఆయా గ్రామాలకు శిస్తు రెమిషను కలెక్టరుగారిని జమీందారుగారిని కోరుటకు పై ఉపసంఘమువారిని నియమించిరి.

(4) రైతులను విరివిగా కాంగ్రెసుసభ్యులుగ చేరవలెననిరి.

# జకోస్లొవేకియా గురించి - - హిట్లరు తుదిగర్జన

" జకోస్లొవేకియాలోని జర్మను రాజ్యభాగాన్ని జర్మనీకి అక్టోబరు 1-వ తేదిలోపుగ ఇచ్చి వేయవలెను. ఏమయినను సరే నేనీ కోరికను విడువను "

ఫిబ్రవరి 22 వ తేదీన నేను మొట్టమొదట ఒక ముఖ్యమైన కోరికను కోరాను. అప్పుడు ఒక రాజకీయవేత్త (డాక్టరు) షూస్నీగ్ గారు నా కోరికను సరిగా అర్థంచేసుకొనలేక పోయ్యాడు. అందుచేత అతనిని తన పనిలోనుంచి తీసివేశాను అప్పుడు నేను నా కోరికను విడువలేదు. నా వాగ్దానాన్ని చెల్లించుకొంటిని.

రెండవసారి నొరెంబర్గులో మాట్లాడాను. ఈ శక్తులన్నీ మాట్లాడుతున్నాను. నా మాటలు ఒక ప్రత్యేకవ్యక్తియొక్క మాటలు కావనీ, జర్మనుజాతి అంతాఇప్పుడు నా ద్వారా మాట్లాడుచున్నదని ప్రపంచం తెలుసుకోవాలి.

జర్మనీయొక్క విదేశవిధానం సామాన్యమైనది కాదు అది ప్రపంచాని కంతటికీ ఆదర్శ ప్రాయంగా ఉండదగిన ఒకక్రొత్త సిద్ధాంతము. ఇతర దేశాలను, జాతులను అణగద్రొక్కాలనే ఉద్దేశం మా కెప్పుడూలేదు. మాకుతోచినట్లు మేము సుఖంగా ఉండాలనే మాకోరిక.

## జర్మనీ శాంతి ప్రయత్నాలు

శాంతిపట్ల జర్మనీకిగల అభిమానాన్ని ప్రపంచానికి తెలియ చేయాలని ఎందరో ఎన్నెన్నోసూచనలు చేశాను. ఆయుధాలు వదలుకో మన్నారు. తక్కినదేశాలుకూడా ఈసూచనను అనుసరిస్తే మేముకూడా దీనికిసిద్ధమే. ఏ దేశమైనా 2 లక్షల మందికన్నా ఎక్కువ సైనికులను ఉంచుకొనకూడదని జర్మనీ సూచించింది. పెద్దపెద్ద ఫిరంగులను బాంబులువేసే విమానాలను, విషవాయువులను టాంకులను పూర్తిగా విసర్జించాలని జర్మనీ సూచించింది. కాని ఇతరులు ఈసూచనలను బుట్టదాఖలా చేశారు.

ఇంక ఊరకుంటే లాభంలేదని జర్మనీ బలవంతం కావాలని నేనాజ్ఞాపించాను. ప్రపంచంలో ఎక్కడా జరుగనంతటి ఆయుధసేకరణ జర్మనీలో జరిగింది. గడచిన నాలుగు సంవత్సరాల్లో వందల కోలది కోట్లధనమును ఆయుధసేకరణకోసం ఖర్చు పెట్టాను.

మార్షల్ గోరింగుగారు నా ఉత్తరువు ప్రకారం సాటిలేని విమాన దళాలను తయారుచేశారు, టాంకులుకూడా సాటిలేనివే.

ఒక వైపుసాటిలేని ఆయుధబలాన్ని కూడ కట్టుకుంటూ మరొకవైపు జర్మనీవారు చక్కని శాంతివిధానాన్ని అవలంబించినట్టువచ్చారు. జర్మనీ పోలెండు సమస్య చాలచిక్కులు కలిగించింది ఇతర దేశాల్లో వున్న ప్రజా ప్రభుత్వం పోలెండులో లేనిమాట నిజమే.

" శాంతి, శాంతి " అని శ్రీరంగనీతులు చెబుతూ వున్న ప్రజాప్రభుత్వాలే ఎంతనీచాని కయినా ఒడికట్టుకొని వివిధ దేశాలను యుద్ధానికి ఉసిగొల్పుతుంటాయి.

జర్మనీకి పోలెండుకు సంధివల్ల సుస్థిరమైన శాంతియేర్పడిందని నానమ్మకము. పోలెండుకీసముద్రతీరానికి పోవడానికి దారికావాలి. ఈ ఒడంబడికవల్ల పోలెండుకి ఈదారి దొరికింది నానాజాతి సమితి తెలివితక్కువగా చెప్పే కల్లబొల్లి కబుర్లకన్నా ఈఒడంబడిక ఎంతో ఉత్తమమైనది.

## బ్రిటను కర్తవ్యము

నేను ఇంగ్లండుకు కూడా సహాయం చేశాను. నావికాసంధి పరిమితికన్నా ఎక్కువ యుద్ధనావలను నిర్మించకూడదని నిశ్చయించాను. దీనివల్ల ఇంగ్లండు హాయిగా నిర్భయంగా ఉండగలదు కాని ఒకవిషయం మరచిపోకూడదు. ఒకదేశం ఎక్కువ యుద్ధనావలను కట్టుకోవడం మానుకుంటే మరొకదేశం, నాయిష్టం వచ్చినప్పుడు నేను యుద్ధం చేస్తాను అని అనకూడదు ఇది మంచిపని కాదు. ఇంగ్లాండు దేశంలో నిజంగా కోరువారిదే పైచేయి అవుతుందని నాఆశ.

జకోస్లొవేకియాలోని జర్మను రాజ్యభాగాన్ని జర్మనీకి ఇచ్చివేయాలని నేను కోరాను. ఏమయినను సరే నేనీకోరికను విడచిపెట్టను. నేను యూరపులో ఏదేశభాగాన్నయినా కోరడానికి ఇది ఆఖరుసారి

జకోస్లొవేకియాలోని జక్కుస్లొవేక్, హంగరీ పోలండు జాతులవారిపట్ల నాకు అనుతాపం లేకపోలేదు. కాని నాకుముఖ్యమైనది అక్కడి జర్మనులసంగతియే. వారిని గురించే నేను మాట్లాడుతున్నాను.

## జర్మనీ కోరిక

పరిస్థితులన్నిటినీ ఛేంబర్లేను గారికి చక్కగా విశదపరచాను. జర్మనీ మరి ఓపిక పట్టి యూరుకొనజాలదని వారితో చెప్పాను. నా కడపటి కోరికలను తెలుపుతూ బ్రిటిషువారి కోరిక మెమోరాండము ఇచ్చాను. డాక్టరు బీనస్సుగారు మొదట ఒప్పుకొనిన సూచనలకన్నా అందులో ఎక్కువ ఏమీలేదు జకోస్లొవేకియాలోని జర్మనులు జర్మనీలోనికి పోవాలని కోరితే వారికి తక్షణమే అనుమతిని ఇవ్వాలని చెప్పాను.

ఈ జర్మనులు నివసించు ప్రదేశాన్ని అక్టోబరు 1-వ తేదీ నాటికి జర్మనీకి ఇచ్చివేయాలి.

## జర్మనీ - ఇటలీ

ఇటలీ - జర్మనీ సంబంధం సంగతి వేరే చెప్పనక్కరలేదు. దేశాలు రెండు అయినా హృదయం మాత్రం ఒక్కటే. ఇటలీ జర్మనీలకున్న సమస్యను నేను తొలగించాను.

ప్రపంచంలో ఒకే వ్యక్తినన్ను సరిగ్గా అర్థం చేసుకున్నాడు. వారు ముసోలిని. వారు మనకు చేసిన గొప్పమేలును మనము ఎన్నటికిని మరచిపోలేము. అవసరం వచ్చినప్పుడు జర్మనుజాతి అంతటికీ నాయకత్వం వహించి నేను వారికి సహాయం చేస్తాను. అప్పుడు జర్మనీ ఇటలీలు ఒకరి నొకరు రక్షించుకొనగలరు.

## బీనస్సు యుగంధరుడు

మొన్నటి మే ఎన్నికలలో జకో అధ్యక్షుడు బీనస్సు అనసీలతో మురేటను పాల్గొన్నారు ప్రకటించారు. మొదటనుండి బీనస్సుగారు ఈ కథను ఒక అబద్ధంతో ప్రారంభించారు ప్రపంచ యుద్ధం తర్వాత మధ్య యూరోపు ముక్కలు అయిపోతున్న రోజుల్లో జకోస్లొవేకియా జాతి అనే ఒకజాతి ఉన్నదని వీరు వర్సేయిల్సులో ఒక అబద్ధం కల్పించారు. జకోస్లొవేకియాను స్విట్జర్లాండు పద్ధతి ననుసరించి జిల్లాలు జిల్లాలుగా విడదీస్తానని అప్పుడు వీరు చెప్పారు కాని అటువంటిది ఏమీ జరుగలేదు. కాని జకోస్లొవేకియాలోని జర్మనులను నాశనమార్పడం ప్రారంభించారు అక్కడి ఆకలిబాధలు పడలేక అరు లక్షలమంది జర్మనులు పారిపోయివచ్చారు. జర్మను జాతిని రూపుమాపడానికి బీనస్సు దీక్షవహించారు దానికి తోడు మధ్య యూరపులో ప్రచారం చేయడానికి కమ్యూనిస్టులు జకోస్లొవేకియాను కేంద్రస్థానంగా ఏర్పరచుకొన్నారు.

దేశద్రోహాకరములైన ఈపవ్యాపాలిచ్చి వందకు జర్మనీడాక్టరు హాస్లీగ్‌ను అరెస్టుచేస్తే బ్రిటను పట్టరాని కోపం వచ్చిందట. కాని డాక్టరు బీనస్సుగారు లక్షలకొలది సైనికాటీలను అణగద్రొక్కి, నానాహింసల పాలుచేస్తుంటే, ఎవరూ ఏమీ అనరు.

## జర్మనీ- ఫ్రాన్సు

ఫ్రాన్సు జర్మనీలు రెండు గొప్ప రాజ్యాలు చక్కగా బ్రతికి గొప్పగొప్పపనులు చేయాలని రెండూ కలసిమెలసి ఉన్నట్లయితే ఎంత గొప్ప పనులైనా చేయగలవు.

అల్సాస్, లోరైన్ రాష్ట్రాలు 40 సంవత్సరాలపాటు జర్మనీ చేతిక్రింద ఉంటే వానిలోని ఒక కోటి ఫ్రెంచి వారినిగురించి ఫ్రాన్సు ఎంతో ఆందోళన చేసింది.

అలాగే మా పదిలక్షలమంది జర్మనుల కోసం మేమూ చేయవలసినది చేస్తాము.

---

# ఇది విన్నారా?

ఈనెల తే 20 దిన సోమవారం $4\frac{1}{2}$ గంటలకు ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో ఒరియా అధ్యాపకులైన మధుసూధన పడంగీవారు వాల్తేరు అప్లాండులలోని సముద్రతీరముమీద నడుచుచుండగా ఒక పోలీసు కానిస్టేబిలువచ్చి ఆప్రాంతంలో అసుయాన యూరోపియనులు స్నానాలుచేస్తారు కాబట్టి ఆవైపువెళ్ళకూడదని అటకాయించాడు. నీ కెవరిచ్చారు. యీఅధికారం అని అడిగితే జిల్లా సూపరింటెండెంటుకు చెప్పుకోమన్నాడట.

కాంగ్రెసు మంత్రాంగం యేర్పడిన ప్రదేశాల్లో కూడ యీలాటి రంగుభేదాలు పాటించడం అవమానకరం.

---

### వావిళ్ల వారికి సన్మానము.

చిరకాలంగా భాషాసేవ చేయుచున్న వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారిని కడపలో శేషాద్రి శర్మగారు మొదలైన ప్రముఖులు అక్టోబరు మొదటి వారంలో సన్మానించుటకు యేర్పాట్లు గావించుచున్నారు.

## అఖిల భా[రత] కాంగ్రెసు తీర్మా[నాలు]

ఫెడరేషన్.

ఫెడరేషన్ విషయంలో కా[...]
లలో ఏలాటి భేదాభిప్రాయా[...]
రుఃస్సులన్నీ ఏకంగా ఉన్నవి గ[...]
యంలో బ్రిటీషువారి తంత్రాంగం
ఫెడరేషనును ప్రవేశపెట్టడం అలస్య
ప్రతిఘటనం సడ్డుకొని వారు దానిని
రని గాని, ఇతర ఏ ఎత్తుల ఏది వదిలి[...]
ఇంగ్లాండు తలంచుట పొరపాటు.

యుద్ధం.

యూరోపులో యుద్ధం వచ్చి[...]
పురాలో యుద్ధం గురించిన్నీ వి[...]
హారాల గురించిన్నీ జేసిన తీర్మా[...]
తగినట్లుగా వర్కింగుకమిటీ వ్యవ[...]
దని అధికారమిచ్చిరి.

హిందీ ఉరుదు

ఇండియా అంతటికి ఒక్క[...]
చాలముఖ్యం కాబట్టిన్నీ, హిందీ
దాలకు వివాదంక్రింద సంక్రమించింది
కాంగ్రెసు విధానం ఎవ్వరూ భ్రాంతి
దిండినట్లుగా కఃబపటంలేదు. కాబట్టి
కమిటీవారు కాంగ్రెసు హిందూస్థా[నీ]
సమర్థిస్తున్నట్లు తెలియజేస్తున్నారు.
దేవనాగరం ఉరుదూలిపులలో ప్ర[...]
అతేజాతీయ భాష అనిన్నీ తెలి[...]
కాంగ్రెసు వాదులందరును అట[...]
స్థానీభాషను సమర్థిస్తునట్లు తెలి[...]
కాంగ్రెసు వాదులందరును అట[...]
స్థానీ భాషప్రచారం చేయవలెను.
తగాదాలలో తోక్యము కలుగ చే[...]

హిందూస్థానీభాషగా అభివృద్ధి
ఒక పెద్దస్కీము తయారుచేసి వ[...]
సమావేశంనాటికి పైపేరిక తయా[రు]
(1) బాబూ రాజేంద్రప్రసాదు, (2)
అబ్దుల్ కలాం అజద్, (3) మహా[...]
(4) ఆచార్య నరేంద్రదేవ్, (5)
పోత్తమదాస్ టాండన్ గారలు, [...]
రు నియమింపబడెను.

ప్రజాస్వాతంత్ర్యం

కొందరు ప్రజలు కాంగ్రెసువారిలో
దౌర్జన్యం, దోపిడి, వర్గవిప్లవం పద్ధ[తి]
త్నాలు దౌర్జన్య రూపకంగా చేస్తున్న[...]
స్తుంది. కాబట్టిన్ని, కొన్ని పత్రికలు [...]
అబద్ధాలు ప్రచారం చేస్తూ, పాఠకులకు [...]
పురికొల్పి కులవివాదాలను ప్రోత్సాహ[...]
న్నవి. కాబట్టిన్ని పారస్వర్యాలు [...]
గ్రెసు విధానానికి ఏమాత్రుపకరించ[...]
ప్రభుత్వాలు వ్యక్తుల ప్రాణ, [...]
ఉపయోగించు మార్గములను కాం[...]
బలపరచును.

ఈతీర్మానంమీద ప్రసంగిస్తూ [...]
మాట్లాడారు. ఆచార్యరంగా, స్వామి సహ[జానం]
దగారలు యీతీర్మానం ప్రమాదమైనది [...]
ఆ సేక పరిమితుల నిరాకరి అన్నీ తీసివేయ్యాలని [...]
కేటుకు పెట్టారువుండగా తీర్మానము 80 [...]
అనుకూలి తెలుపుతూ సభలోనుండి వెడలి[...]
య్యారు.

---

దీనికొరవ 20 పేజిలో చూడు[డు]

## ...రం 12 పేజీలు

...కలవులవల్ల వచ్చేవారం ...పేజీలు మాత్రమే ప్రక... పాఠకులుక్షమించాలె

• •

## ...చిన్న కథలు

...మైన చిన్నకథలు కావాలె-

• • •

## ...బ్బు ముందుపంపాలె

...రాలా అనుకూలంగావు, వస్త ...ంది. కావున చందా ...లు ...కే వి. పి. ఖర్చులు:దవు

—పత్రికాధిపతి.

...రైతు

...0—9—38

## ...డీ ప్రయత్నం

...వేకియా యందలి జర్మని ప్ర...గములను జర్మనీకి జకో... ప్రభుత్వము అక్టోబరు ...లోపుగ ఇచ్చివేయ వలె ...లేకున్న బలవంతముగ ఈ ...సాధింపబడుననియు,హిట్లరు ...ం దేశముగా ఇచ్చిన దానిని ...ప్రభుత్వము తిరస్కరించెను. ...ములైనను అర్పించుటకు సమ్మ...కముగాని, హిట్లరు సూచిం...మ్కర షరత్తులకు అంగీ...లమనెను. దీనితో బ్రిటిషు ...ధాని ఛేంబర్లేనుగారు శాంతిస్థాప...కె పడిన శ్రమ అంతయు వృథా ...సనటుల భావించబడెను. శాంతి ...యబారములు విఫల మయిన ... ప్రకటింప బడెను. నాచేతనై ...వఆకు నేనుచేసితిని, యికమీ...ట నే చేయగల్గినది యేమియును లేదని బ్రిటిషు ప్రధాని ఛేంబర్లేను ...కటించెను. ఈప్రకటనతో కూడా ...ద్ధము అనివార్యమని హిట్లరుబల...ముగ తన వాంఛితమును నెర...చుటకు పూనుకొనుట తప్ప ...లేను.

...టిషు, జర్మని, ఫ్రాంసు దేశములు ...నిక సమీకరణము ఆరంభించెను. ...మర సన్నాహములకు గడంగెను. ...తర దేశములును యుద్ధమునకు సిద్ధముగా జొచ్చెను. యునైటెడ్ స్టేట్సు అధ్యక్షుడు రూజవెల్టుగారు జక్కు-సమస్యను శాంతంగా పరిష్కరించు కొనుమని విజ్ఞప్తులను ప్రకటించెను. ...ఫ్రాంసు, రష్యాదేశములు జక్కు-కు సహాయము చేయ వాగ్దానమిచ్చియుండెను. ఇతర దేశములును జర్మనీపట్ల విముఖత్వ వైఖరినె సూచించెను.

కడపటి ప్రయత్నముగ బ్రిటను ఫ్రాన్సు దేశములు హిట్లరుకు సుడేటను ప్రాంతమును బ్రిటిష్ ఫ్రెంచిసేనలు జర్మనీకొరకై ఆక్రమించుననని తెలిపిరి.

ఈసూచనమీదట హిట్లరు బ్రిటిషు ప్రధానిని ఫ్రెంచిప్రధానిని ఇటలీడిక్టేటరు మసులోనీని జక్కు-సమస్య శాంతి పరిష్కారమునకై మ్యూనిచ్ దగ్గర 29 తేదీన సమావేశం కావలెనని ఆహ్వానములు పంపెను. జర్మనీ యుద్ధ ప్రకరణ 24 గంటలు ఆపెను. ఈఆహ్వానము మేరకు ముగ్గురు ప్రముఖులును మ్యూనిచ్ కి పయనమైరి.

జక్కు- ప్రతినిధికూడ యీసమావేశమునకు ఆహ్వానించుట సముచితమని ఛేంబర్లేను సూచించెను గాని ఇంతవరకు హిట్లరు అంగీకరించినటులలేదు. మొదటినుండియు జక్కు-ప్రభుత్వ ఆలోచన లేకనే జక్కు-సమస్య సంప్రతింపులు జరుగుచున్నవి. బలీయమగు రాజ్యాలు ఒక నిర్ణయమునకువచ్చి తమ అభిప్రాయమును బలవంతముగ జక్కు-పై రుద్దజూచుట అన్యాయము.

ఈ సమావేశ ఫలితము యేమగునో యని ప్రపంచము యెదురు చూచుచున్నది. జక్కు- ప్రభుత్వము అవమాన కరమగు సూచనలను అంగీకరించుటకు బదులు ప్రాణములను సైతము అర్పించుటకు సంసిద్ధత జూపెను. హిట్లరు సుడేటను ప్రాంతాలు స్వాధీనం చెయ్యాలని పట్టు పట్టి యున్నాడు. మరల శాంతి రాయబారాలు సాగవలె నన్నచో హిట్లరు తన పట్టు విడుదలను కొంత వరకు చూపించినగాని వీలులేదు ఛేంబర్లేను చిన్నరాష్ట్రమగు జెక్కు-కొరకు బ్రిటను యుద్ధమునకు పూనుకొన జాలదని ప్రకటించెను. ఇందువలన యుద్ధము ఆపుటకు హిట్లరు సూచనలను అంగీకరించునాయని సందేహించవలసియున్నది. బ్రిటను ఫ్రాంసులు అంగీకరించినచో జక్కు-ను హిట్లరుకు స్వాధీనము చేసినటులన్నే, లేనియెడల యుద్ధము అనివార్యము.

కాని మొదటినుండియు హిట్లరు యుద్ధమునకు గడంకనే బెదరింపులతోనే తనకార్యమును సాధించు కొనుచుండెను. తనబెదిరింపులు యీమాటు ఫలించలేదు. ప్రతిదేశమును సమర సన్నాహమునకు పూనుకొనుచున్నవి. ఇందువలన హిట్లరు బ్రిటను ఫ్రాన్సులు సూచించిన సలహాలను అంగీకరించుననియే వూహింపవచ్చును. ఇది జరిగినచో ప్రస్తుతం యుద్ధము ఆగినటుల యగును.

# • యుద్ధ ఢంకా •

మొదటిపేజి కొరవ

హిట్లరు రాయబారాలు విఫలమైతే జక్కు-మీదికి ఎవరైనా దండెత్తితే తాను జక్కు-కు సహాయంచేస్తానని ఫ్రాంసు ప్రకటించింది

యుద్ధంవస్తే చేయవలసిన బందోబస్తులను ఇదివరకే బ్రిటిషువారు కొన్ని చేశారు సెలవు మీదపోయిన పోల్జరులందరును మరల వెంటనే పటాలంలో చేరవలెనని ఉత్తర్వులు జారీచేయబడెను. ఇంగ్లండు సముద్రతీరాన్ని రక్షించుటకు కొత్త యుద్ధనావలు మరికొన్ని రప్పించబడెను

హాలండులో తిగిన కట్టుదిట్టాలుచేయ మొదలిడారు సైనికోద్యోగులకు సెలవు యివ్వటం మానేశారు.

బెల్జియం ప్రభుత్వం రిజర్వులోవుండే సైనికులను చాలామందిని సంసిద్ధంగా వుండవలసినదని ఆజ్ఞాపించిరి

జార్వేలో సర్వీసులోనుండి విడుదల కావున్న జావికాధికులు వల్లీ ప్రభుత్వంవారు వుత్తర్వు గావించువరకు వుద్యోగంలోనే వుండవలసిందని యంత్రివర్గం ప్రకటించింది.

ఈవిధంగా ప్రతిదేశంవారు సమర సన్నాహాలు చేసుకొంటున్నారు, జర్మనీకి, జక్కు-కు పొత్తుకుదరదని, యుద్ధం అనివార్యమనీ అనుకుంటూంటే పిడుగులాగ అందరూ ఆశ్చర్య పోయేట్టు ఒక ప్రకటన గావించాడు ఛేంబర్లేను బ్రిటనుయుద్ధానికి దిగదని

ఛేంబర్లేను ప్రకటన.

"ఒక చిన్నరాష్ట్రం బలవంతమైన పొరుగు రాష్ట్రంతో ప్రతిఘటింప బడుచున్నపుడు, ఆ చిన్నరాష్ట్రాన్ని చూస్తే జాలికలగడం సహజం అయితే ఆ ఒక్క చిన్నజాతి కొరకు బ్రిటిషు సామ్రాజ్యమంతటిని, మహాసంగ్రామము లోనికి దింపజాలము. బ్రిటిషువారు యుద్ధము చేయవలసి వచ్చినయెడల అంతకంటె గొప్పవగు సిద్ధాంతాల కొరకు పోరాడెదరుగాని యీస్వల్ప విషయాలకు యుద్ధానికి దిగరు.

శాంతి రక్షణకొరకు, నేను సాధ్యమైన ప్రయత్నము లన్నిటిని ఇదివరకే చేసితిని. ప్రస్తుతము నేచేయగల్గినదేదియూ కనుపించదు

శాంతి రక్షణయే నాయాదర్శం. ఏమైనా ఉపయోగముండునని తోచితే మూడవసారి హిట్లరుకడకు వెళ్లి మాటలాడుటకు నేను యేమాత్రమును సంకోచింపనుగాని, ఇప్పటి వ్యవహార పరిస్థితులను చూస్తే ఈ వివాదంలో మధ్యవర్తిత్వం వహించి నేనుపురోగమియూ చేయగలదని కనుపించదు."

జర్మనీ త్వరితపడుట.

హిట్లరు గావించిన సూచనలకు జక్కు-నుండి అనుకూలమగు సమాధానము 28 తేది మధ్యాహ్నము 2 ఘంటలకైనను రాకపోయినచో జర్మనీ సైన్యమంతయూ యుద్ధమునకు సిద్ధముకావలెనని తెలియుచున్నది. విదేశీయులందరును అతిత్వరితగతిని జర్మనీనుండి వెడలిపోవుచున్నారు.

బ్రిటను, ఫ్రాంసు దేశాలు వత్తిడిచేసినగాని జక్కు-ప్రభుత్వం హిట్లరు సూచనలు అంగీకరించునటులలేదు. ఈలా వత్తిడిచేయడానికి ఈ రెండు దేశాలు యింతవరకు పూనుకొనలేదు. కాబట్టి హిట్లరు యికముందు ఏమిచర్య గైకొననోయని ప్రపంచమంతా యెదురుచూస్తున్నది

ఇదిద్రోహం కాదా?

పొరుగున వుండే చిన్న రాష్ట్రాలకోసం ప్రపంచమంతా బ్రిటిషు సామ్రాజ్యం యుద్ధంలో దిగడం సబబుకాదని ఛాంబర్లేను అభిప్రాయాన్ని అభినందించే వారెవరుకూడా వుండకపోయినా, అందరూ నిరశిస్తున్నారు. ఈవైఖరి వలన జక్కు- ప్రభుత్వాన్ని నడి సముద్రములో ముంచినటులైంది రాయబారాలు మొదట ఆరంభించినపుడు ఫలించునని వుద్దేశ్యముతోనే ఛాంబర్లేను అందుకు పూనికొనెనా? జక్కు- సమస్య పోనీయండి. అబిసీనియాను ఇటలీ కబళించినపుడు బ్రిటను యేమిచేసింది? అంతులనుచేసేటటు ఒక నాటకం ఆడబడెను. ఆటుతరువాత జర్మనీకి ఆస్ట్రియా ఆహుతి అయినపుడు బ్రిటను యేమిచేసినది? చైనాలో జపాను మొదటినుంచీయూ చేయు అకృత్యములకు ఏమిసమాధానము చెప్పును? జాతి సమితిని నిర్మించుటలో ఉద్దేశమేమిటి? చిన్న రాజ్యాలకు అపాయం కలిగినపుడు పెద్దరాజ్యాలు సహాయం చేయాలనే సిద్ధాంతమే కదా జాతిసమితి నిర్మాణమునకు ముఖ్యోద్దేశము! ఇప్పుడు ఒక్క- చిన్నరాష్ట్రమగు జక్కు-కొరకు బ్రిటను కనచేరులు కాల్పుకోడానికి సిద్ధంగా లేదనడం ద్రోహంకాక మరేమగును!

ఫ్రాంసు, రష్యాదేశాలు జక్కు-కు సహాయం చేస్తామని వాగ్దానమిచ్చియున్నాయి- జర్మనీకి జక్కు-కు యుద్ధమే సంభవిస్తే ఫ్రాంసు, రష్యాలు వాగ్దానాల ప్రకారము కొర్కెం వచ్చునంటే జర్మనీకి మరులొని సహాయంచేస్తే, ఒక్క- బ్రిటను మడికట్టుకొని కూర్చొనగలదా? తర జర్మనీ ఇతరదేశాలు ముందు అనివార్యముగ బ్రిటను దిగవలసి వచ్చునని తెలుపుటకు ఛాంబర్లేను చేసిన ఎత్తా యిది? మొత్తంమీద యూరోపు యుద్ధ దంష్ట్రిల్లో చిక్కునుండి యుద్ధమనివార్యం. ఈ ...వ్వాల ఎంతవరకు ప్రాకుతుందో! అసలు ఇప్పటి ...యం కొంచెంసేపటిలో తేలనున్న దగ్గర విషయం.

---

## బద్దెపూడి వెంకట్నారాయణ రెడ్డిగారి సంచార కార్యక్రమం.

...కూరు డివిజను అసెంబ్లీ మెంబరుగారైన వెంకట్నారాయణరెడ్డిగారు రాల్లూరు తాలూకాలో యీక్రిందివిధంగా సంచరింతురు. చుట్టు ప్రక్కలవారు ఆయా సెంటర్లకువచ్చి వారి వారి యిబ్బందులు చెప్పుకోవలెను.

| | | | |
|---|---|---|---|
| 11-10-38 | ఉద॥ 9 గం॥ | సైదాపురం |
| ,, | ఉద॥ 12 గం॥ | నాగలం |
| ,, | సా॥ 3 గం॥ | మర్లపూడి |
| ,, | సా॥ 5 గం॥ | రాల్లూరు |
| 12-10-38 | ఉద॥ 10 గం॥ | గుండ్లో... |
| ,, | రాత్రి | గోనుపల్లి |
| 13-10-38 | మధ్యాహ్నం | దామూరు |
| ,, | రాత్రి | కొలువాయి |

ఈ విధంగా సంచరింతురు.

ప్రభుత్వంవారు పశువుల పుల్లరి తగ్గించాలన్నాకుగాని పంచాయతీలకు తగ్గలేదు. కొంచెముగల పంచాయతీలు కొన్నిగూర్చి ఆందోళన సభలు జరిగె కాబట్టి ఎల్లరు రావలెను.

నలమూరు నర్సారెడ్డి.

## బోర్డులు కలుపుతారు.

రెండుబోర్డులు కలుపుటకు [illegible] ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని, కావున మీ అభిప్రాయం తెలుపమని ప్రభుత్వంవారు రెండుబోర్డులకు వ్రాసినారు.

27 తేదిని సమావేశమైన ఉత్తరబోర్డువారు [illegible] అభ్యంతరం ఎన్ని [illegible] ఎందుకని- 29 తేది ప్రాంతబోర్డువారుకూడ అట్లే కలపవచ్చునని తీర్మానించారు.

ఆంధ్ర కాంగ్రెస్ కమిటీవారు సంస్థా [illegible] బోర్డుల అధ్యక్ష నిర్ణయం విషయం విచారించడానికి దుర్గిరాల బలరామకృష్ణయ్య, శ్రీనివాస [illegible] గార్ని ఒక కమిటీగా వేశారు. వారు ఇప్పుడు విచారించలేదు. [illegible] విచారణమాని [illegible] చూడడం అవసరం.

## చుండియూరు.

చుండి ఎస్టేటు [illegible] రెండు గ్రామాలు మాత్రం 19-9-38 తేది యాలం [illegible] బోర్డు [illegible]

## వైస్ ప్రెసిడెంటు.

[illegible] వైస్ ప్రెసిడెంటు [illegible] 26 తేది [illegible]

## గోవిందరాజులు నాయుడు.

[illegible] బోర్డువారు. 1 తేదినుండి [illegible]

## కరీం ట్రాన్సుఫర్.

[illegible]

## వెంకటగిరి S. I.

[illegible]

## ఇంజనీయర్.

[illegible]

## పోలీసు మాస్తలామునం.

[illegible] S. B. వారి [illegible] D. S. P. వారి [illegible]

# నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు.

## పద్మనాభయ్య-పోలీసుజులుం.

[illegible]

## క్షయనిరోధకనిధి పరిదర్శనం

[illegible]

[illegible] 0-1-0, 0-2-0 [illegible] 14 [illegible] 1000 [illegible]

## చింతామణి

ఆంధ్రిసభవారు తే 26 ది చింతామణి [illegible]

## ప్రెసిడెంటు పూజ.

[illegible]

## ఉత్తరనాయుడు.

[illegible]

## ఎవరు ప్రెసిడెంటు

[illegible]

## నా సలహా.

[illegible]

## ముంగమూరు పిచ్చిరెడ్డి.

[illegible] 29 తేది [illegible]

## రాఘవయ్యగారి
## ...బు- జవాబు-

జమీన్ రైతు సంపాదకులకు:—

...త్రికలో ప్రతిసంచికలోను ఏదో ఒక ...దూషిస్తూనే ఉండడం చాలకాలం ...కు అలవాటైంది బహుశః మీకు అది ...రంగానే ఉంటుంది. "లాభం లేనిదే ...వలోడు" అన్నసామెత మీ ఎడల సార్థక ...ంది. పాపం జమీందారీ రైతులు కష్టపడి ...న్న జమీన్ రైతు పత్రికను మీ స్వంత విరో... ...కు, తిట్లకు, మీరు ఉపయోగించుకోవచ్చు ...మీకు ఆక్షేపణలేదుగాని మీరు తిట్టే ...గాని, ఇతరులచేత చేయకుండా ...వ్వడుగాని దిగువ ఎవరికైనా చేస్తే ...కు వ్రాయడానికి వీలుంటుందిగాని ...రామన్న వ్రాతలైతే జవాబు వ్రాసే ...లేనందువల్ల మీరే అన్ని వ్రాస్తు... అనుకోవలసి వస్తుంటుంది. దీనికి మీరు మీ ఆక్షేపణలకు ప్రత్యుత్తరాలు ...చేరాను.

...యిస్తా ప్రకటిస్తారా!

(సం) పెన్నలకంటి రాఘవయ్య.

* * *

రాఘవయ్యగారు తిక్లవో? ఏమ ...వో? తమాషాలేవో? భేదం ...ని రాచకీయవేత్త. అందువల్లే ...చీటిక మాటికి కోపపడి ...సంకటాన్ని కొని తెచ్చుకొం...డు.

...లకు కార్యాలు చేసేటప్పుడు, ...క ఉద్యమం నడిపేటప్పుడు, ...ది విమర్శిస్తుంటారు. ఇంత ...బలికిపడడం ఎందులకో? అ...ర్యల్లోగూడ కొందరు తమ పేర్లు ...ంటారు, కొందరు వేసుకోరు. ...ర్యకులెవరో పేరు చెప్తేనేగాని సమాధాన మివ్వనంటాడు పంతులు. తిట్లకు - కొట్లకు పేర్లు కావాలె గాని విషయంమీద సమాధానా ...వ్వటానికి పేర్లెందుకు స్వామీ!

పంతులవారి మాటకు ఎదురు పలికారంటే వారిమీద తాను కురిపించేదంతా తిట్లవర్షమే! కాబట్టి ...మితర్ల విమర్శనలన్నీగూడ వారికి ...ట్లుగా కనపడడంలో ఆశ్చర్యంలేదు.

పంతులవార్ని తిట్టడం మాకు లాభకరంగా ఉంటుందనే నిందొకటి గూడ మానెత్తికి రుద్దారు. లాభా...నికి తప్పితే యీ శెట్టి వరదబోడు కాబట్టి అందరికి అలాభాలే ఉంట...నని పంతులు నమ్మడంలో విశేషం ఏముంది?

పేర్లు వేయకుండా మేము తిడు...తున్నామనీ, ఆ కాళ రామన్నద్వారా ...తిట్టిస్తున్నామనీ మరో అపవాదం-

## మహాత్ముని వర్ధంతి.

పుట్టిగాచేల పణ్యాను పుర్రులిలవ
గడుపు వల్లగ గంటిరి గాంధిదేవు
నీదు పుణ్యంబు వర్ణింప నాదు శక్తిమె
సరస సద్గుణ సముపేత భరతమాత!
భరతహీనులను ప్రేతములగా దాస్యసెవరుడు
పరగ సత్యంబె తపముగా బడసె నెవడు
భువనములనెల్ల శాంతిమ పూజ్యుడెవడు
అట్టి గాంధిమహాత్ముడు పుట్టె దేశమున
భరతీసెలయు సాతారాను భాగ్యరముగ.
భక్తభారతభాగ్య భాగ్యోదయమె తన
సొత్తుగాటించును మరియెవడు
సత్యాగ్రహామె తన నిత్యజీవనమంచు
శేక శేశంబుల దెలిపె నెవడు
శేకదాస్యము దీర్ప దివిరి సర్వస్వంబు
ధారవోసిన మహాత్యాగియెవడు
అంటరానితనంబు మంటగల్పెదటంచు
సమదృష్టితో మహిని బాటె నెవడు
అట్టి గాంధిమహాత్ముడు పుట్టినట్టి
దినమె యీనుదినముగాన దివ్యమైన
ఖద్దరు ధరించి, శేక సౌఖ్యంబుదలచి,
జపము సల్పుడు శాంతులై జనములెల్ల
జీవులకిల జీవనమే
జీవన మద్దాని నిరత సేవను సేతుక
పావకుడు రవి దలప; గాం
ధీవిమల ప్రేమజలధి తీరమయి పరగెక

పోలూరు శ్రీమన్నారాయణయ్య,
ఉభయభాషా ప్రవీణ.

## కోవూరు తాలూకా కాంగ్రెసు సంఘము.

అక్టోబరు నెల 5 వ తేది బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు తాలూకా కాంగ్రెసు కార్య నిర్వాహక సమావేశమున్ను, 4 గంటలకు తాలూకా కాంగ్రెసు సామాన్యసభ్యుల సమావేశమున్ను కొడవలూరు రైల్వేస్టేషనవద్ద సత్రములో జరుగును. కావున అందరు సభ్యులును తప్పక విచ్చేయ గోరెదను- యిప్పటివరకు చేర్పించిన ప్రాథమిక సభ్యుల ఫారములను వాపసుయిచ్చి యింకను తెలతరబడి సభ్యులను చేర్పించుటకు పూనుకొన వలెను- ముఖ్యవిషయములు చర్చింతురు- గాన ఎల్లరు సభ్యులు రాగోరుచున్నాను.

మొల్లూరు వెంకట శేషయ్య,
కార్యదర్శి

---

ఇది గత ఎలెక్షన్ యుద్ధంలో పంతులవారు పరాయి శిబిరాల్లోదూరి స్వపక్షం మీద రాళ్లు రువ్వించిన యుద్ధనిపుణుడు కాబట్టి అట్టి చాకచక్యమే అందరి కుంటుందని వీరి భ్రమ!

రాఘవయ్య పంతులూ! అనవసర కోపాన్ని తెచ్చుకోకుండా విషయంమీద సమాధానం యివ్వతలగుంటే యివ్వండి, లేదా పూరుకొండి. అంతేగాని లేనిపోని వివాదాలను త్రవ్వడం లాభకరం కాదని మా మనవి.

—(జ. రై. సం.)

## అఖిలభారత చరకాసంఘ విజ్ఞప్తి

స్వస్తిశ్రీ బహుధాన్యనామ సంవత్సర భాద్రపద బ ౧౩ లు బుధవారము (21-9-38) మొదలు ఆశ్వయుజ శు ౧౦ సోమవారము (3-10-38) వఱకు అఖిల భారత చరఖాసంఘ ఆంధ్రశాఖ తరపున శ్రీ గాంధిమహాత్ముని జన్మదినోత్సవములు జరుపుటకు నిశ్చయింపబడినవి. మహాత్ముని యారాధన సల్పుటకు వారికి ప్రాణతుల్యమగు ఖదరునుమించిన పూజాద్రవ్యము లేదుగదా? కావున ఖదరు ధరించి పునీతులుగండు.

అఖిలభారత చరఖాసంఘ ఆంధ్రశాఖవారు ఖదరు వస్త్రములను మీాకు స్వల్పమూల్యమున కందిచ్చి, యథాశక్తిని పూజసల్పుటకు సంకల్పించిరి. శ్రీ గాంధిజయంతి సమయమున 24-9-38 నుండి 3-10-38 వఱకు మాత్రమే ఖదరుధరలు రూపాయికి ఒకఅణావంతున తగ్గించి అమ్మబడును.

ఖదరు గృహపరిశ్రమ లన్నిటిలో ముఖ్యమైనది. అది నిరాడంబర జీవనమునకును, ఉన్నతాదర్శమునకును బాహ్యచిహ్నము. ఖదరంతరించుటవలన మన కార్థికముగను రాజకీయముగను స్వాతంత్ర్యము లభించును. ప్రజల నిర్వ్యాపారము, నిరుద్యోగమును పోగొట్టి కోట్లకొలది జనులకు అన్న వస్త్రముల నిచ్చునది ఖదరే. ఖదరు భారతజాతి యొక్క ఆత్మగౌరవమును పెంపొందించుచున్నది. స్వరాజ్య స్థాపనకై భారత జాతి సల్పు మహాశాంతి యుద్ధమునందు పాల్గొనుచున్న శాంతిసైనికులకు ఖదరే యూనిఫారము.

ఖదరు నేడు ప్రభుత్వోద్యోగులచే ప్రోత్సహింపబడుచున్నది. పెక్కు స్థానిక సంస్థలు ఖదరునే యుపయోగించుచున్నవి. ప్రభుత్వమువారు ఖదరుద్యమమునకు ధనసహాయ మొసంగుచున్నను, అంతమాత్రమున చాలదు. తమ పరిపాలనలోనున్న ప్రభుత్వోద్యోగు లందరు ఖదరు ధరించునట్లేర్పాటు జేయుట కాంగ్రెసు మంత్రుల విధియైయున్నది.

శ్రీ గాంధి జన్మదినోత్సవ సమయమున మహాత్మున కత్యంతప్రియమగు ఖదరుకొనియు, మీాబంధుమిత్రులచే గొనిపించియు, ఖద రుద్యమమునకు దోడ్పడి శ్రీ గాంధిమహాత్ముని యాశీర్వాదములకు పాత్రులుగండు.

## దరిశి వార్తలు.

దర్శి కరణం కుమారుడు రాజాగారి ఉద్యోగానికి తిలోదకాలిచ్చి వచ్చాడు- కారు వాకే పంపారు- ఈయనకు నీరికి మరొక పెద్ద ఉద్యోగం దొరికింది- అం. టూ. కమిటీ మెంబరుషిప్- ఇది ఎన్నుకోటుకు పనికంటే పెద్దదట- దీనికి అయ్యమురిసిపోతున్నారు! కొత్తగా గ్రామాధికార్లకు జీతాలు హెచ్చినవి- చందా అయినవ్వమని అధికార్ల ద్వారా నిర్బంధింప జేస్తున్నారు-

పూర్వో రైతులంతావచ్చి తమవేద్యం లేదు పెట్టుకొని అయ్యగారికి దుణ్ణాలట-

స్వామీ తాము కొంచెం కన్నతే బాగుం టది తలతిగలకమందె?

—హితవాది.

* * *

### మోసం.

పులిపాడు రైతు గుర్జోటి పిచ్చిరెడ్డిని మోసగించి సమ్మించి, శ్రీలిముద్ర కాకితంమీద వేయించి ఏమో దగా ప్రయత్నాలు జరుగు తున్నవటో! నిజమేనా?

### బస్సులు.

కనిగిరి దరిశేడు గుస్సులు నిరంతరం ఓవర్ లోడ్- టయిముకురావు. కంట్రోలు చేయవలసి పోలీసువారే గంటలకొలది కామునిలువు తుంటుంటే ఇక బస్సు ఓనర్లడిగేదేముంది? పబ్లిక్కు యిది అతి కాద్యవస్థగా ఉందండీ పోలీసుగారూ!

### కాంగ్రెసు మెంబర్లు

500 మంది బజాభాగల దారంవారిపాలెంలో ఇప్పటికి 150 మంది చేర్చారు. తాలూకాఅంతా యిప్పటికి వెయ్యిమంది చేరారు. 3000 మెంబర్లను చేర్చాలె అక్టోబరులోపల.

### శిస్తుబాకీ

పాతకమూరు శిరస్తాదార్ మంగల చలమయ్య వల్ల 44, 45, ఫసలీలశిస్తు చెల్లించుకోంటాడుగాని, ఇతర రైతులవల్ల 1847 ఫసలీశిస్తులు చెల్లించుకోకుండా తంటాలు పెడుతున్నాడు-

తహశీలుదారు రోగన్నిదమంచి శేవ చెయ్యమరమత్తు ఎప్పుడు చేయిస్తాడో!

ఇంకా కంచల జమాబంది పూర్తికాలేదు కాబోలు!

—లోకసంచారి.

* * *

## దర్శి కాంగ్రెసు

దర్శి తా॥ కాం॥ సం॥ కార్య సంఘమువారు పాతకమూరులో తే 20-9-30 ది సమావేశమై యీ క్రింది తీర్మానాలు చేశారు.

(1) జమీందారీ విచారణ నివేదిక వెంటనే ప్రకటించమనీ.

(2) పెద్దరైతులు యితర గ్రామకంచలు యిజారాకు తీసుకొనుట గర్హనీయమనీ.

(3) నవంబరులో తాలూకా రాచకీయసభ జరపాలనీ.

(4) ప్రతి జిల్లాబోర్డు సభ్యుడు,ప్రతి కాంగ్రెసు సభ్యుడు 500 మంది కాంగ్రెసుసభ్యులన్ని చేర్పాలెననీ.

(5) చందలూరు టీచరు పాఠ్యామియ్యాను తొలగించుట అక్రమముగాన వార్డుబోర్డు వారు తమ ఉత్తర్వును రద్దుచేయమనీ.

(6) బోర్డుసభ్యుడు వెంకటప్రియబారెడ్డి గారిని కాంగ్రెసులో చేరమనిఇవీ-తీర్మానాలు-

వి. అప్పనాచార్యులు,
కార్యదర్శి.

# * మన రాజకీయాలు *

23 వ తేది

ఈ నెల 23 వ తేది కాంగ్రెసు చరిత్రలో ఒక ముఖ్యమైనదినం. ఆరునెలలుగా మహాత్ముడు ఆదరించుచుండిన



మౌనవ్రతాన్ని ఈ రోజున విసర్జించాడు ఢిల్లీ సభలకు వచ్చియుండిన నాయకులందరి మీద వర్షాన్ని తనకు ప్రియతమమగు అహింసా సత్యాలను గురించి మహాత్ముడు వారితో ముచ్చటించాడు కాంగ్రెసు చిరకాలం దినదినాభివృద్ధితో పనిచెయ్యాలంటే కాంగ్రెసు పవిత్రతకు భంగం కలుగ కూడదనీ, దీనికి అహింసా సత్యాలు మూలాధారాలని, కాన ఎంతవిరిగి మీదబడ్డా కాంగ్రెసువారు అహింసా సత్యాల పేరమాత్రం వదలరాదనని, స్వరాజ్యాన్ని బడయడానికి ప్రభుత్వాన్ని సాగించడానికి కూడా అహింసాసత్యాలు ముఖ్యవసరమని అహింసకుంటేశక్తి మహాసైన్యాలకుకూడా లేదనీ, మహాత్ముడు తెలియజెప్పాడు.

దౌర్జన్యంలేకుండా యుద్ధం జరుగదు కనుక దౌర్జన్యంతో కూడిన యుద్ధాలను ప్రతిఘటించడానికి అహింసతో కూడిన జాతీయ కాంగ్రెసు శాంతిదళాలు ముఖ్యంగావుండాలని, యీదళాల వారు సత్యాగ్రహ నియమాలన సరిగా నెరవేర్చాలని కార్యవిధానం మహాత్ముడు తెలిపెను.

సంస్థానాలు:
కాంగ్రెసు.

సంస్థాన వ్యవహారములలో జోక్యం కలిగించుకోవరాదని కాంగ్రెసువారు నిశ్చయించుకొనుట చాలాపొరపాటనియు, ఈపద్ధతివలన కాంగ్రెసు దుర్బలులగుచున్నారనియు, యీవిధానమును ఎంతత్వరలో మార్చుకుంటే కాంగ్రెసుకు దేశానికి అంతమంచిదని శ్రీమతి కమలాదేవిఛటోపాధ్యాయిగారు తెలుపుచున్నారు.

బొంబాయి జైళ్ల
సంస్కరణ

గానుగను తిప్పుపనులను ఆపుచేసి, వానికి బదులు విద్యుచ్ఛక్తి పిండి మరలు స్థాపించుటయు జైలులోనున్న ఖైదీల సౌకర్యార్థము రేడియో శబ్ద విస్తరణి యంత్రములు యేర్పాటుచేయుటయు, వారి ఆహార విషయమును అభివృద్ధిలోనికి మార్చుటయు, మొదలగు సంస్కరణలను బొంబాయి రాజధానిలో నుండే జయిళ్లయందు గావించబడును.

స్వతంత్రం వచ్చేవరకు
యుద్ధంలో పాల్గొనము.

కాంగ్రెసు కార్యసంఘసభ్యులును, కాంగ్రెసు, రాష్ట్రీయ ప్రధాన మంత్రులు, కాంగ్రెసు ప్రముఖులు 26 తేదిన ఢిల్లీదగ్గర హరిజన వాడకు వెళ్లి అచట గాంధి మహాత్ముని దర్శించిరి.

అంతర్జాతీయ పరిస్థితులను గురించి, యిరోపాలో యుద్ధభయమును గురించి, దానివలన భారత దేశమునకు కలుగు వ్యవహార పరిస్థితులను గురించి అందరూ కలసి చర్చించిరి. భారతదేశం స్వతంత్రం పొందేవరకు ఏవిధమగు మహాసంగ్రామంలో కూడా సరిగా పాల్గొనజాలదని, అచట చేరిన అందరు అభిప్రాయము వెలిబుచ్చిరి.

పంజాబులో
పంచాయితీ బిల్లు.

పంచాయితీలను సంస్కరించుటకు గాను రాష్ట్రపు శాసనసభా సమావేశంలో ఒక బిల్లును ప్రభుత్వంవారు ప్రవేశపెట్టెదరు.

పూర్వకాలపు ఔన్నత్యాన్ని పంచాయతీలు పొందుటకు ప్రయత్నాలు జరుగుచున్నాయి కొన్ని గ్రామాల కూర్పునకుగాని, ఒక్కొక్క గ్రామానికిగాని, ఒక్కొక పంచాయితీ ఉండును సివిల్ తగవుల విచారించుటకు ఈ పంచాయితీ కోర్టులకు అధికారమివ్వబడును. ఈ పంచాయితీకు ఒక ప్రాథమికకోర్టుకిచ్చిన అధికారం యివ్వబడును. ఎక్కువ తీవ్రములు లేని క్రిమినల్ తగవులు కూడా పరిష్కరించుటకు వీటికి అధికారమివ్వబడును.

ఫెడరేషనును
ప్రతిఘటించెదము.

అవసరమైనచో సత్యాగ్రహమునకు గడంగియైనను ఫెడరేషనును ప్రతిఘటించెదమనియు, 1935 సం॥పు ఇండియా ఆక్టులో నిర్దేశింపబడిన ఫెడరల్ రాజ్యాంగమును తమకుతగిన అన్ని మార్గములలోను ప్రతిఘటించుటయే కాంగ్రెసు మహాసభయొక్క ఉద్దేశ్యమని కాంగ్రెసు అధ్యక్షుడు బోసుగారు కాన్పూరులో 28 తేదీన తెలిపిరి.

గ్రామ విముక్తి
సాధనము.

గ్రామ పరిశ్రమల పునరుద్ధరణ ఒక్కటే గ్రామవిముక్తికి సాధనమని అఖిలభారత గ్రామ పరిశ్రమ కార్యదర్శియగు డా॥ జె. సి. కుమారప్ప గారు బళ్లారిలో తెలిపిరి.

రాజకీయ ఖైదీల
విడుదల.

దేశమంతటను రాజకీయ ఖైదీలను, ఇంటర్నీలను, స్టేటు ఖైదీలను వెంటనే విడుదల చేయవలసినదనియు, రాజకీయ ఖైదీలకును సాధారణ ఖైదీలకును భేదము చూపవలెననియు, విడుదలైన ఉద్యోగులైన రాజకీయ ఖైదీలకు పునరుద్యోగము కల్పించవలెననియు. నిర్బంధశాసనముల నన్నిటిని రద్దుచేయించుటకు శాసన సభ్యులు ప్రయత్నించవలెననియు అఖిలభారత రాజకీయ ఖైదీల విడుదల సభవారు తీర్మానించిరి.

గా॥ ప్రకాశంగారు
పంజాబుపోవుట

భూమిశిస్తు విధానంలో స్లయిడింగు స్కేలు సిస్టము పద్ధతి అవగాహన చేసుకొనుటకు మద్రాసుప్రభుత్వ రెవిన్యూమంత్రి గా॥ ప్రకాశం పంతులుగారు పంజాబుకు వెళ్లి ఈపద్ధతి ప్రవేశపెట్టబడిన ప్రదేశములకువెళ్ళి యీవిధానము ఎట్లు పనిచేయుచున్నది పరిశీలింతురు. అచ్చటి భూమిశిస్తుకు సంబంధించిన రికార్డులను గూడ తెలుసుకొనెదరట.

పార్లమెంటరీ
సబ్ కమిటి.

కార్యసంఘంయొక్క ఉపసంఘమైన పార్లమెంటరీ సబ్ కమిటీ మంత్రులకు అవసర సలహాలిచ్చుటకు అవసరమని ఒరిస్సాప్రధాని అన్నాడు

పావలా చందాదారులైన ప్రజలకు ఎన్నుకొన్న మంత్రులపై అధికార వుండటం మంచిదిగాని, ప్రజలు ఎన్నుకొనని కేంద్ర కార్యసంఘ సభ్యుల ఉపసంఘమైన పార్లమెంటరి సబ్ కమిటీ అధికారం వహించటం ప్రజాస్వామిక సూత్రాల కనుగుణ్యం గాదనియు యం. యన్. రాయిగారు ఒరిస్సా ప్రధాని గారికి జవాబిచ్చాడు.

మదరాస్ వస్తే

ఆంధ్ర మహాసభ్యులకు మంచితరుణం.

మా ఆంధ్రా హోటలు
ముకు దయచేయండి!

ఆంధ్రులకు తగిన వసతులు
,, నచ్చిన భోజనం-

1 భోజనం 3 అణాలు

వేయించిన కందిపప్పు-
గోంగూర పచ్చడి-
నిమ్మకాయ
దోసకాయ
దబ్బకాయ
మామిడికాయ
మొదలైన ఊరగాయలు.

స్నానానికి వేన్నీళ్లు-
అడిగినన్ని సార్లు నెయ్యి-

ఇంకా మీకేం గావాలి?

ఆంధ్రరాష్ట్రం సాంబారు తాగితే వస్తుందటయ్యా! రండి! మా ఆంధ్రుల ప్రత్యేకత కోసం దర్శించండి.

ఆంధ్రా హోటలు,
61 లజ్ చర్చిరోడ్డు - మైలాపూర్, మద్రాస్.

పోలీసులకు
స్వదేశీబూట్లు

సింధురాష్ట్ర గవర్నమెంటువారు పోలీసు వారికి తమరాష్ట్రంలో తయారైన బూట్లులనే యివ్వనిశ్చయించారు కరాచీలో వుండే ఒకవారి జన సంస్థలో 2000 జతల బూట్లు తయారు చేయబడుచున్నవి.

కాంగ్రెసు
డెమోక్రాటిక్ పార్టి

మధ్యరాష్ట్రాల్లో నొకటి ప్రధానమంత్రి డా॥ ఖారేగారు "కాంగ్రెసు డెమోక్రటిక్ పార్టీ" అను పేరుతో ఒకక్రొత్తపార్టీ లేవదీస్తున్నారు. ఈపార్టీ కాంగ్రెసులో వుండి కాంగ్రెసు సోషలిష్టుపార్టీలాగా ప్రవర్తింతురట.

---

కందుకూరు ప్రాంతంలో
కాంగ్రెసు సభ్యుల్ని చేర్పటానికి
అడ్డుపడే పుణ్యాత్ములు.

---

సూర్యకిరణాలు తమకు వెగటైతే దివాంధాల్లాగా బిలాల్లోదూరడం న్యాయమేగాని మానవోత్తేజకారకమైన కిరణాల్ని ప్రకాశించకుండా ప్రసరింపకుండా చేయడానికి వీరికేంపాటుండిరి

సోమాపురంలో కాంగ్రెసు సభ్యుల్ని చేర్పడానికిపోతే నాయుడుగారి విశ్వవిద్యాలయంలో చదువుకొన్న విజ్ఞానికాబోలు! పోస్టాఫ మునసబ్ గుమాస్తా కావటి శ్రీరాములుగారు కాంగ్రెసు సభ్యుల్ని చేరకుండా రైతులకు దుర్బోధలు చేస్తున్నాడండీ! సూర్యభగవానుడా! ఈదివాంధాలకు కాపవిమోచనం లేదా!

ఇంటూరు వెంకయ్య,
కం॥ తా॥ కాం॥ కార్యదర్శి.

---

గాంధి జయంతి నిషేధము.

తిరువాంకూరు ప్రాంతంలో కొట్టాయమునందు గాంధీ జయంతి ఉత్సవముల సందర్భమున 15 రోజుల వరకు ఏలాటి సభలుగాని ఊరేగింపులుగాని జరుపరాదని మేజిస్ట్రేటు 31 వ తేది వుత్తర్వు గావించెను.

---

## నెల్లూరులో ధాన్యపు రేట్లు.

---

నెల్లూరు టవునులో తే 26–9–38 ది సోమవారం నాడు అమ్మబడుచుండిన ముఖ్యమైన ఆహారపదార్థముల ధరలు తెలుపు పట్టి.

| ఆహారపదార్థముల పేరు | కొలతల తూకం | ఖరీదు రూ అ పై |
|---|---|---|
| 1 మొలగొలుకులువడ్లు 106 సేర్ల శేర పాతవి మొదటిరకం 98 శేర్లుగల | బస్తా 1కి | 6–14–0 |
| రెండవరకం | ,, | ,, |
| 2 మొలగొలుకులువడ్లు క్రొత్తవి మొదటిరకం | ,, | 5– 2–0 |
| రెండవరకం | ,, | ,, |
| 3 మొలగొలుకులబియ్యం 246 శేర్ల శేర మొదటిరకం 105 శేర్లు గల | బస్తా 1కి | 14– 0–0 |
| రెండవరకం | ,, | ,, |
| 4 జొన్నలు | పుట్టి 1కి శేర 1120 శేర్లు | 60– 0–0 |
| 5 రాగులు ,, | ,, | 51– 0–0 |

---

## నెల్లూర్లో క్షయరోగ నివారణవస్తు, వినోద, ప్రదర్శనము.

ప్రారంభోత్సవం
తిక్కవరపు రామిరెడ్డిగారు

నెల్లూరు, సెప్టెంబరు నె 26 తే:— ప్రదర్శన ఆవరణంలోని విక్టోరియా హాలులో ప్రదర్శన ప్రారంభోత్సవసభ ఉ॥ 9-30 ఘం॥లకు జరిగినది. పౌరశ్రేణివారిలో 95 పాళ్లు ఉద్యోగస్థులు, ధనవంతులు వచ్చియున్నారు.

కలెక్టరుగారు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారిని యీసభకు అధ్యక్షులుగా వుండవలసినదని యీక్రింది మాటలు చెప్పిరి.

శ్రీ రామిరెడ్డిగారు నావిన్నపంమీద యీభారము వహించుటకు పూనుకొన్నందుకు వందనములు.

అధికారులు అనధికారుల తోడ్పాటువలన యీప్రదర్శనము ఏర్పాటుచేయ గలిగినాము.

నెల్లూరు దానధర్మములకు ప్రసిద్ధికెక్కిన పట్టణము. ముఖ్యముగా రేబాల పట్టాభిరామిరెడ్డి వారి పురమందిరము జనులకెంతో వుపయోగకరము. ఇటీవలనే శ్రీ రామిరెడ్డిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రు 25 వేల రూపాయలు ధర్మముచేసి యున్నారు. ఇట్టి వారుండునప్పుడు ధర్మమునకు లోటుండదు! అన్నివిధముల తగివున్న రెడ్డిగారు మాకు తగుసలహాలనిచ్చి ప్రదర్శనమును ప్రారంభించవలెనిరి.

### రెడ్డిగారు ఉపన్యసించుట.

సోదరులారా!

ఈక్షయవ్యాధిచే మనదేశములో లక్షలమంది చనిపోవుచున్నారు. దేశ నైసర్గికములవల్లనైతే యీ వ్యాధి యీదేశంలో వుండకూడదు!

ఉన్నదే అని అంటే బీదరికం, అన్నంలేనందువల్ల వుంటున్నది. మనకు స్వరాజ్యం వచ్చిన యీలాంటి వ్యాధులు పోతవి.

అయితే అంతవరకూ వూరకవుండక అవకాశమున్నంతవరకు నివారింపవలెను. ఈవ్యాధిని నివారించే ఎక్స్‌పర్ట్సు లేరు. చాలామంది చికిత్సలేకనే చనిపోవుచున్నారు. అందరికీ మదనపల్లిలోని సానిటోరియములో చిక్కువుగాన ప్రతి జిల్లాలో యీలాంటివి వైద్యశాలలు అవసరమై యున్నది. ప్రభుత్వముమీద ఆశలేని వారికి స్థైర్యం అవసరమగును. ఇది మిక్కిలి ధర్మమైన కార్యము.

ఈ ప్రదర్శన ఏర్పాట్లు యింత బాగావుండుటకు శ్రీ హుమాయూన్‌గారి తెలివి, యుక్తి ప్రధానములు.

ప్రారంభించడమైనదని యీ ప్రదర్శనము తెరుస్తున్నాను.

అంతట అందరు హాలుకి పోయిరి.

—ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం.

## ఉచిత హిందీ పాఠశాల

కొన్ని అవాంతరములచే నిలుపబడి యుండిన హిందీపాఠశాలను (విద్యార్థివరము) చేను పూజ్యనీయుడగు గాంధిమహాత్ముని జన్మదినమగు అక్టోబరు నె 2 తేదీ నుండి మరల మాయింటి వసారాలో పెండలాపెట్టదలచితిని. రాష్ట్రభాషాభిమానులెల్లరు ఈ అవకాశమును వినియోగపెట్టుకొని హిందీ నభ్యసించ ప్రార్థించుచున్నాను.

గుడ్లవల్లేటి వీరసుబ్రహ్మణ్యం,
హిందీప్రచారకుడు, గూడూరు.

# ప్రపంచకల్లోలం:

—పఠాభి.
(శాంతినికేతన విద్యార్థి)

ప్రపంచశాంతి విపంచిమీదా
అపస్వరాలు ప్రబలాయి;
ఇటలీ జర్మని పటాలమ్ములు
రణంవేశ్యతో వ్యభిచారం,
పటుత్వంలేని నవాబు లట్టి
బ్రిటన్ ఫరాసు దేశాల
"రిజార్మిమేంట్" జడిపిస్తుందా
నియంతలకామాగ్నిన్?
అయిరోపంతా ముఖరిస్తుంది
సయిన్యాల్ హాసంతో,
ప్రపంచశాంతి విపంచిమీదా
అపస్వరాలు ప్రబలాయి.

తూర్పునలేచే తుఫానులాగా
జపాను రక్కసిలేచింది,
స్పెయిన్ దేశం ఎడందలోనా
ధ్వనిస్తున్నది ఉత్కంపం,
జకోజ్వాలలు జ్వలిస్తాయా
జగత్తయిలాన్ని—?
ఉయ్యాల్లూగుతు నున్నాయంతట
కయ్యం దయ్యా లాకల్లో;
ప్రపంచశాంతి విపంచియింకా
పటాపంచలు కానుంది.

ధరిత్రిమీదా దురంతరాత్రి
చరించునద్గో చిత్రింలా:—
దారిందప్పీ భవిష్యత్కాలం
దడదడలాడ్తూ నిల్చుంది.
కళేబరంపూ కనుగుంటల్లా
వుబుంతాయి రాజ్యాలు.
నిదర్లేక, కలల్లేక, కదల్లేక
ప్రలాపించును ప్రపంచం,
మనుష్యులందున మృగస్వభావం
గాండ్రిస్తున్నది ఈనాడు;
ధరిత్రిమీదా దురంతరాత్రి
చరించు నద్గో చిత్రింలా.

నిశ్శబ్దాబ్ది ఘుబ్బంబయినది
రణ మరణోన్మాదాన,
ఉపద్రివాగ్ని ద్రావకమందున
తేల్తూవుం దందరిఖర్మ
కత్తెత్తిప్పుడు వేస్కుంటున్నార్
ప్రజలే ప్రజలకు వురితాళ్ళు.
శపించబడిన ప్రపంచమంతకు
వినాశకాలం మూడింది;
ధరిత్రి మీదీ దురంతరాత్రికి
ప్రపంచ ఘోషే వ్యాకరణం.

## కోడూరు - చలిజ్వరాలు.

రామ! రామా! రానురాను మారణ హోమం జరుగుతున్నది ప్రభో!

మాకోడూరు గ్రామములో కాంగ్రెసు మంత్రి వర్గము ధర్మమా అంటూ 1-6-1933 నుండి ఒక ఆయుర్వేదిక్ రూరల్ డిస్పెన్సరీ ప్రారంభించినారు. ఈవైద్యశాలలో యిప్పటికి చికిత్స పొందినరోగుల సంఖ్య నాలుగు వేలకు మించినది. వారిలో సగముమంది చలిజ్వరములకుగా చికిత్స పొందినవారే! యీవైద్యశాలలోని ఆయుర్వేద ఔషధములుగాక, ఆరోగ్యశాఖవారి క్వయినా మాత్రలు డిస్పెన్సరీ ప్రారంభమునుండి యిప్పటికి ఖర్చైయినవి సుమారు 18000. ఈ స్థితిలో వున్నదంటే మాపరిస్థితి పాఠకులే ఊహించుకోండి. 1936 వరకు మాకు చలిజ్వరాలులేవు. 1937 నుండి ప్రారంభం. క్రమంగా జననాలు తగ్గి మరణాలు హెచ్చుతున్నవి. ఈక్రింది లెక్క చూడండి మేమెంత అధోగతికి పోతున్నామో!

| | జననము. | మరణము. |
|---|---|---|
| 1936 | 180 | 100 |
| 1937 | 100 | 176 |
| 1938 లో యిప్ప టివరకు | 40 | 180 |

యీ స్థితిని వుండునప్పుడు రోగనిర్మూలన విషయమై తమగోచర ఎంత వైద్యసహాయము ఒసగినను ఏమిలాభము! బహుశ మలేరియా ఉద్దేశ్యము ప్రజలను ఊరువిడిచి పొమ్మనే కాబోలు! గవర్నమెంటు వారియు, జిల్లాబోర్డువారియు ఉద్దేశ్యముకూడా ఇదే అయితే, ఇక చేసేది ఏముంది! ముందున్నది ముసల్లపండుగ అన్నట్లు మలేరియా తీవ్రరూపము దాల్చబోవు అక్టోబరు నెలలో ఫిబ్రవరి వరకు. గనుక మాదీనగ్రామపు స్థితిని అధికార వర్గము గమనించవలయునని కోరుచున్నాము.

—కామిరెడ్డి వెంకురెడ్డి.

## మద్రాసు ప్రభుత్వ ఉత్తర్వులు.

### గవర్నమెంటు ఉద్యోగులు.

గవర్నమెంటు ఉద్యోగులు ప్రయివేటు వర్తకము చేసి ప్రతిఫలము పొందకూడదని వుత్తర్వుచేయబడెను.

* * *

### పత్రికా విలేఖరులు

జిల్లాబోర్డులు, మునిసిపాలిటీల సమావేశములకు పత్రికావిలేఖరులకు అవసర సౌకర్యములు కలిగించవలెను.

### బళ్లారి తాలూకాలములో

| | జనసంఖ్య |
|---|---|
| బళ్లారి | 13988 |
| ఆలూరు | 24457 |
| ఎమ్మిగనూరు | 10885 |
| కరిగుప్ప | 4776 |
| ఆదవాని | 6874 |

ఎమ్మిగనూరు నేత పని వారల కేంద్రము 3825, నాగలదిన్నె 1151.

జిల్లా అంతయు కలిపి మొత్తం -68966.

# కాంగ్రెసు మంత్రులకు తెలియని కష్టాలు

పి. రామమూర్తి,
(గోరఖ్‌పూర్)

రైతులను కూలీలను యీనాడు పీడిస్తున్నది అంతులేని అప్పులు, లంచాలే. కరువుకాటక బాధలు ఏకోగమయాంలో వస్తుంటాయిగాని, యీఅప్పుల, అధికారుల లంచాలబాధలు అను గడుగుకు నిముసనిముసానికి నిజావుపరిస్తి, పిప్పి చేస్తున్నాయి. మహామహా వ్యులు ఏవిధవిధా నేయక పోయినా యీబాధలనైనా తొలగించక పోతారా, కాంగ్రెసువారు మంత్రాంగానికొస్తే అను కున్నాము కానిచేయుటకంటె విశ్రాంతికి విచార కాలమే ముఖ్యస్థానాలయ్యాయి. మంత్రులస్థానాలు మనవారికి కాగాపోగా రైతునాయకుల కత్తిడికి తోచేమి మరేలాగో అటుతిప్పి యిటుతిప్పి, దిద్ది దిద్ది చివరకు రైతుఋణనివారణ చట్టమంటూ ప్యాసుచేశారు.

ఈకాంగ్రెసు మంత్రివర్గంచేసిన ఋణనివారణ చట్టం ఎవరెవరి కెంతెంతవరకు వుపయోగిస్తున్నది ఎంతవరకుపయోగించు తుంటున్నది. పెందలగు విషయాలు, వారిఅభిప్రాయాలు తెలిసికొను తమిళ్‌నాడులో కోయంబత్తూరు ప్రాంతాలందు, రాయలసీమ, ఉత్తర సర్కారులోను, ఆ కే క గ్రామాలకుపోయి స్వయంగా రైతుల విచారించు కుంటూవస్తిని. పశువులు లేక అవస్థపడుచున్న రైతుల, స్వంతభూములులేకపోగా మగతానైనా చాలినంతభూమి దొరకక విచారిస్తున్న రైతుల, వ్యవసాయ పనిముట్లు లేక, నష్టపడుతున్న రైతుల, సేగాక అనేకరకాల అల్లకల్లోలపడుతున్న రైతులను యితరులను అంకుశముందా చూడగలిగితి గాని, అప్పులవస్తులులేని రైతులుమాత్రం ఏప్రాంతానకూడా చూడలేకపోయాను. చేసికున్న లెక్కలప్రకారం అప్పులేని రైతులు నూటికి 8 గురు కూడా కష్టంగావున్నారు. (ఈఅప్పులు ఎలా అవుతున్నది, చెల్లించుతున్నా తగ్గక పెరుగు చున్నదెట్లు? ఏవిధంగా తీర్చగలుగుతున్నారు పెందలగు విషయాలపై నా విచారణలందు దొరికిన గాథలన్నీ వివరించుటలో వ్యాసాన్ని పెంచజాలను)

రైతులలోని అప్పులు వారికిశక్తిలేనంత చెల్లిస్తున్నా తరతరాలుగా పెరిగిపోతున్నాయి- ఎవరో అన్నట్లు "పాపం" పెరుగుతోంది-

## చట్టంవలని ప్రయోజనం

ఆగినప్పుడుపై మిర్చిపూతలావుందీ చట్టం అన కతప్పదాయె- అత్యవసరంగా ఏదైనాకే ఋణనివారణచట్టమో ఆ రైతులలో ఏకొద్దిమందికి కూడా యీచట్టం ఉపకరించుటలేదు- ఈటీవ మకలలోనున్న చట్టం అనవర్తించటమే తప్పనై యుండ లేలున్నపునుకూడా పెచ్చుతుంది ఉపయోగించుకో జాలకున్నారు- ఇంకా యీచట్టం విషయం తెలియనిరైతులు కొన్నిపల్లెలలోవున్నా రంటే ఆశ్చర్యంగాదు తికమకలు తెలియక, ధనాకలితో సోమరెరమను తూర్పుండే స్లీడర్ల సర్గడ తోళ్ళలకకొందరు; అన్నీ తెలిసి తమకుపయోగ పడు తుందని తెలిసినా వెంటనే చెల్లించవలెట్టుకోక వద్వేతబాకీల సమయానికి మరెలిస్తారు! వరపగి పోతుందనే భయంతో కొందరు, ఈవిషయం తెల్లె చేసితే ఋణదాతవెంటనే అప్పులుపెట్టి కొంప గోడుపెడత ఎగకొత్తుక పోతాడోనని భయంతో ఆచట్టం నిమ్మకుమే తెలియనట్లుంటున్నారు! బీద రైతులెందరో యుక్తపరులు, బలవంతులు నైన ఋణదాతల ధనాశాభ్యాంతరంతో నిరాధారంగా కుర్రిక్కదిప్పుకొలేకున్న తమఋణస్థులైన బీద రైతులనుండి తమయిచ్చిన విధిసట్లు ఏనాటి పాత అప్పులలో పెరిగిపెరిగిన వడ్డీలతోసహా అన్నీకలిపి కాలోలు కొంతకాలపు వడ్డీకూడా కలిపి ఈనాడు రొఖ్ఖంగా తీసుకున్నట్లు తక్కువ వడ్డీలతో క్రొత్త వ్రాయించుకుంటున్నారు. దాతలువ్రాయుకేతుంది పాపం మూడుమయ్యా, పేరుకెగోయ్యా అప్పుల భాద వున్నా నిర్లక్ష్యంగా విశ్రాంతిన్నా వుండే దింతకుమందు- ఈచట్టం వుపయోగించక పోగా, యిద్దడికేస్తుంది బీద రైతులను. పాతఅప్పుల తొందరల తగాదాలతో దావటం, ప్రస్తుతఅవసరాలకు అరువు బుట్టకపోవడం రైతులకెంత కష్టమో చెప్పలేతీరదు.

కాగాపోగా యీ చట్టంవలన ఎవరికుపయోగమయా అంటే అన్ని వాంగులుంతి భూస్థితి బాగావున్న మధ్యరకపు మహారాజులు గాకపోయినా కరవాలేనివారి కుపకరిస్తుంది! వారే సర్వవిధాల వుపయోగించుకో గలుగుతున్నారు- అప్పుల బాధలతో వాతపడుతున్న నిజమైన బీదరైతుల ఆర్తనాదాలు ఆరణ్యరోదనలుగదా! వారి యిక్కట్టుల కొంతవరకైనా యీడేర్చాలంటే అన్నిటికంటె ముందు పరపతి సహాయం, అతరువాత ఋణారద్దు చట్టంకావాలి- ఇవి తేవటానికి కాంగ్రెసు మంత్రులకుకూడా యింత విచారణలు, జాగులు అవసరమంటే విచిత్రంగాదు! కాంగ్రెసు వారికి (మంత్రులకు) తెలియని కష్టాలా యివి? అయితే పదవులకు పోయినాక, మరచారేమో! దొంగపోయిన ఆరునెలలకు కుక్క మొరిగిందన్నట్టు రైతులు రద్దిలోబడి చచ్చినాకనా పరపతి సహాయం చేసేది గవర్నమెంటు-

ఋణ నివారణ బిల్లు తేవటానికి విచారణ, రైతులు పరపతి సహాయానికి విచారణ, జమీందారీ రైతుల కష్టాల కనుగోనూ విచారణ, ప్రాకెట్టు అవసరమా అనేదీ విచారణ, ఏమేమో అన్నింటికీ విచారణలు తోచకుండావుంది. ఇది వరకు మంత్రులంటే ఇంగ్లాండులో చదివినవారో లేక అంతఃపురాల ఆనందాలలోంచి ప్రత్యేకంగా పదవులతో దిగిన అన్ని పరిస్థితులు తెలియని మహామహులు కనుక వారు విచారించుకోవాల్సిన అవసరముండేది చాలవరకు. ఈనాటి కాంగ్రెసు మంత్రులకును అతే తప్పల్లాటేమిటి? ఈనాడు బయటకొచ్చాయగాలోలు మంత్రులు తీరకుంగని కష్టాలేవి? ఊరూరూ తిరిగి విచారించుకుంటూ మొన్నటి వరకు ప్రచారం సలిపినవారుగామా, తామూ చూచినవారే, కొంత అనుభవజ్ఞులుకూడా గదా అటువంటితాము సరియైన సకాలానికి రక్షణ నివ్వటానికి బదులు ఇంగ్లాండునుంచి దిగిన దొరపలుకులు బర్కట్టు న్యాయమా? కోకల్ పదవిస్థానం తగిన మీదట తామంతకు పూర్వం చూచిన రైతుల కష్టసుఖాల మరచారుగాకోలు, లేక విచారణలో కొంత కాలాన్ని గడపుట అధికార న్యాయమేమో!

బర్నాడుషాగారు మరణించినమీదట వీరికలను యిప్పించినచో రెండేల పాయలు నిత్తునని రాయులు సర్కారు సంఘముద్వారా కాత్రుజ్ఞా తెలియజేసిరి-

# ఋణనివారణ చట్టము ఎస్టేటు ల్యాండ్సుకు సవరణ కావాలి

## బారువపేట ఎస్టేట్లు రైతుల మహాసభ.

ప్రస్తుత పంటలకు కలిగే అపారనష్టము వల్లను 47 ఫసలీ సిస్తులుగడువు సమీపించినను పరపతిలేక పనిపాట్లులేక నిరాధారులై నిర్వీర్యులై యున్న రైతుల పరిస్థితులన్నియూ చర్చించుకొని కార్యక్రమము నిర్ణయించుకొనుటకై స్థానిక కాంగ్రెసు రైతుసంఘాల పక్షమున బారువ పంచాయితీ బోర్డు వుపాధ్యక్షులకు శ్రీ రెప్పల అప్పలస్వామిగారి అధ్యక్షతను తే 24-9-38 దీని నైన మహాసభ జరిగెను. జిల్లారైతుసంఘ కార్యదర్శి, పంచాయితీబోర్డు అధ్యక్షులైన శ్రీగారు ఉపన్యాసము దీర్ఘముగా ప్రస్తుత పరిస్థితులన్నింటిని గూర్చి, కాంగ్రెసు రైతుసంఘాల సభ్యత్వాలు గూర్చి మాట్లాడిరి- పిమ్మట యీయెస్టేటులో పాడయైనవి, కానివి భూముల మంచిచెడ్డలుగూర్చి చర్చించబడి పిమ్మట యీదిగువ తీర్మానాలు గావింపబడెను-

### తీర్మానములు.

1 సభాలయంలో వర్షాలులేనందున, బారువ హుండాలో- కూర్మాం, అగ్రహారం, మాకలూరు బంజరు భాగాలు పూర్తిగాను నమిడిజల్లాకొద్ది భాగమున్నా, పేటహుండాలో బీలఖండము తెంకి పొలంలాలు పూర్తిగాను మూలజల్లాలో అధిక భాగము, పూను పొలం తామరకొండి భాగాలలో షుమారు సగమువరకు ఉభాళీకాలేదు- ఉభాళైన పొలంలందు మాడిపోగా మిగిలిన కొద్దిపాటి అకులు ఒక యకరాకు సరిపడేది మూడెకరాలువరకు సర్దుబాటుచేసి నాటబడెను- అదిగాక ఋతుకాలము దాటినందున చీడపట్టి చేయిలు కుళ్ళి పురిటిలో సంధిమాదిరిగా విత్తనముల కైనా వలించు సూచనలేవిలేవు- గాన గ్రామాధికారుల రిపోర్టులు ఆధారముగా తీసుకొనక 48 ఫసలీ శిస్తులు పూర్తిగా మాఫుచేయవలసినదని ఉభయమాల్కదారులకు అందుకు సిఫారసుచేయవలసినదని ప్రభుత్వమును యీ సభ వారు కోరుచున్నారు-

2. పంటలులేక, రైతులకు. పనిపాట్లు లేక, కూలిజనానికి, ప్రస్తుతకాలమే దుర్భరముచున్నందున, బావి వ్యవసాయానికికూడ హెచ్చు సౌకర్యము కలుగుటకై కలువునివారణ పనులక్రింద సరియైన మరామత్తులులేక సిధిలమైయున్న యీరెండు యెస్టేట్లను అనుసరించియున్న మహేంద్రతనయా యేటి ఒట్టీలుయున్న దానినకుకరించు కాలువలు, చెరువులు వాగులు మున్నగు రకిమన్నన్ని జలాధారములు పూర్తిగా మరమ్మతులు చేయవలసినదని ఉభయ మాల్కదారులను ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

3. ప్రభుత్వఋణ నివారణచట్టమునకు తోడు పంటలనష్టము కలుగుటచే పూర్తిగా రైతులకు పరపతిపోయినందున చట్టము ప్రకారము 47 ఫసలీ శిస్తులు యీ మూపాంతములలోగా కట్టుకొనుటకు శక్తులైనందున, కనీసము ఒక సంవత్సరమైనా గడువు పొడిగించవలసినదని యీ, ఋణ తీర్మానములకు వ్యతిపాదు మదింపులకు ప్రతిరైతుకు ప్రభుత్వమే త్వరలో ఋణంఇచ్చే ఏర్పాటులు అగుటకేని, ఋణనివారణచట్ట ఉద్దేశాలు ఫలింపజేయవలసినదని ప్రభుత్వమును యీ సభవారు కోరుచున్నారు.

4 ప్రభుత్వ జమీందారీ విచారణ జరిగిన నాటి ప్రతిజమీందారీ లోను, అడవుల పరిపాలన లోను, శిస్తురిమ్మలు వసూలులోను జబర్దస్తీలు దౌర్జన్యాలు మితిమించి పోవుచున్నది. విచారణ జరిగి షుమారు ఆరుమాసాలయినది. యికనైన తక్షణ శాసనసభలో యెస్టేటు లాండుయాక్టు సవరణ బిల్లు అడవులచట్టు సవరణబిల్లు అవశ్యము ప్రవేశపెట్టవలసినదని యీ సభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

— స్వకీయ విలేఖరి.

## కామేశ్వరరావుగారి రాజీనామా.

అఖిలభారత కాంగ్రెసుసంఘ సభ్యులను, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులను అన్నా ప్రగడ కామేశ్వరరావుగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గ సభ్యతకు మాత్రమే రాజీనామా నిచ్చెనని సోషలిస్టుపార్టీ సభ్యతకు రాజీనామా నివ్వలేదని మాకు తెలుపుచున్నారు.

* * *

## కడపజిల్లాలో మద్యపానవిక్రయం.

1936-37 సంవత్సరమునకు రు 646408 లు ఆదాయంగలవు. యక్సైజు సిబ్బందికి ఖర్చు రు 77031 లు.

* *

## నెహ్రూగారు రష్యాకు

జవహరలాల్ నెహ్రూగారు 10 రోజులలో లండనునుండి రష్యాకు వెళ్లెదరు.

* * *

భారత మహిళా సంఘం యొక్క 21 వ వార్షిక సభ 28 తేది మద్రాసులో జరిగింది- ప్రభుత్వోద్యోగా లన్నిటిలోను స్త్రీలు ప్రవేశించడానికి అవకాశం కల్పించవలెనని ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మానము గావించబడెను-

* * *

అమెరికాలో రోడ్లమీద పెద్ద మోటారు కార్ల తీసములకుండి రోడ్లపై వెళుటకు నిత్య సాధనమును కనిపెట్టియున్నారు-

స్వర్ణ రజత ఆభరణములకు




రజిత లాహో వ కరణములకు

నమ్మికమైన వర్తకులు.

# రైతు దుస్థితికి ముఖ్యకారణాలు.

● లిటిగేషన్

● నీటివసతులులేమి అధికశిస్తులు.

● పంటకు చలామణిలేమి

—ఆచంట గోపాలరావు.

రైతుల దీనావస్థకు మూడు ముఖ్యకారణాలు కనుపించుచున్నవి. 1. అనవసర లిటిగేషన్ 2. నీటివసతులులేక అధిక శిస్తులు చెల్లించుటకు 3. పండిన పంటలకు ధరలులేకపోవుట ఈ అరిష్టములు రైతును నానాటికి కడు దీనావస్థగా చేయుచున్నవి. వీటిని అరికట్టినగాని రైతుకు తిన్నగా పాయములేదు శిస్తును తగ్గించుట ధరను పెంచుట ప్రభుత్వము చేయవలసినది. దీనికి విశ్వమత్యము ముఖ్యము. ఇదియొండేకగాని లేచని నిరక్షరతా.

మనలో ఏకమత్యము వ్యాపించుటకు స్వరాజ్యమున్నరుదల గౌ॥ రివెన్యూ మంత్రిగారు ముందు ప్రవేశ పెట్టనున్న శాస్త్రీయ ప్రధానకార్యములు గ్రామ పంచాయితీ చట్టము శీఘ్రకాలములో లభించును. దీనివల్ల రాష్ట్రీయమున ధనాగ్రం తగ్గును. గ్రామములకు అధికారం వచ్చును ప్రజలకు స్వరాజ్య గంధము వచ్చును. రైతుకు ఆర్థిక లాభము కలుగును. ఈ చట్టమే గ్రామ స్వరాజ్యమునకు ప్రథమ సోపానము. ఈ చట్టము పూర్తిగా అమలు జరిగిన తేకమున సంపూర్ణ స్వరాజ్యము వచ్చినట్లు భావించవచ్చును.

మింతా సంగారు తెచ్చుకొను పూచి రైతులది. వారు కోర్టుయొక్క టమాయకున్నచో లభ్యమవును. ఇది సాధ్యమా అసాధ్యమాఅని తలంచరాదు. మానవునకు అసాధ్యంబగునది యొద్దియును లేదు. ఏకమత్యము, ఓరిమి, సోదర భావము, ప్రవర్తన దార్ఢ్య రాహిత్యము, మానవసేవ, స్వలాభాపేక్ష కోరకుండుట అనునవి యేయున్నను మనకుండు సమస్యలకు అసాధ్యములు ఎందును పులేదని.

లిటిగేషన్ వల్ల యొకరిపైనా ఆ నష్టమును భరించువారెవరో, అన్యాయమునకు కర్తలెవరో ఆలోచించి చూచిన రైతులు గుండెలు బ్రద్దలగును! 'లిటిగేషన్'' భారమును భరించువాడు రైతు. కోర్టులను నిలబెట్టువాడు రైతు. ప్లీడర్లను పోషించువాడు రైతు. సాహుకార్లధనము అధికము చేయువాడు రైతు.

పల్లెలలో ఉద్యోగస్తులు, వర్తకులు, కూలీలు రైతులు అను నాలుగు తరగతులు. వీరిలో ఉద్యోగస్తునకు కోర్టు యొక్క అవసరములేదు. వర్తకుడు యొక్కడనో కాని కోర్టు యొక్కడు. కూలివానికి కోర్టు అక్కరలేదు. ఇక కోర్టుయొక్కటకు మిగిలిన అదృష్టహీనుడు రైతు.

మదరాసు హైకోర్టులో పేరుగాంచిన ఒక న్యాయవాది చెన్నపట్టణమున 2000 న్యాయవాదులున్నారనియు అందు 1200 మంది హైకోర్టులోను మిగతా 800 మంది యితర కోర్టులలో ప్రాక్టీసు చేయుచున్నారని తెలిపిరి. హైకోర్టు నందు 1200 మందిలో ఒక్కరు నెలకు పెండు పదివేల రూపాయిలవరకు రాబడి గలవారినిరు చెప్పిరి. సగటున ఈ 1200 మంది నెలకు ఒక వేయి రూపాయలు సంపాదించుచున్నారని లెక్కవేసిన హైకోర్టులో ప్రాక్టీసు చేయు 1200 మందికి నెలకు రాబడి (1200 X 1000 = 1200000) పండ్రెండు లక్షలు. సంవత్సరమునకు 144 లక్షలు. ఇతర కోర్టులలో యుండు మిగతా 800 మంది నెలకు సగటున ఒక్కొకరు రు 500-0-0 లు ఆర్జించుచున్నారనుకొన్నను వారికి నెలకు (800 X 600 = 400000) నాలుగు లక్షల రూపాయలు రాబడి. ఒక్క రాజధాని నగరములో యున్న న్యాయవాదులు సంవత్సరమునకు (144 X 48 = 192 లక్షలు) నూట తొంబది రెండు లక్షలు అనగా సుమారు రెండుకోట్ల రూపాయలు ఆర్జించుచున్నారు. ఈ రాజధాని ప్రభుత్వ రాబడిలో 8వ వంతు చెన్నపట్టణ ప్లీడర్ల రాబడి. యీ రెండుకోట్ల రూపాయలు రైతులు మదరాసు ప్లీడర్లకు ప్రతియేట సుఖముగా చెల్లించుచున్నారు.

ఇక మనరాజధానిలో యుండు జిల్లా కోర్టులు, సబుకోర్టులు, మునసబుకోర్టులలో ప్రాక్టీసు చేయు ప్లీడర్లకు ఎంతధనము ప్రజలు ధారపోయుచున్నారో, లెక్కవేసి చూడండి.

సాధారణముగా ప్రతిమునసబు కోర్టులో 80 మంది ప్లీడర్లవరకు వుంటారు. వీరిలో నెలకు 4,5 వందలవరకు సంపాదించేవారున్నారు. ప్లీడరు ఒక్కంటికి నెలకు నూరురూపాయలు రాబడి రూ 2000 లు అయితే సం॥ నకు 86 వేలురాబడి ఒక తాలూకా రైతులు కింద కే 87 వేల రూపాయలు. ప్రతియేటా సాక్ష్యంచిన స్టాంపు డ్యూటీ, యితరఖర్చుల క్రింద యెంత ఖర్చు పెట్టవలెనో యూహింపుడు!

ఏకమత్యం కలిగి సివిలు వ్యవహారములు మనలో మనము పంచాయితీ మూలమున తీర్చుకొను చున్నచో యీధనమంతా మనకు మిగులునుగదా! విద్యా హీనత, తెలివితక్కువ, కీర్తి, పట్టుదల, క్రోధము, ఏకమత్యము లేకపోవుటవల్ల కదా ''లిటిగేషన్'' ఎక్కువ పెంచుకొనుచున్నాము లక్షలకొలది వ్యవహారములేయు వర్తకుడు కోర్టు యొక్కనా? ధనికులను, ఎక్కువ భూవసతిగల ప్లీడర్లు కోర్టుకెక్కుచున్నారా! ఎంతనష్టము వచ్చినను వారుకోర్టుయెక్కరు. దానిరుచి వారికి తెలియును.

ప్రపంచమున ప్రతిదేశమున ఏకమత్యము పెంపొందించుకొని స్వాతంత్ర్యమునకు పోరాడుచుండు సమయమున మనము ద్వేష భావములు పెంచుకొని కోర్టులెక్కి పట్టుదలకు పోరాడుట కడు విషాదకరమగు సంగతి. ఇట్టివారి పట్టుదలను వృద్ధిచేయు వారు వారి సలహాదారులు, కోర్టుకుపోవు వారిని వారించి వారి తగవులను పంచాయితీ ద్వారా తీర్చుకొనునట్లు చేయవచ్చును స్వలాపేక్ష కోరని సత్పురుషులకు యిది సాధ్యము.

చదువుకున్నవారు పల్లెలకుపోయి గ్రామ పరిశ్రమ పారిశుద్ధ్యములు వృద్ధిచేసి లిటిగేషను రూపుమాపుటకు ప్రజలలో ప్రబోధము చేసిన నారి విద్య సార్థకమునకు వచ్చుటయేగాక వారికి జీవనోపాయము గలుగుటయును, ఆకలిచే కృశించు దీన రైతు కుటుంబములకు యింకా కూడు యిచ్చు భాగ్యము లభింపగలిగిన వారకుము గ్రామ పంచాయితీ చట్టము అమలులోనికి వచ్చు నప్పుడు యీ కష్టములు కొనసాగదు రాత్రింబగల్లు చకితమవుచున్నారు.

---

## వెంకటగిరి తాలూకాలో కాంగ్రెసు ప్రచారం

వెంకటగిరిలో తే 16—9—38 దిన సాయంత్రం 6 ఘంటలకు శ్రీ చీర్ల గురువాథంగారి అధ్యక్షతక్రింద పౌరమహాసభ జరిగినది రంగూన్ వాస్తవ్యుడు వెంకటరామానుజం బర్మా విషయము గురించి మాట్లాడాడు. నెల్లూరుజిల్లా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి కనుపర్తి నారాయణరావు ఫెడరేషన్‌ను గురించియు, ప్రపంచయుద్ధమున భారతీయులు పాల్గొనరాదనియు, దీర్ఘముగా ఉపన్యసించిరి. తర్వాత ఫెడరేషన్ దేశమునకు అనర్థదాయకము గాబట్టి ప్రజలందరు దానిని నిరోధించవలసినదిగా తీర్మానించిరి. భారతీయులు ప్రపంచయుద్ధములో పాల్గొనరాదనియు సెంట్రల్ అసెంబ్లీలో సేనలో చేరరాదని ప్రచారము చేయువారికి శిక్షవేయబడినను చట్టముపై ప్రతిపాదించినదానిని భిన్నముగా గవర్నమెంటువారితో ఓటుచేసిన జిన్నా ప్రభృతుల చర్యను ఖండించుచు తీర్మానములుచేసిరి.

* * *

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కనుపర్తి నారాయణరావు, జిల్లా కాంగ్రెసు సభ్యుడు పాట్టిముత్యాలగారి సుబ్బరామయ్యగార్ల ఆహ్వానం చేత వెంగమాంబాపుర, యాచవరం గ్రామాదులలో ప్రచారము నిమిత్తం తే 17- దిన పోయి వెంగమాంబాపురంలో రాత్రి 9 గంటలకు సభజరిపిరి- సభకు పై గ్రామములనుండియు, యింకా యితర గ్రామాదులనుండియు జనులు చాలమంది విచ్చేసిరి- శ్రీ కనుపర్తి నారాయణరావు కాంగ్రెసుచరిత్రను గూర్చియు, కాంగ్రెసు మంత్రివర్గమువారు చేసిన మేలునుగురించియు, ఇంకా యీ జమీన్ రైతులకు చేయునున్న లాభములగూర్చియు, విపులముగా వుపన్యసించి రైతులందరు తమ కష్టముల పోగొట్టుకొనవలయునన్న కాంగ్రెసు సంస్థను బలపరచవలయుననియు, కాంగ్రెసులో సభ్యులుగా చేరవలయుననియు ఉద్బోధించిరి.

రైతు ఋణనివారణ చట్టముక్రింద బకాయి బాకీలు పోవలయునంటే సన్ 1347 లి శిస్తులు పూర్తిగా యీ నెలాఖరు లోపల చెల్లించవలయుననియు, రైతులను చెల్లింపజేయమనియు హెచ్చరించిరి.

మాటురవుగు, వెంగమంబాపురం ఆక్కడి పేట గ్రామములు ధాన్యపట్టా గ్రామములనియు, రైతులు రాజాగారి తాశీల్దార్లను గ్రామాధికార్లను క్రమముగా లెక్క చెప్పవలయుననియు, తాము ధాన్యం కొలుచుటకు సిద్ధముగా వున్నామని చెప్పుకొన్నను, అధికార్లు రైతులు కాంగ్రెసు అభిమానులుగా వున్నకారణమున, రివిన్యూ యిన్‌స్పెక్టరును బహిష్కరించినందునను లెక్కలుచెప్పకయు ధాన్యము కొల్వకయు కాల్చుకొన్నారనికి సక్రమముగా రసీదులు యివ్వకను వున్నారనియు, కార్యదర్శిగారితో చెప్పుకొనిరి. అందుపై రైతులను కూడాను కలెక్టరు గారికిన్ని, హైకోర్టు వార్లకును అర్జీలు పెట్టుకొనవలసినదిగానున్న, ఎట్లయినను శిస్తులు కట్టివేయు ప్రయత్నం చేయవలసినదిగానున్న, కాంగ్రెసువారును తగుచర్య తీసుకొందురనియు చెప్పిరి. అందుపై సభ ముగిసెను. కాంగ్రెసు సభ్యులు చాలా విరివిగా చేరుచున్నారు. సభలోనే సుమారు 50 మంది సభ్యులు చేరిరి.

—స్వ. విలేకరి.

---

## కృష్ణజిల్లా రైతాంగవిద్యాలయం

### తేది మార్పు

అధ్యాపకుల సౌకర్యార్థము విద్యాలయము తెరచు తేదీ అక్టోబరు 1 నుండి 8 తేదికి మార్చబడినది. అక్టోబరు 8వ తేదిన తప్పక ప్రారంభింపబడును-

విద్యార్థులు పుస్తకముల కొరకు దరఖాస్తుతో మరి అయిదు రూపాయలు పంపినచో పుస్తకములు కొని విద్యాలయము ప్రారంభపు తేదీన వారికివ్వబడును-

సుంకర సూర్యనారాయణ,
ప్రధానకార్యదర్శి.

---

అమెరికా సెట్టుఇండీసు భారతీయుల కష్టముల గూర్చి విచారణ గావించుటకై ఒక రాయల్ కమీషను నిర్మించబడెను- దీనిలో ఒక భారతీయుడు ఉండవలెనని అందరూ కోరుచున్నారు-

---

నమ్మకమైన నగలవర్తకులు


# గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు.

చిన్న బజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి, లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల రత్నములతో నగలు తయారు చేసియివ్వబడును.

---

శ్రీమాన్ పండిత చక్రవర్తి శ్యామయ్యంగారు
నెల్లూరు మునిసిపల్ ధర్మాయుర్వేద వైద్యాలయ ప్రధానవైద్యులు ఇట్లు వ్రాసిరి:—




వైద్య పెంచలు నారసింహులు
పెంచల్సు చర్మరంజన్ (రిజిష్టరు)

చర్మరోగముల కిదియే మెండటి దివ్యౌషధమని వాయుమధిశమునలన తెలుసుకొంటిని. ఒక్కపూతలోనే గుణమియ్యుచున్న సాము్యాసాకము.

చర్మరంజన్ డిపో (రిజిష్టరు),
ట్రంకురోడ్డు, నెల్లూరు.

# ఆంధ్రమహాసభ ఏర్పాటులు

—x—

20 వ ఆంధ్రమహాసభ ఏర్పాటుల విషయమై ప్రచురణ శాఖాధికారి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:-

ఆంధ్రమహాసభ 20 వ వార్షిక సమావేశము అక్టోబరు 8 వ తేది మధ్యాహ్నం 12 గంటలకు వాల్‌టాక్సురోడ్డు నందలి ఒత్తవాడ నాటకశాలలో ప్రారంభమగును.

సర్ ముత్త వెంకటసుబ్బరావుగారు మహాసభ ప్రారంభోత్సవము జరిపెదరు.

సర్ యస్. రాధాకృష్ణనుగారు మహాసభకు అధ్యక్షత వహించెదరు.

## చిత్రకళా ప్రదర్శనము

ఆంధ్రి చిత్రకళా ప్రదర్శనము అక్టోబరు 6 వ తేది ఉదయము 8—30 గంటలకు ఆర్మీనియను వీధియందలి గోఖలే హాలులో ప్రారంభమగును.

ఈ ప్రదర్శనము 5 దినములు జరుగును. ఆంధ్రదేశమున ప్రఖ్యాతి గావించిన చిత్రకారులు పలువురు తమ చిత్రములను ప్రదర్శనమునకు పంప అంగీకారము తెలిపియున్నారు.

## సంగీత నాటక ప్రదర్శనములు

మహాసభల సందర్భమున అక్టోబరు 5 వ తేది మొదలు 11 వ తేది వరకు సంగీత, నాటక ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి 5, 6, 10, 11 వ తేదీలయందు శ్రీయుతులు హరినాగభూషణం, పారేపల్లి రామకృష్ణయ్య, ఈమని అచ్యుత రామశాస్త్రి, ద్వారం వెంకటస్వామి నాయుడుగార్ల పాటకచ్చేరీలు జరుగును. అక్టోబరు 7, 8, 9 తేదీలలో శ్రీ బళ్లారి రాఘవాచారి, స్థానం, మాధవపెద్ది, నాగరాజరావు మున్నగు ప్రఖ్యాత నటులచే మూడు నాటక ప్రదర్శనములు జరుపబడును.

ఇవిగాక కూచిపూడి భాగవతుల భరతనాట్య ప్రదర్శనము, కలియగార్జునుని అధర్వ విద్యానైపుణ్య ప్రదర్శనము, వేదార్థ ప్రవచనము మున్నగు విద్యావ్యాసంగములు ఏర్పాటు చేయబడినవి.

## ప్రతినిధులు

ప్రతినిధుల రుసుము 8 రూపాయలుగ నిర్ణయింపబడినది. అక్టోబరు 7 మొదలు 10 తేదీ వరకు ప్రతినిధులకు భోజనవసతి సౌకర్యములు ఏర్పాటు చేయబడును. ఒక్క నాటకములకు తప్ప మిగత ప్రదర్శనముల కన్నిటికిని ప్రతినిధులు ఎట్టి ప్రత్యేక రుసుము చెల్లింప నక్కరలేదు.

## 5 వ తేదిలోగ దరఖాస్తులు పంపుకోవలెను

ఇప్పటికే ఆంధ్రజిల్లాలనుండి సన్మాన సంఘము వారికి వచ్చిన వార్తలను బట్టి చూడ పెక్కుమంది ప్రతినిధులు మహాసభకు రానున్నట్లు స్పష్టమగుచున్నది. ప్రతినిధులుగ రాగోరువారు ప్రతినిధి రుసుము మూడు రూపాయలతో తమ దరఖాస్తులను కోశాధికారి, సన్మాన సంఘ కార్యాలయము, 17 గిడ్డంగివీధి మదరాసుకు అక్టోబరు 5 వ తేదీ లోపుగ చేరునట్లు పంపుకొనవలెను.

## ఇతర విషయములు

మహాసభ సమావేశము సంతయు ఫిలిముతీయుటకు ఏర్పాటులు గావింపబడుచున్నవి. మద్రాసు కార్పొరేషను వారు మహాసభ అధ్యక్షులు సర్ రాధాకృష్ణనుగారికి అక్టోబరు 7 వ తేదీన సన్మానపత్రము సమర్పించెదరు. పూర్తి వివరములతో కూడిన కార్యక్రమము త్వరలోనే ప్రకటింపబడును. ఆంధ్ర మహాజనులు అత్యధికముగ మహాసభకు వచ్చి మహాసభను జయప్రదముగ సాగింపవలయునని సన్మాన సంఘము వారు విజ్ఞప్తి గావించుచున్నారు.

* * *

## చెన్నపట్నమున ఎంతమంది ఆంధ్రులున్నారు?

సన్మాన సంఘమువారు లెక్కలను తయారు చేయుదురు

అక్టోబరు 8 తేది ప్రారంభమగు 20 వ ఆంధ్ర మహాసభా సమావేశములోగా చెన్నపట్నమునందు నివాసము ఏర్పరచుకొనియున్న ఆంధ్రుల పట్టిక నొకదానిని తయారుచేయ మహాసభా సన్మాన సంఘమువారు ఏర్పాటు గావించుచున్నారు. చెన్నపురియందలి 40 డివిజనుల వాలంటీర్లు వచ్చి ఆంధ్రుల పత్రాకములు విక్రయించుచు ఈ వివరములను సేకరించెదరు. కావున నగరమునందలి ఆంధ్ర మహాజనులందరు యీ ప్రయత్నమునకు తోడ్పడవలెనని సన్మాన సంఘమువారు ప్రార్థించుచున్నారు.

## అమెరికాలో తుపాను.

తుపానువల్ల 600 మంది చనిపోయినారు. 6000 మంది ఇండ్లు లేకున్నారు. సుమారు 4 కోట్ల రూపాయల నష్టము కలిగినది.

## ఆర్థిక స్వరాజ్యమంటే-

3-వ పేజీ కొరవ.

అయితే యీ ప్రొహిబిషన్ పూర్తిగ అములు జరిపించిన ప్రభుత్వానికి 4½ కోట్లు నష్టంరాగలదు. ఎట్లా ప్రభుత్వం నడవాలి!

ఎవరుపాడ్కు దాయాలి! ప్రజలైనమీరు. శాసనకర్తలను, మంత్రులను, గవర్నర్లను మీరు లేకాశిస్తే అధికారం లేకపోతేలేదు. మీ సేవకులము. ఎప్పటికి గాని అధికారినాశకరికి జీతమిస్తాను మీరు అధికారులుగాన నాశకరిని డిస్మిస్ చేయగలరు. మిమ్మల్లను మేము డిస్మిస్ చేయలేము అట్లే గోపాలరెడ్డిగారిని డిస్మిస్ చేస్తామనికండి

మీరు మీగౌరవాన్ని, మేము మాగౌరవాన్ని నిలబెట్టుకోనివలసియుంచిది. ఎవరివిధులు వారు తెలుసుకోవాలి.

ప్రొహిబిషన్‌వల్ల వచ్చిననష్టమును భర్తీచేయుటకు క్రొత్తపన్నులు వేయాలి. 57 కోట్లు సైన్యమునకు అగుఖర్చును 25 కోట్లకు తగ్గించమనికోరవలె. ఒకగృహిణి చాకచక్యముతో తనయింటివ్యవహారములు ఆదాయమునబట్టి సర్ది ఖర్చు చేయవలసియుండును. పరిశ్రమలను జాస్తి చేయాలి వ్యవసాయంవలన కొలుగోలుశక్తిని వృద్ధిచేయాలి. గృహపరిశ్రమలను ప్రోత్సహించవలెను. మీరు రష్యా క్రొత్తపరిశ్రమలు ప్రారంభించునప్పుడు ప్రభుత్వం వారు నూటికి 10 పేర్లు తీసుకొనెదరు. ప్రభుత్వం తీసుకొనినవారని తక్కిన 90 పేర్లు ఇతరులు కొంటారు.

ధనవంతులు సొమ్మందని విర్రవీగితే ప్రయోజనం లేదు. భూమిమీదికి ఎవరుగాని వచ్చేటప్పుడు గోచిపాతకూడా లేకుండా వచ్చారనే సంగతి తోచిన గర్వం తగ్గుతుంది. చచ్చేటప్పుడు యీ జమీన్లను మోటార్లను వెంటబెట్టుకొని పోతారా? ఇది జ్ఞాపకముంచుకోవాలి. పేదవాడు ధనవంతుడు అనే భేదంలేదు. అందరూ సోదరులే. అందరికి పైనివరించిన అన్నిసౌకర్యాలున్నప్పుడే స్వరాజ్యం.

కూలీల సంబంధమైన చట్టం తేవాలని ఆలోచించుచున్నాము. రష్యాలోని పద్ధతినికూడ ఆలోచించెదము. కాంగ్రెసు మంత్రులు ఒక సంవత్సరములో పైని వివరించిన చట్టములు చేయగలిగిరి. ముందు దీనికొరకు చేస్తున్నాము. ఫెడరేషన్ రాకుండా చేస్తాము. కాంగ్రెసు చెప్పిన ప్రకారం మీరు నడచిన త్వరలో రాజకీయ స్వరాజ్యం, ఆర్థిక స్వరాజ్యం తప్పక రాగలదని 1 గంటసేపు గంభీరోపన్యాసము చేసిరి.

—ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం

## కలంపోట్లు-కత్తిపోట్లును.

4-వ పేజీ కొరవ.

యుద్ధానంతరము ఒక ఇంటో పుస్తకాన్ని ప్రకటించాడు. యిందులో జర్మను సేనాధిపతులను, వారి భాగ్యాలు. అనేకవిషయాలు విపులంగా విశదీకరించబడ్డవి. యీయనే 'టైమ్సు' లో జరిగిన విప్లవ రచయితల మహాసభకు హాజరయ్యాడు

1932 లో "రష్యాపర్యటనము" అనే పుస్తకముద్రాస్తూ సోవియటు రష్యా ప్రతిభ భావుకవిత్వాన్ని బాగా వెల్లడించాడు. సైనికశాస్త్రముతోను, మార్క్సురత్వ దృక్పథముతోను, పెక్కు గ్రంథాలు రాశాడీయంగా.

1934 లో నాజీసంఘము కేసరి జర్మనుసామ్రాజ్య వాదపక్ష దురుద్దేశపూరితముగా నిర్ణయించి రెండున్నర సంవత్సరాలు నిర్బంధించింది. ఈయన విడుదలకోసం ప్రపంచమంతటా ఆందోళన రేగింది. నిర్మూలకంగా జర్మను ప్రభుత్వము కేసరిని అక్టోబరు కాలము నిర్బంధించలేకపోయింది.

యీ ఘనిప్పుడు స్పెయినులో, అంతర్యుద్ధ సైన్యాధికారి వహించి పోట్లాడుచున్నాడు. సైనికులంతా యీయన్ని యెంతో గౌరవిస్తారు అభిమానిస్తారు. యీయన అసాధారణ సాహసమూ, మనోధైర్యం, వినయసంపత్తులతో, స్వాతంత్ర్య మూర్తి యొక్క ఆకర్ష నిమ్మమతా, యీ విప్లవ సేనాధిపతి కట్టనియుల్లుగా వున్నాడు. ప్రగతిశీల ప్రజల యొక్క ఆశేష శ్రద్ధాసక్తులకు పాత్రుడయ్యాడీయన.

(సశేషము)

## సంస్థానాధీశుల రాజభక్తి

యుద్ధము వచ్చినచో బ్రిటీషు ప్రభుత్వము వారికి తోడ్పడుటకు సిద్ధముగ నున్నామని ఇండియాలోని తిరువాన్కూరు, కొల్హాపూర్ కోట్లు, కిషన్‌ఘర్, రాంపూరు, రేవా, అల్వార్, ఉదయపూర్, జైసాల్మర్, బరోడా, టోంక్, పాటా మహారాజులు రాజప్రతినిధికి తంతివార్తలు పంపిరి.

## యునానీ వైద్యసారము

(తెలుగు)

నాడిపరీక్ష, వ్యాధులపేర్లు, వాటి గుణములు తగు చికిత్సలు ధాతుపుష్టి, క్షయ, ఉబ్బసము ఉష్ణము, యిటువంటి ఇతర వ్యాధులకు సమ్యక్‌మైన చికిత్సలు వ్రాయబడియున్నవి. మొత్తం 400 పేజీలు కలిగియున్నది వెల 1-కి 2/8/- పోస్టుఖర్చులు 0-7-0. తెలుపువారు.

రాజవైద్య H. M. కమాలుద్దీన్,

వాకాటీసారం (నెల్లూరుజిల్లా)

స్టౌ బీడీ




ఒకసారి పీల్చి పొగారునందలి సువాసన గమనింపుము.

# కళల పోషించిన కలిసులం.

రాజులేమి, జమీందార్లేమి, ధనికులేమి వారివారి వినోదాలకు, విహారాలకు కట్టింపించిన, చిత్రింపించిన భవనాలను, వాటి సౌందర్యాలను వారివారి ఆర్భాటాలను అహంకారాలను చలాయించుకోను చేసిన మారణ యుద్ధాలను అందజూపిన వారి శౌర్యపరాక్రమాలను కని వినిన చరిత్రకారులు అదే దృష్టితో ఆనాటినుంచి యీనాటివరకు పొగడుతూ వాటిని గురించే వ్రాయడం పరిపాటయింది. ఆయా సమయాలందు ప్రజాసామాన్య సుఖాలు ఏవేవి వారి కేలావస్తూండేవి, ఏలా నివారణగుచుండేది తెలుపుటకో చరిత్రకారులు అంతగా శ్రద్ధ తీసుకోలేదు.

ఒక ముద్దులభార్య చచ్చిపోయినంత మాత్రాన ఆమెయెడల తన ప్రేమను వెల్లడి చేయడానికిగాను అంత వైభోగ్యంగా వైచిత్రంగా కట్టించిన తాజ్ మహాల్ అనే గోరీ చూస్తే విచిత్రమవుతుంది (ఉత్తరాది కట్టడాలన్నీ చూడాలన్న ఉత్సాహంతో చాలవరకు పురాతన కట్టడాలన్నీ చూచిన మీదట కలిగిన హృదయవేదనతో నాయథార్థ ఆలోచనల వ్రాస్తున్నందుకు మరో విధంగా తలంచకుందురుగాక) రాజులెపుడు ప్రజలనుంచి ప్రోగుజేసి, లేకదోచి, ఖర్చుపెట్టేవారేగాని మరితరంగాదు. అవతల ప్రజలనేక అవసరాలతో అల్లాడుతున్నా పాటించక రాజులు తమ తమ స్వయిచ్ఛలకులోనై ఏమేమో కట్టించారు తాజ్ మహల్‌ను చూస్తుంటే నంతోషానికి బదులు విచారం గలిగింది. ఎందుకు? అదో, ఆనాటి గడ్డకట్టిన ప్రజారక్త కొండగా గనిపించిందినాకు. అటువంటిదీ దరిద్ర దేశంలో వుండుటకూడా నాకష్టతరంగానే తోచింది. అది చూడాలన్నే ఆపేక్షతో బీదలు సైతం ప్రేవులు దెంచుకుంటున్నారు. అది కట్టినపుడు గాని యిపుడుగాని దాని సహించేశక్తి ప్రజలలో లేనేలేను.

అటు కుతుబ్ వుద్దీన్ కాలానికిబోతే కుతుబ్ మీనాం ను గూర్చి ఆలు చరిత్రలో చదువుచుండేవాడ. దాన్ని చూడడానికిపోయి అప్రాంతాలందున్న మసీదులు వగైరాలన్ని చూచినవారికి ఆశ్చర్యం గలుగకపోదు. ఎలా కట్టారో అని విస్మయం గలుగుతుంది. ఒకరి భవనాలు గాదు, ఒకరి భావాలుగాదు. చివరను తోచేదేమంటే కొత్త రాజొచ్చినప్పుడెల్లా క్రొత్త భవనాలు మశీదులు వగైరాలు అనంతంగా పోటీతో కట్టించుట పురాతన రాజులవి పాడు బెట్టించుట వారి అలవాటనే.

మన విజయనగర సామ్రాజ్యంలో ఆనకట్టలు గట్టించిన రాజులున్నారంటే ఉత్తరాదిన కాలవలు త్రవ్వించిన రాజులున్నారంటే, రోడ్లు. వాటిప్రక్క చెట్లు భావులు విశ్రాంతి గృహాలు మొదలగునవి ఏర్పరచిన అశోకునివంటి మహారాజలున్నారంటే అందునుగురించి వారిని తిరినపుడు స్మరించుకోవచ్చు. చరిత్రలలో వారినిగూర్చి బాగా వ్రాసుకోవచ్చునేగాని సముద్రగుప్తుడు దండయాత్ర చేశాడనీ, కుతుబుద్దీన్ కుతుబ్‌ను, షాజహాన్ తాజమహాల్‌ను కట్టించాడని, మరో రాజు యుద్ధంలో ప్రతాపంజూపాడని వారినిగూర్చి ఆట్టే వాసుకోవడం పొగడటం సమంజసంగాతోచదు. కళల పోషించడమంటే ప్రజల నటుంచి తమ వినోదాల కేమేమో చిత్రించువకోడమా?

వి. రామమూర్తి,
(గోరఖ్‌పూర్)

---

### ఖద్దరువల్ల 3 లక్షలమంది.

ఇండియా దేశంలో అన్ని రాష్ట్రిలలోను కలసి ఖద్దరు వుద్యమంలో రు 86 లక్షలు మాత్రమే పెట్టుబడి పెట్టారు. ఖద్దరు పరిశ్రమవల్ల మూడు లక్షల యాభై వేలమంది జీవిస్తున్నారు.

* * *

ఇండియా గవర్నమెంటు సైన్యమును మార్పుల గావించుటచే గాక భారత సైన్యమును అవసరమున్నపుడు బరోపాకు పంపుటకై కేంద్ర అసెంబ్లీన బిల్లు గావించెను.

---

బీహారు రాష్ట్రిములో 500 గ్రామాల్లో రైతు దినోత్సవం జరిగింది రైతుల సభలు జరిగాయి కాంగ్రెసు జమీందార్ల ఒడంబడిక నిరసింపబడింది

భారతీయుల జీవితమును విశ్వతము చేసి పరిశ్రమించు విశేషిదు ఫిల్ములను జాగ్రత్తగా పరిశీలించి అంగీకరించవలెనని బొంబాయి ప్రభుత్వమువారు ఫిల్మ్ సెన్సారులకు ఉత్తర్వులు గావించిరని తెలియుచున్నది.

* * *

కాంగ్రెస్ రాష్ట్రముల పారిశ్రామిక శాఖా మంత్రుల సభ బొంబాయిలో యీ నెలాఖరున జరుగును.

* * *

గుంటూరు, ఒంగోలు జిల్లాబోర్డులలో ఉద్యోగులకు జరిగిన అక్రమములను గురించి రిపోర్టులను జిల్లా కాంగ్రెసు కార్యాలయం, తెనాలికి పంపవలెనని జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ప్రకటించెను.

---

సర్వసుధ

వప్పుంసకత్వమును బలహీనతను నశింపజేయును. కందర్పస్థైర్య ధాతువృద్ధిని కలిగించి శరీరమునకు మిక్కిలి బలమును చేకూర్చును.

1 నెలకు 60 మాత్రలు రు10-0-0 లు.

స్త్రీసుధ

స్త్రీల సమస్త వ్యాధులకు
20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.
మైల సరిగ కాకుండుట, బుతుశూల, తెలుపు బట్ట.
మైల అధికముగ అగుట మొదలగువానికి
1 నెలకు 1 తులం రు 3-0-0 లు.

N B. ఇంకను 250 రకముల ఔషధములును, మరికొన్ని అనుభూత మందులును, మాచే రచింపబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేద గ్రంథములును మావద్ద దొరకును.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ.

మా అనుభవమందులకును గ్రంథములకును ప్రసిద్ధమగు ప్రతిపాపులాకు అడుగవలయును.

---

# ఉదయగిరి తాలూకా దౌర్గత్యం

—x—

## ప్రజలు ఆందోళన చెయ్యాలె.

అగస్త్యరాజు సుబ్బరాయుడుగారు.

---

### స్థానికసంస్థల ప్రాతినిధ్యము.

జిల్లాబోర్డుల సర్కిలు విభాగమునకూడా యీ తాలూకాకు చాలా అన్యాయం జరిగినది. ఈతాలూకాకంటే గ్రామములసంఖ్య- జనసంఖ్య తక్కువగాగల, రాపూరు, పొదిలి, వెంకటగిరి తాలూకాలతో సమానసర్కిళ్లు చెయ్యడమేగాకుండా గూడూరుకు ఎక్కువ సర్కిలుజేయడము అసంభావితము- 92 గ్రామములుగల కనియంపాడు, నందిపాడు ఫిర్కాలను విభజించవలెను- ఈవిషయమై వ్యాసకర్త ఆందోళన చేయగా లోకల్‌బోర్డు యినస్పెక్టరుగారు L. Dis 32493/36 Dated 22 September 1936 వుత్తర్వులో జరిగిన బోర్డు బైఫిరికేషన్ సమయమున ఆలోచించెదమనిరి- తిరుగ ఉభయబోర్డులను కలిపేపరిస్థితి వచ్చినను ఈవిషయం తీర్మానమేలేదు.

### ఆందోళన

కాంగ్రెసు ప్రభుత్వమున "Local self" "Pablic work' Revenu', Agriculture and development, మంత్రిలు ఈతాలూకాకు వచ్చినపుడు పై విషయములు విన్నవించి ఆందోళన జరిపితిమి. మరియును వ్యాసకర్త 17_7-38 తేదిన ప్రధానామాత్యునితో ఈవిషయములను రాయబారముకూడా జరిపెను. అందుపై ప్రభుత్వమువారు మెమో 33089-1 D 2 R H Dated 17-8-38 గల వుత్తర్వును మెమో 24100-1 C 1 Dated 24-8-38 గల వుత్తర్వును జారిజేసిరి- అందులో "రూరల్ ఆస్పత్రిల విషయమునను, వెలిగొండ కనుమరోడ్డు విషయమునను, డిస్ట్రిక్టుబోర్డువారినిఆలోచించమని పంపినట్లు రాయబారికి తెలుపబడెను. ప్రజలు సక్రమాందోళనసలుపవలెను.

### ప్రజా ప్రతినిధుల కర్తవ్యము

జిల్లాబోర్డు సభ్యులున్ను శాసనసభ్యులున్ను ఉదయగిరితాలూకా ప్రజల మనవులను సాదరముగ పరిశీలించి తగు సహాయము చేయ కోరబడుచున్నారు ముఖ్యముగా శాసనసభ్యులున్ను స్థానిక పరిపాలనా మంత్రిగారగు గౌ॥ గోపాలరెడ్డిగారును ప్రత్యేకముగా మాతాలూకా పరిస్థితులు తెలిసినవారగుటచే ప్రభుత్వమున మాసహాయార్థము కొన్ని పనులు కల్పించి రాగల బడ్జెటునందు చేర్పించమకురని ప్రజలయొక్క ఆశను యిందు మూలకముగ వెల్లడించు చున్నాము.

---

## గ్రామ మునసబుల పరీక్షా ప్రదర్శిని

మొదటి భాగము (1938)

పేటు మా తంత్రిగారగు కాశీమర్తి లక్ష్మీ నరసింహంగారివల్ల రచియింపబడి నటుమంటి గ్రామ మునసబుల పరీక్షాప్రదర్శిని మొదటిభాగము అను పుస్తకము మా వద్ద కలవు.

(1938 సెప్టెంబరు)

కలయువారు:—

బాలేమర్తి నాగభూషణరావు,
అరండలుపేట, గుంటూరు.

---

## జీతముపై ఏజంటు కావలెను.

నెల్లూరును మండలములందు, సమర్థతగల ఏజంటు కావలెను. ఇంగ్లీషు వచ్చినవారికి యుక్తముగును. నెల 1-కి జీతము రు 15 లు రు 25 లు వరకును ప్రమోషను కలదు. సెక్యూరిటీ అవసరములేదు,

వివరములకు:- రహమాన్ అండ్ కో.,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

# విను వినకపో!

వికేవం మాట్లాడడంగాని, జాస్తి చదవడం గాని, అపరిమిత సంభోగసుఖాగాని ప్రాణాన్ని అపహరింపజేస్తవి

* * *

కాళ్లజోళ్లమీద చెప్పులు లేకుండా నడిస్తే కంటికి చెరుపు.

* * *

పొన్నగంటికూర తినుచుగా వాడితే కంటి జబ్బుల నివారణకును, చక్కారంగూడాతగ్గును.

* * *

మస్టిపండ్లను బాగానలగ దొక్కితే అరకాళ్లలో ఉండే తెలుపు వర్ణంమారిపోవును.

* * *

ఉసిరికట్టును పాలిగాయముంచేస్తే శెగటుకు నివారించును. ఇది పెద్దలవద్ద గ్రహించు కోవలెను.

* * *

పేనుకొరకడం అనే రోమజాతిక వ్యాధికి వారంరోజులు వరుసగా దానిమ్మపువ్వు రుద్దితే అంతు లేకుండా పోతుంది.

* * *

మూలవ్యాధికి రక్తం పడుతుంటే ముల్లంగి-నీరుల్లి వాడడం శ్రేష్టం.

* * *

కాకులకు గర్భిణీస్త్రీలకు ఆరోగ్యప్రదం.

## నారికురుపు చికిత్స

నారికురుపుకు నెల్లూరుకు మూడుమైళ్లదూరాన ఉండే పొట్టేపాళెంన పి. నర్సయ్య ఉచితచికిత్స చేస్తాడు. ఆదివారం రాకూడదు. పథ్యం :-పాపునేయి నెయ్యి-పాపునేయి పెరుగు.

* * *

ములగాకు తొక్కుడు నమిలి రసంమింగి పిప్పి నారికురుపుకు వేసి కట్టేది. ఇట్లా కురుపు మానే వరకు కట్టేది. త్వరలో మానుతుంది తిరిగి ఎప్పు డూరాదు.

* * *

అడవిబచ్చలిగడ్డ నలగగొట్టి ఆముదంతో వెచ్చచేసి కట్టితే ఎంతతీవ్రమైన నొప్పినైనా ఒక్కఘటలో తగ్గిస్తుంది.

* * *

సీతాఫలపు ఆకు- ఉమ్మెత్త ఆకు ఇదీకూడా దీనికి అమోఘ ఔషధాలట! అయితే ఉమ్మెత్త మాత్రం వైద్యుడి సలహాతో తీసుకోవలెను. సీతాఫలపుఆకు పైకట్టుకుమాత్రమే!

## కొను కొనకపో!

గాంధిమహాత్ముని జన్మదినోత్సవ సందర్భమున 24—9—38 నుండి 8—10—38 వరకు అఖిలభారత చరకాసంఘమువారు అన్నిబ్రాంచీల్లో ఖద్దరు వెలతగ్గించి అమ్ముదురు కొను-కొనకపో!

* * *

మైసూరు కోఆపరేటివ్ సొసైటీవారు స్వచ్ఛమైన దంపుడుబియ్యం ఆరోగ్యకరని గుర్తించి దానిని కూడ చెప్పుచున్నది. కావున నీకెరిగం కాపాడుకో వాలంటే దంపుడుబియ్యం రెడీగా ఉన్నవి. కొను కొనకపో!

# పద్మనాభయ్య పోలీసు సర్కిల్ యిన్స్పెక్టరు గార్ల వాగ్యుద్ధ నిరసనసభ.

—x—

నె 21 వ తే॥ తిప్పరాజువద్ద మా॥ గో॥ రావు గారి అధ్యక్షతక్రింద సభజరిగింది, సభలో పద్మనాభయ్య- రాఘవయ్య- పాటూరు సుబ్బరామయ్య- రావి ఆదిశేషయ్య మాట్లాడిరి. ఈసభలో మూడు తీర్మానములు చేయబడెను- (1) కందవరం కొడవలూరు మధ్య కావలి సర్కిల్ యిన్స్పెక్టరు పద్మనాభయ్యను తిట్టినందుకు తగు చర్య తీసుకోవలని జిల్లాకాంగ్రెసు- ప్రభుత్వాధికారులను కోరుట- (2) విస్సా రావుగారు- ఓరుగంటి వంతులు- కె వెంకటగార్లను కమిటీ— చేసి విచారించవలెను- (3) న్యాయమైన విచారణ జరుగుటకు సర్కిల్ను- సబ్ యిన్స్పెక్టర్॥ మార్చవలెను-

ఈమూడు తీర్మానముల ఓటుకు పెట్టగా కురుగంటి రాఘవరెడ్డిగారు ఒక్క రుమాత్రం వ్యతిరేకంగా ఓటుచేస్తూ C. I. కి అనుకూలంగా మాట్లాడిరి-

### పద్మనాభయ్య ఉపన్యాససారం

ఆ హ్యాండేజరును కొట్టిన అతనిమీద కేసు చేయకున్నందుకు సర్కిల్ యిన్స్పెక్టరు॥ పోలీసు పద్ధతి మాదిరి జవాబుచెప్పుచూ I will kill you, I will Drink your Blood, I am the Hero of Rajahmundry అని అన్నాడు.

### వీరిద్దరి వాగ్యుద్ధాన్ని సమక్షంలో విన్న ఇందుకూరి ఉపన్యాససారం-

"నే 19 వ కందవరం పోయివుంటిని. మందులు కార్యక్రమం పూర్తిచేసుకొని కొడవలూరుకు వెళ్ళిపోయిరి. అప్పుడు 12 గంటలు నేను కావలి సర్కిల్ యిన్స్॥ సబ్ యిన్స్॥ యింకా యితరులు కందవరం బోర్డునూ్కలు ముందు బెంచీలమీద కూర్చొని ఒకనిని (పంచాయతీ నేవకుడు) నిజం చెప్పమని ప్రశ్నించుచుండిరి. నేనుకూడ నిజం చెప్పమంటిని- అతను "నాకేమీ తెలియదన్నాడని పంచాయతీవారు యిచ్చే జీతంచాలదు" అని మాత్రమే ఒకటికి మూడుసార్లు చెప్పెను- C. I. "అఫిషియల్గా నన్ను మ తేయమని కోరవా నాతో చెప్పకోవలసినది ఏమిగలదో! అతిచెప్పకో" అని ప్రశ్నించెను. అప్పటికిని పై వాక్యములు తప్ప నన్ను వలానివాడు కొట్టెను డేనే విషయం అతను చెప్పలేదు. కొట్టినప్పుడు నేను చూశాను కేసుచేయమని పద్మనాభయ్య సర్కి॥ యిన్స్॥ ను పదేపదే ప్రశ్నించుచుండెను ఇంతలో బస్సువచ్చినది. అతోందరలో అందరుబస్సులో ఎక్కిరి. పద్మనాభయ్య సర్కి॥ యిన్స్॥ ను సమీపించుచు పై ప్రశ్నల కర్థమే కరిపించుచుండెను. "అతనికి రక్షణ యివ్వము అంటే అతను దెబ్బలు తింటాడు. నామాట నమ్మండు. నేను నెల్లూరుకుపు కాం॥ కి॥ ప్రెసిడెంటును, నీ మీద డి. యస్. పి. కి రిపోర్టు చేస్తాను చర్యతీసుకోమని" అని పద్మనాభయ్య బెదిరించుచుండెను. "స॥ యిన్స్॥ "వి రాష్ట్రదిని బహిరంగముగ అఫిషియల్గ నేను విచారించి నప్పుడు నన్ను ఫలానివాడు కొట్టినాడు అనిన్నీ, తనకు పోలీసుంరక్షణ కావలెననిగాని చెప్పియుండ లేదు. కాన There is no case or complaint against any body" అని జవాబిచ్చుచుండెను. పద్మనాభయ్య సర్కి॥ యి॥ ను కట్టుకోనియకుండా insist చేయసాగెను. స॥ యిన్స్॥ కు ఉద్రేకమయింది. ఆవిధంగా యిరువురు ఉద్రేకములో నేరే ప్రపంచములో ఉండు వారిలాగున వాగ్యుద్ధము చేసుకొనిరి యిరువురికి శాంతం లేకపోయింది. ఇంతలో కొడవలూరుకు బస్సురాగానే ఎవరిపాటికి వారు దిగిపోయిరి"

కురుగంటి రాఘవరెడ్డిగారు వ్యతిరేకంగా ఓటుచేస్తూ ఇట్లు ప్రసంగించిరి.

సర్కి॥ యి॥ నా కాకు తెలుసును. ఇదివరకు గూడూరులో తిరుగుబాటుదార్లకు యిక్కడ పాటు బడిరి. దైవభక్తిగలవారు. అతన్ని ట్రాన్స్ఫరు చేయుటకు కాకోర్టుందును అని మాట్లాడుచుండగా పద్మనాభయ్యగారు దీపం తీసుకొని పోయిరి.

— ఒక విలేఖరి.

నెల్లూరు.

## చేనేత కో॥ ఆ॥ సొసైటీ.

నెల్లూరు స్టోనుహౌసు పేటలో చేనేత పారిశ్రామికుల పరపతి సంఘమును 30-8-38 తేది సా॥ 4½ గం॥కు స్థాపించిరి. ఈసామంబరారు పద్మనాభయ్యగారి అధ్యక్షతక్రింద సభజరిగెను. ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారును, డిస్ట్రిక్టు స్పోర్ట్సు నీలకంఠంగారును, పరపతిసంఘం నేతవారలకు ఎట్లా ఉపయోగపడి లాభకరంగా ఉండేది విపులంగా ఉపన్యసించిరి.

—ఒక విలేఖరి.

## పొదలకూరు బండ్లదొడ్డి

1938 సం॥ అక్టోబరు నె 1 వ తేదినుండి పొదలకూరు పంచాయితీ బోర్డువారు నెం 28 వ 30-8-38 ప్రకారము పొదలకూరు టోలుగేటు వద్ద (నాలుగురోడ్లు కలియుచోట) బండ్లదొడ్డి ఏర్పాటు చేసినదిగాను, పొదలకూరు పంచాయితీ బోర్డు పరిధిలోపల (పొదలకూరు సత్రము, లింగంపల్లెతోవ, ఉట్టేపల్లె చెరువుకట్టగాని మరిచ్చటగాని) బండ్లునిలుపక సదరు బండ్లదొడ్డిలో నే నిలుపవలసినదిగాను ప్రతిరెండెడ్ల బండికి పూర్తి రోజుకుగాని, దానిలో భాగముకుగాని, రు 0-0-6 చొప్పునను, ఒంటెద్దుబండికి రు 0-0-3 చొప్పునను వసూలు చేయబడునని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

జి. వెంకటసుబ్బారెడ్డి,
పొదలకూరు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు.

## పంచాయితీ బోర్డులకు అందరు హరిజనులే.

22 తేది గొంగాయపాలెం పంచాయితీబోర్డు ఎన్నికలు జరిగాయి 600 హా కా హరిజనులు 200 కాపులు మెంబర్లుగావున్నారు. ఇరుపార్టీలు తమకు మెజారిటీ కావాలన్నారు. నెల్లూరునుంచి వెళ్లిన మన్నేకల్లి హనుమంతరావు, రూ॥ అనంత పద్మనాభయ్య, ముత్తరాజా గోపాలరావు గారలు రాజీసంగం పంచుకోమన్నారు. యిందుకు కూడా కాపులు అంగీకరించలేదు. ఎన్నికలు జరిగాయి. 8 స్థానాలకు హరిజనులే ఎన్నుకోబడ్డారు.

* * *

### హరిజనుల సన్మానం

భూస్వాములు 4 జనాలకలిసి యిచ్చి కింది రింమిసంబంధు తిరుత్తనివద్ద తెలంకిలోని 280 గంది హరిజనులు 30 కోలాలు సన్మానికి గుంటూరు ఒకభూస్వామి సభవారిని శ్రీనివాస్రిష్టుల ఉచిత స్థిర వద్ద మేజిస్ట్రేటు దయిచేత తొలగించుకుని.

# ఖద్దరు తగ్గింపు

రెండు వారాలు

గాంధి వర్థంతివల్ల

రూపాయకు ఒకణా

గాంధిమహాత్ముని వర్థంతి సందర్భమున మా సొంతంగా వడికించి నేయించిన శుద్ధఖద్దరు ఈ క్రింద ఉదహరించిన ధరలమీద రూపాయకు ఒక అణావంతు 24—9—38 మొదలు 3-10-38 వరకు తగ్గించి అమ్మబడును.

సన్నపు రకాలు, జరీపేటు రకాలు, రాజపాళెం, పొందూరు, కనుపూరు, షర్టింగులు మొదలగునవి గూడ ఆ తగ్గింపుధరలకే అమ్మబడును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 54—24 | పుంజం | 0-14-0 | 45—14 | పుంజం | 0-6-6 |
| —22 | ,, | 0-12-0 | —16 | ,, | 0-8-3 |
| —20 | ,, | 0-10-6 | —18 | ,, | 0-9-3 |
| —18 | ,, | 0- 8-6 | —20 | ,, | 0-10-9 |
| —16 | ,, | 0- 7-6 | | | |

చలువచేసిన గుడ్డ గజ॥ 1-కి 0-0-6 జాస్తి.

రాయవరపు జగన్నాథం,
ప్రొప్రయిటరు.

వ్యాపారస్థులకు ప్రత్యేక సదుపాయాలు.

శ్రీరామకృష్ణ ఖాదీబండారు,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

# అఖిలభారత కాంగ్రేసు తీర్మానాలు.

12 వ పేజీ కొరవ.

## బ్రిటిషు ప్రజలకు సానుభూతి.

తెలంగాణ సంస్థానంలో బ్రిటిషిండియా ప్రజలు పడు బాధలపట్ల సానుభూతి చూపుతూ, అచట ప్రస్తుతమున్న నిరంకుశవిధానం ఎత్తివేయడానికి బ్రిటీషు అధికారులు వెంటనే తగుచర్య తీసుకోవాలని కోరింది.

## మధ్యరాష్ట్ర మంత్రివర్గం.

మధ్యరాష్ట్ర మంత్రివర్గవిషయంలో కాంగ్రెసు వర్కింగు కమిటీవారు చర్యను సమర్థించిరి. ఖరేగారు ప్రధానమంత్రి పదవికి రాజీనామా ఇవ్వడానికి ముందు అవలంబించిన పద్ధతిని తీవ్రంగా నిరసించవలసివచ్చెను.

## సంస్థానాధిపతులకు హితవు.

తిరువాంకూరు హైదరాబాదు సంస్థానాధిపతులకు హితబోధచేయుచు తీర్మానంగావించబడింది.

ప్రజలకు పరిపాలనలో పాల్గొనుటకు బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించవలసినదని కోరుతూ, తిరువాంకూరు కాంగ్రెసు జరుపుచున్న ఉద్యమం న్యాయమని తిరువాన్కూరు ప్రభుత్వం వెంటనే ప్రకటించవలెను. బాధ్యతాయుత పరిపాలనను సంస్థానంలో ఏర్పరచడానికి కల వీలును పరిశీలించడానికి ఒక కమిటీని నియమించవలెను. కాల్పుల విషయమై విచారించడానికి సంస్థానం బయటివాడైన ఒకని నియమించవలెను.

హైదరాబాదు సంస్థానం అర్డినెన్సును ప్రయోగించడం దారుణం. దీనిని రద్దుచేసి ప్రజలతో రాజీపడడానికి స్నేహపూర్వకమైన అవకాశం కల్పించవలెను.

---

## నెల్లూరు తాలూకా

### 6 వ ప్రాథమిక ఉపాధ్యాయులసభ.

పై సభ అక్టోబరు నె 7, 8 దులలో నెల్లూరు పురమందిరాన జరుగును. నెల్లూరు తాలూకాలోని అన్నివిధములైన ఎలిమెంటరి స్కూల్సులకు చెందిన అధికారులు సెలవులొసగిరి. కావున ప్రాథమికోపాధ్యాయులందరు దయచేయవలెను. ప్రతినిధి రుసుము 0—4—0. మాత్రమే.

—కార్యనిర్వాహకులు.

* * *

### విషాద మరణము.

వర్షాధిక్యతవలన నె 28 తేది రాత్రిలో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయమునకు విగ్రహ ప్రతిష్ఠ కొరకు నిర్మించబడిన గొప్ప పందిరి విరిగి నేలమట్టమాయెను. మరిచిపోయిన పాపయ్య అను 45 యేండ్ల కూలివాడు అపందిరి క్రింద పడి వెంటనే మరణించెను.

* * *

### మహాత్ముని విగ్రహం 12 జతల ఎడ్లబండిపై ఊరేగించుట.

పామర్తిగోటలో మహాత్ముని విగ్రహమును సుందరముగు అలంకరించి 12 జతల ఎడ్లుకట్టబడిన బండిపైపెట్టి ఊరేగించబడెను. 10 వేలమంది ఈ ఉత్సవమున పాల్గొనిరి.

---

# కొరడా దెబ్బలు

### బర్మావస్తు బహిష్కరణ.

బర్మాలో భారతీయులకు జరిగే అన్యాయం నివారించాలంటే బర్మావస్తువులను బహిష్కరించాలని మద్రాసు కాంగ్రెసు ఉపాధ్యక్షులు షాహీదుహమ్మద్ గారు ప్రకటిస్తున్నారు. నిజమే! కానీ బాయికాటులకు పోతే బుర్మా బహిష్కరింపబడుతుందని భయం కాబట్టి దాన్ని చూడగానే పాదరక్షలతో కొట్టాలనిగాని తిరిగి పామును చూస్తే ఎవరికి భయం! యూరపులో ఒక్కొక్క దేశం తన దేశీయులను ఇతర దేశాల్లో నుండేవారిని రక్షించడానికి ఎంతటి తీవ్రచర్యలకు పూనుకున్నదో మనం చూస్తూనే వున్నాము. కాబట్టి ఇతర దేశాల్లో భారతీయులకు అన్యాయం జరుగకుండా వుండాలంటే ఇండియాలో స్వాతంత్ర్యం అవసరం, ప్రతీకారమే సరైన మార్గం. లేకపోతే సాగుటలేదు.

### స్పెషలాఫీసరును కమీషనరు చేయుట.

మునిసిపాలిటీని రద్దుచేసి స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడిన వారినే, మునిసిపాలిటీ పునరుద్ధరింపబడినపుడు కమీషనరుగా నియమించడం వల్ల అల్లకల్లోలాలు కలగడం జరుగుచున్నది. ఈ ఉద్యోగి స్పెషల్ ఆఫీసరుగాచేసిన కార్యాలలో మునిసిపల్ కవున్సిలువారు సాధారణంగా ఏకీభవించకపోవడం గుంటూరు మున్సిపలు వ్యవహారాలు బుజువుచేస్తున్నాయి కాబట్టి స్పెషల్ ఆఫీసర్లను, అదే మునిసిపాలిటీలో కమీషనర్లుగా నియమించు పద్ధతిని ప్రభుత్వంవారు విసర్జిస్తే బాగుంటుంది

### పశ్చిమగోదావరి జిల్లాబోర్డు ఎన్నికలు.

రానున్న పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించడంలో జిల్లాసివిక్ బోర్డుపై తీవ్రమగు అపనిందలు మోపుతున్నారు. బ్రాహ్మణేతరులను, కాంగ్రెసు విరోధులని, తిరిగి తుంటా కాంగ్రెసుకు అన్ని పరిస్థితులలోనూ ప్రతిఘటించి పోట్లాడినవారిని, కల్లుసారా దార్లని అభ్యర్థులుగా నిలిపెదరని, దేశంకోసం త్యాగం చేసి, ఏండ్లతరబడి సేవచేస్తున్న కాంగ్రెసు సేవకులకు స్థానంలభించదో లేదని ఏలూరు కాంగ్రెసు సేవకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. క్వాలిటీని వదలి క్వాంటిటీయే దృష్టిలో పెట్టుకుంటే యిలాంటి అవకతవకలు జరుగుతుంటాయి. ఈ ఎన్నికలలో జరిగే కల్తి, అక్రమాల గురించి గాంధిమహాత్ముడు నిరసిస్తూనే వున్నాడు. క్వాంటిటీకన్న, క్వాలిటీయే తనకు కావలసినదని ఎలుగెత్తి అనేకమారులు చాటుతూనే వున్నాడు. ఎన్నికల కోసం కాంగ్రెసు బురఖా వేసుకొని ఎన్నికల అనంతరం, అసలు సభ్యత్వమును గూడ చేయని కపట సభ్యులను మనంచూడడంలేదా! ఇటువంటివారు కాంగ్రెసులోచేరి మెజారిటీ వచ్చేదానికన్న, బోర్డులలో కాంగ్రెసు మైనారిటీగా వున్న పరవాలేదు. నిస్వార్థ సేవకులు నిలువడం లేదు. ఇది ఉపేక్షించవలసిన విషయంగాదు.

ఈ విధంగా ఎన్నికల్లో గెలుపొందేదానికన్నా పూరకుండడం కాంగ్రెసు ప్రతిష్ఠకు గౌరవ ప్రదమని నా సలహా.


# ఆనందభవనం

## మిలిటరి భోజనం.

వి. ఆర్. కాలేజికి ఎదురు సందులో

కోర్టులకు- స్కూళ్ళకు- దక్షిణ బస్సులకు సమీపంగా ఉండేట్లు చాకలివీధిలో అద్భుతపాకములతో- వసీరుచులతో- మిక్కిలి వసతులతో- అనన్యశుచితో భోజనహోటలు ఏర్పరచాము క్రొత్తగా—

అన్ని పాకాలు నేతిలోనే!

చేతినిండకు వెన్నకాచిన నెయ్యి!

విద్యార్థులకు రెండు భోజనాలు- రెండు టిఫన్లతోగాని- మూడు భోజనాలతోగాని నెల 1-కి రూ 9—0—0 లు- విడి భోజనం పూట 1-కి రూ 0—3—6 లు-

ఒక్కమాటు మా హోటల్లో గూడా భోజనంచేసి చూడండి!

అడ్రసు:-
ఆనందభవనం,
చాకలవీధి-
నెల్లూరు.

—రెడ్డి,
ప్రొప్రయిటర్.


### గుంటూరు జిల్లాబోర్డు ఎన్నికలు

జిల్లాబోర్డు ఎన్నికల్లో పోటీచేయకూడదని గుంటూరుజిల్లా కాంగ్రెసు కమిటీ గారు తీర్మానించు కొన్నారని తెలుస్తున్నది. కాంగ్రెసు యొక్క ప్రతియుద్యమంలోనూ పేరు ప్రఖ్యాతులుగన్న యీ జిల్లా ఈలా తీర్మానించడం చూస్తే దీనికి కారణమేమయుండునాయని ఆలోచించవలసియున్నది. కాంగ్రెసుకు విజయము కలుగదనా? లేక కాంగ్రెసువారిలో రగులొన్నవుండే దుస్సర్థనల్లనా? లేక గ్రూపులతో బోర్డు లేని అభ్యర్థి కమలకల్లనా? అటు పశ్చిమ గోదావరి బోర్డుఎన్నికల్లో సివిక్ బోర్డు అక్రమం చేసిందని అపనిందలు బయలుదేరాయి. గుంటూరు జిల్లా అసలే ఎన్నికల్లో దిగనంటున్నది. రాష్ట్ర కమిటీవారు కాంగ్రెసు స్థానికసంస్థలలో పోటీ చేయడాన్ని గురించిసరియైనవియమాను, పరిశీలన, కట్టుబాటుచేయని లోపమే యీ అక్రమాలన్నింటికీ కారణమౌతున్నదంటే సత్యదూరం కానేరదు. పట్టాభిగారూ! ఇంకటనైనా యీ ఎన్నికల్లో కాంగ్రెసుకు కళంకం రాకుండా చర్యలు పట్టడం అవసరం.

### సత్యమూర్తి డబ్బావాయింపు

శాసనసభలకు పోవాలని అయ్యర్ గారు ప్రతిదానికి ముందు డప్పువాయిస్తుంటాడు. కాంగ్రెసువారు శాసనసభలకు పోవాలని, అధికారం స్వీకరించాలని అందరికన్నా ముందు ధంకా మొదలెట్టాడు. ఇప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు ఫెడరేషను ప్రతిఘటిస్తామని ఘంటాపథంగా ప్రకటిస్తున్నా "ఫెడరేషను విధానంలో లోపాలుండవచ్చు కాని రాష్ట్రాలూ సంస్థానాలూ అన్నీకలసి ఫెడరల్ కేంద్రప్రభుత్వం క్రిందికి రావటం చాలాగొప్ప విషయం" అని ఫెడరేషను గురించి ప్రచారం చేయటానికి మనఅయ్యరు ప్రారంభించాడు. ఇది కాంగ్రెసు డిసిప్లినుకు భంగకరమనే సెక్షను క్రిందికి రాదంటాడా రాజాజీ గరు!

### గవర్నమెంటు ప్రెస్సులో నేసమ్మె

మద్రాసు గవర్నమెంటు ప్రెస్సులో ఒకఆంగ్లో యిండియన్ పనివానికి సూపరింటెండెంటు ఒక రూపాయి ప్రమోషను ఇచ్చినందుకే మిగతా మిషన్ పనివారందరు సమ్మెకట్టారు. దీనితో సూపరింటెండెంటు మెలుకొని, నోటీసులేకుండా మీరు గలచిపోయినారు కాబట్టి డిస్మిసు చేస్తామని నోటీసు అంటించాడు. వెంటనే ఇతరడిపార్టుమెంటు లలోవుండే పనివారందరూ సమ్మెలో చేరారు. ఇన్నిరోజులుగా సమ్మెలు ఎక్కడెక్కడనో జరుగుచుండేవి. ఇప్పుడు గవర్నమెంటు కార్యాలయాలలోకి బయలుదేరాయి. ఇదంతా కాలమహిమ. ప్రతివారూ చైతన్యంపొంది తమహక్కుల కోసరం పోరాడడానికి బాగా నేర్చుకుంటున్నారు. మనపటిలోని యజమానులు ఆటలాడడానికి ఏమాత్రం వీలులేదు. సూపరింటెండుగారు ప్రతిష్ఠకోసం పెనుగులాడక శాంతంగా సమ్మెను అంతరింప చేయుడం అవసరం.

—చిత్రగుప్తుడు,

Printer Publisher and Editor,
N. V. Ramanaidu, Zamin Ryot
Power Press,
168 Danduvari St., Nellore